


INSTITUTE OF BIBLE TECHNOLOGY.HYD.
CHRIST THE SON OF GOD MINISTRIES
HYD - 1992-INDIA
TEMPLES OF GOD

# జన్మ పాపమా? కర్మ పాపమా!?

## (ఏదేను తోటలో చెట్టు?)

డా॥ బోంకూరి జాన్



# జన్మ పాపమా? కర్మ పాపమా!?

## (ఏదేను తోటలో చెట్టు?)

డా॥ బొంకూరి జాన్

ఇనిస్టిట్యూట్ ఆఫ్ బైబిల్ టెక్నాలజి
హైదరాబాద్, తెలంగాణ, ఇండియా
(ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర)
www.bibletechnology.net



# *Janma Papama? Karma Papama?*
(Is Man Sinner by Birth or by Deeds?)

*Any part of our publication may be re printed without our written permission*

*మొదటి ముద్రణ : మార్చి 2003*
*రెండవ ముద్రణ : ఆగస్టు 2007*
*మూడవ ముద్రణ : ఆగస్టు 2017*
*ప్రతులు : 1000*

***వెల : 80.00***

*రచయిత :* ***డా॥ జాన్ బొంకూరి,*** Director & Evangelist
**INSTITUTE OF BIBLE TECHNOLOGY - HYD**
**" TEMPLES OF GOD" CHURCH**
**(CHRIST THE SON OF GOD MINISTRIES)**
**దేవుని మహాజ్ఞాన సాంకేతిక విద్యాలయం - దేవాలయాల సంఘం**
**హౌస్ నెం. 06-264/13/1/5 H, HAL రాఘవేంద్రకాలనీ,**
**INDIAN OIL పెట్రోల్ బంక్ వెనుక, సుచిత్రరోడ్,**
**జీడిమెట్ల, కుత్బుల్లాపూర్, హైదరాబాద్ - 67**
Cell : + 91 9440142887
E-mail : bibletechnology@gmail.com; johnbonkuri59@gmail.com
www.bibletechnology.net.

© సర్వహక్కులు రచయితవి

*డి.టి.పి & ప్రింటింగ్*
*"కృపాసన్నిధి గ్రాఫిక్స్" సికింద్రాబాద్*
*సెల్ : 9396965131*

***For Copies :***
Institute of Bible Technology - Hyderabad
**Bro. J.Ravi,** Admn, Officer - IBT.
H.No. 7-1-38/1/33, BJR Nagar, Ameerpet, Hyd -16
Cell : 9440792192, 9676744233

దేశ చట్టాలను గౌరవిస్తూ, దేవుని చట్టానికి లోబడి, ఆయన మాట విని
ఆయన పరిశుద్ధతను సన్మానించే దేవుని పిల్లలందరికి,
సాతాను తంత్రము నెరిగి మాయమాటలకు, వాక్చాతుర్యాలకు చెవి
యొగ్గి కల్పానా కథలను నమ్మని దేవుని రాజ్యనివాసులందరికి,
పరిశుద్ధాత్ముని బోధను, అనగా సిలువ వేయబడిన క్రీస్తును నమ్మక
ఇంకా ప్రవక్తల బోధలోనే ఉండి, దేవుని మనస్సు నెరుగక నిత్యాగ్ని దండన
పాలవుతున్న వారికి పరలోక మార్గాన్ని చూపేవారికి,
ఆత్మ నేర్పు మాటలతో, ఆత్మ నేర్పు సంగతులను సరిచూసుకొని దేవుని
నీతికిలోబడే దేవుని కుమారులు, కుమార్తెలందరికి,
క్రైస్తవ సమాజానికి, క్రీస్తు సంఘానికి క్రీస్తు యొక్క నిజమైన వెలుగును
ప్రకాశింపజేసి, తప్పుడు బోధలను కూకటి వేళ్ళతో పెల్లగించుటకై
దివారాత్రులు సువార్త పనిలో పాలిభాగస్థులైన ప్రతి విశ్వాసికి
క్రీస్తు ప్రేమతో ఈ నా పుస్తకాన్ని అంకితమిస్తున్నాను.

**– డా॥ బొంకూరి జాన్.**

# ముందుమాట



ప్రభువు నందు ప్రియులైన నా ప్రియ సోదరులకు, సోదరీమణులకు ప్రభువైన యేసుక్రీస్తు నామమున మా కుటుంబము తరుపున మీ అందరికి మా వందనములు.

మేము చిన్న వయస్సు నుండి దేవుణ్ణి కలిగి పెంతుకొస్తు అనుభవంలో పెరిగిన వారము. కాని నిజంగా బైబిల్‌కి అర్థం ఏమిటో, వాక్యాన్ని ఎలా చదవాలో ఎలా అర్థం చేసుకోవాలో మాకు తెలియదు. హైదరాబాదు నందు ఎన్నో సంఘములకు మేము వెళ్ళాము. మాకు ఎక్కడ కూడా ఆత్మానుసారమైన వాక్యము బోధింపబడలేదు. మేము ఐ.బి.టి కి వచ్చి డా॥ జాన్ గారు చెప్పిన వాక్యామును విన్న తర్వాత బైబిల్లో ఇన్ని సత్యాలు వున్నాయా! బైబిల్‌ను ఎలా అర్థం చేసుకోవాలో నేర్చుకుంటూ ఆత్మీయంగా బలపడుతున్నాము. దైవజనులైన డా॥ జాన్ గారు దేవుని వాక్యాన్ని ఎంతో లోతుగా పరిశీలన చేసి పరిశోధించి. ఎన్నో పుస్తకములను మనకు అందిస్తున్నారు. ఆయన వ్రాసిన పుస్తకములు ఎంతో అర్థముతో కూడినవై దేవుణ్ణి గూర్చిన సత్యములను మనకు బోధిస్తున్నాయి. జన్మపాపం అంటే ఏమిటి, ఖర్మపాపము అంటే ఏమిటి? చెట్లను గూర్చిన పరిపూర్ణ జ్ఞానమంతా ఈ పుస్తకము ద్వారా ఎంతో చక్కగా వ్రాసి బైబిల్ ఏమి చెబుతుంది, అందులో ఏమి వ్రాయబడి వున్నది అని మనకు ఎంతో విపులంగా మనకు వ్రాసి అందించిన జాన్ అన్న గారికి క్రీస్తు నామంలో వందనములు తెలియజేస్తున్నాము. దేవుడు ఆయనకు ఇంకా ఎన్నో పుస్తకాలను వ్రాయగలిగే జ్ఞానాన్ని, శక్తిని అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నాము. అందరూ దేవుని సత్యమైన వాక్యము ఏదో ఈ పుస్తకము ద్వారా కూడా చదివి నేర్చుకోవాలి అని ఆశిస్తున్నాము.

ఈ పుస్తకాన్ని అందరూ చదివి, అందరిచేత చదివించి, వాక్యానుసారమైన బోధలో విశ్వాసులందరూ ఉండాలని దేవుని ఆత్మచేత మీ అందరిని నడిపించాలని దేవుని కుటుంబముగా కోరుకుంటున్నాము. ఆమేన్.

**దేవుని రాజ్య సువార్త ప్రకటనలోను, విస్తరణలోను పాలిభాగస్తులైన**

**సురేష్ మురాల**

IBT & Temples of God Church, Hyderabad.

# నా మాట

సర్వశక్తుడైన దేవునికి, సకలాశీర్వాదములకు కారణభూతుడైన దేవాధి దేవునికి, సర్వేశ్వరుడుగా, పరమాత్ముడుగా కూడా సర్వలోక ప్రజలచేత నిత్యము స్తుతింపబడుతూ, పూజింపబడుతున్న మహా దేవుడైన మనందరి పరమతండ్రికి ఆయన ప్రియకుమారుడు, లోకరక్షకుడైన క్రీస్తు ద్వారా, పరిశుద్ధాత్ముని సహాయంతో వేవేల కృతజ్ఞతాస్తుతులు, స్తోత్రాలు సమర్పిస్తున్నాను. మనుషులందరి పాపవిమోచన కోసం సిలువయాగాన్ని చేసి మృత్యుంజయుడై, మనుషులందరికి ప్రభువుగా నియమింపబడ్డ క్రీస్తు యేసు నామంలో ఈ పుస్తకం చదువుతున్న దేవుని పిల్లలందరికి నా వందనాలు, శుభములు

సుమారు 1700 సం॥లు నుండి ఖర్మ సిద్ధాంతాన్ని క్రీస్తు రాజ్యంలో ప్రవేశపెట్టి అనేకులను జన్మపాపముందని నమ్మించి, అవిశ్వాసులనుగా మార్చిన సాతాను తంత్రాన్ని తెలుసుకొని దేవుని వాక్యంతో ఎదిరించడానికి, సాతాను కట్టిన దుర్గములను పడగొట్టడానికి నా వంతు ప్రయత్నం చేసాను. జాగ్రత్తగా చదివి, ఆలోచించి నాతో చేయి కలిపి, ఇంకా అనేకమైన తప్పుడు బోధలను ఖండించి (2 తిమోతి 3:9-17) దేవుని పక్షాననిలిచి, ధన్యులవ్వాలని నా తరంలోని సోదర బోధకులందరికి విన్నవించు కొంటున్నాను. ఈ పుస్తకమే కాదు నేను వ్రాసిన మిగతా పుస్తకాలు, కరపత్రాలను వాక్యాధారంతో సరిచూసుకోగలరని, వాక్యాను సారంగా లేకపోతే తప్పని సరిగా నన్ను సరిచేసి క్రీస్తులో ముందుకు నడిపించాలని, నా పరుగు పందెంలో వీలయితే నాభుజం తట్టి ప్రోత్సాహించండి కాని కాలు అడ్డం పెట్టవద్దని ప్రేమతో కోరుకుంటున్నాను. మీరేమైనా సూచనలు, సలహాలిస్తే లేదా ప్రశ్నలు వేస్తే మరో ముద్రణలో వాటిని పేర్కొనగలను.

మొదటి ముద్రణలో నాకు ఆర్థిక మరియు హార్థిక సహకారాన్ని అంథించిన సోదరులు కీ॥శే॥ మైసా జాన్ సుబ్బయ్య గారికి, వారి కుటుంబసభ్యులు (బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్) ప్రింట్ చేసిన శ్రావణి గ్రాఫిక్స్ అధినేత గారికి నా హృదయపూర్వక మందనాలు

రెండవ ముద్రణలో అందమైన ముఖచిత్రాన్ని గీసిచ్చిన సోదరులు ఇశ్రాయేలు (రాయల్ గారు - Royal Arts-Shapurnagar,Hyd) గారికి ప్రత్యేక వందనాలు. ఈ ముద్రణలో కవర్ పేజి వెనుక ఆ చిత్రాన్ని వేశాము. అందంగా డి.టి.పి. చేసి ముద్రించిన SLN graphics, Moosapet. అధినేత శ్రీ సాయిరామ్ గారికి, ఆర్థిక సహాయాన్నిచ్చిన సోదరులకు వందనాలు.

ఈ మూడవ (రివైజ్డ్) ముద్రణలో నాకు ప్రూఫ్ రీడింగ్‌లో సహాకరించిన నా శ్రీమతి శశికళకు, అందమైన ముఖచిత్రంతో పాటు, డిజైనింగ్, డి.టి.పి. చేసి ముద్రించిన సోదరుడు Krupasannidhi Graphics, Sec-bad. బ్రదర్. ఐ.శరత్‌బాబు కు ప్రత్యేక వందనాలు, ఆర్థిక సహాయం చేసిన వారికి, ముందుమాట వ్రాసిన సోదరుడు సురేష్ మురాల,గారికి, ఈ పుస్తకంతో పాటు ఐ.బి.టి సాహిత్యాన్ని అంతా క్రైస్తవ సమాజానికి ఓపికతో అందిస్తున్న సోదరుడు జేమ్స్ రవి (IBT Admn.Officer) మరియు మిగతా ప్రిన్సిపాల్స్, లెక్చరర్స్, సువార్తికులకు, గాయకులు, ఐ.బి.టి. విధ్యార్థిని,విధ్యార్థులందరకి నా హృదపూర్వకమైన వందనాలు.

ఈ మూడవ ముద్రణలో అనేకమైన క్రొత్తవి, ఆలోచింపజేసే అద్భుతమైన అంశాలను చేర్చాను. వాటన్నిటి మీద మీ అభిప్రాయాలను, విమర్శలను మొహమాటం లేకుండా నాకు ఏవిధముగానైనా తెలియజేయగలరని హృదయపూర్వకంగా అర్థిస్తున్నాను. అచ్చుతప్పులు ఏమైనా ఉంటే దయచేసి సరిదిద్దు కోగలరని ఆశిస్తున్నాను. ఆదాము మొదలుకొని నేటి వరకు భూమి మీద కొస్తున్న వార్వెరికి కూడా **జన్మపాపం లేదని** గ్రహించిన ప్రతి వారు, దయచేసి ఒక్కరికైనా ఈ విషయాన్ని అర్జంటుగా తెలియ పర్చాలని క్రీస్తు ప్రేమతో బ్రతిమాలుచున్నాను.

మనుషులందరికి తండ్రియైన దేవుని ప్రేమ, సర్వమానవాళికి ప్రభువైన క్రీస్తు కృప, విశ్వాసులైన మనందరికి ప్రభువైన పరిశుద్ధాత్ముని యొక్క సహవాసము సదా కాలము మనందరికి తోడై ఉండును గాక. ఆమేన్.

**కులం కుళ్ళు – మతం మత్తు – ధనం దగా – ఆధికారం అశాశ్వతం**
**మనిషి మాయ – దేవుడే దిక్కు – సత్యమేవ:జయతే**

పరిశుద్ధుడైన క్రీస్తు రాజ్యంలో
రాజు– యాజకుడైన మీ సోదరుడు



స్థలం : హైదరాబాద్
తేది : 10.08.2017

(డా॥ బొంకూరి జాన్)

# విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| | | | పేజి.నెం. |
| 1. | జన్మపాపమా? కర్మపాపమా?! | – | 9 |
| | ఎ) పాపం అంటే ఏమిటి? | – | 11 |
| | బి) పాపం పుట్టుక ఎప్పుడు? ఎక్కడ? | – | 15 |
| | సి) మరణకరమైన పాపము?! | – | 27 |
| | డి) మరణకరము కాని పాపము?! | – | 29 |
| | ఇ) పసిపిల్లలకు జన్మపాపమున్నదా? | – | 31 |
| | ఎఫ్) నేను పాపములో పుట్టిన వాడను, పాపములోనే నా తల్లి నన్ను గర్భమును ధరించెను | – | 37 |
| | ఎఫ్) పాపసహితుడి నుండి పాపరహితుడు పుట్టగలడా? | – | 44 |
| | జి) క్రీస్తు శరీరం ప్రత్యేక మైనదా? | – | 47 |
| 2. | ఏదేను తోటలో చెట్టు ఎందుకు? | – | 54 |
| | ఎ) సర్పము (పాము) సైతానా? | – | 67 |
| 3. | అంజూరపుచెట్టును యేసు ఎందుకు శపించాడు? | – | 72 |
| 4. | దేవుని సృష్టిలో చెట్లకున్న విశిష్టత! | – | 81 |
| 5. | ప్రకృతినిపాడు చేసింది ఎవరు? | – | 87 |
| 6. | ఆత్మ రోగులకు ఉచిత వైద్యం.! | – | 94 |

# "జన్మపాపమా? కర్మపాపమా?!"

దేవాధి దేవుని స్వరూపంలో, ఆయన యొక్క ఆత్మలో భాగంగా కారణ జన్ముడిగా ఈ భూమి మీద మట్టి బొమ్మలో మనిషిగా పుట్టిన దేవుని కుమారుడు, ఈనాడు కనపడే ప్రకృతిని నమ్మి ఆధునాతన శాస్త్ర పరిజ్ఞానంతో అపూర్వ మేధస్సుతో అపరిమిత వేగంతో 21వ శతాబ్ధంలో పరుగులు తీస్తున్నాడు. నేటి నవనాగరికత కల్గినమానవుడు. క్షణం తీరిక లేక యాంత్రికంగా, ఏదో సాదించాననే గర్వంతో మరేదో సాదించాలని ఆశ, ఆశయంతోనూ అంతలోనే ఏదో పోగట్టుకొన్నాననే నిరాశ, నిస్పృహలతోనూ, జయాపజయాలతోనూ సంసార సాగరాన్ని అతికష్టంగా ఈదుతూ జీవన యాత్రను అర్థాంతరంగా ముగించుకుంటున్నాడు. తన చుట్టూ ఉన్న ప్రకృతిని గూర్చి, తనలాంటి మానవుల గూర్చి తన చేత సృష్టింపబడుతున్న పరికరాలు, మారణాయుధాలు గూర్చి వీలయితే అప్పుడప్పుడు తనను సృష్టించిన సృష్టికర్తను గూర్చి ఆలోచిస్తూ పరిశోధనలను సాగిస్తూ ఉన్నాడు. కాని తనలో అనగా, తన శరీరంలోనే దాగి ఉన్న అతి భయంకరమైన, దారుణ మారణాయుధం గూర్చి ఒక్క నిమిషం కూడా తన దృష్టి సారించలేక పోవడం విచారకరం. ఇంతటి భయంకర వాతావరణం నుండి మనిషిని బయటకు లాగాలని జాలితలిచో, కర్తవ్యంగా భావించో రెండు మంచి దేవుని మాటలు చెబుదామని ఆలోచించి వచ్చిన వాడిని చూసి ఏమి పనిలేని పిచ్చివాడిగా చూస్తున్నాడు. లేదా ఎక్కడి నుంచో (ముఖ్యంగా విదేశాల నుండి) వస్తున్న డబ్బుకాశపడి మతమార్పిడి చేస్తున్నాడనే నీచాతి నీచమైన ఆలోచనలతో కలుషితమైపోతున్నాడీ ఆధునిక మానవుడు, ఎవరో కొందరు మాత్రమే విదేశీ ధనానికి ఆశపడి జీతం కోసం, ఈ లోక సుఖాల కోసం ఆశపడి అలాంటి పని చేస్తున్నా అందరూ అలాంటి వారేనని ఏకపక్ష నిర్ణయానికి రావడం చాలా ఘోరాతి ఘోరం. అని ఆలోచించేవారు కరువవుతున్నారు.

మనిషిలోనే ఉండి తననూ, తన చుట్టూ ఉన్నవారిని, తన ఉనికిని, ప్రకృతి సర్వనాశనానికి కారణమవుతున్న ఆ కార్చిచ్చు పేరే పాపము. నాటి నుండి నేటి వరకు ఈ ప్రపంచంలో తమ జీవితాలను కొనసాగించిన సామాన్యుడు మొదలుకొని దేశాధినేతలు

కానివ్వండి, దేవుని సేవలకులు కానివ్వండి. సర్వసంగ పరిత్యాగులైన యోగులు, ఋషులు, సన్యాసులు కానివ్వండి దేవుళ్ళు, దేవతలుగా వెలసినవాళ్ళు కానివ్వండి, ఏమిలేని నిరుపేదలు, దేవుడే లేడు అనే అవకాశవాదులు, ఆఖరున గజదొంగలు,నరహంతకులు, రౌడీలు ఇంకా ఎవరైనా కానివ్వండి వారు వినడానికి కనీసం ఊహించడానికి కూడా భయపడే పదం, అందరి నోళ్ళలో అతి సులువుగా నానుతూ ఉండే పదమే ఈ **పాపము.**

మనలో ఎవ్వరినైనా పాపి అని పిలిపించుకోవడం అస్సలు ఇష్టం ఉండదు. ఎంతటి ఘోర పాపాత్ముడు అయినా పాపి అంటే ఒప్పుకోడు . ఊరుకోడు సరికదా నా అంత మంచివాడు ఈ చుట్టు ప్రక్కలో ఒక్కడు కూడా లేడు అని తన్నుతాను సమర్థించుకోవడానికి ప్రయత్నిస్తాడు. లేదా ఋజువులు చూపించండి అని ఎదురు తిరుగుతాడే తప్ప ఎట్టి పరిస్థితులల్లోనూ వాస్తవాన్ని అంగీకరించడు. ఇంకా ప్రక్కవాడు ఏలాంటి ఘోరమైన పాపియో అని ఆగకుండా ఉపన్యాసం ఇస్తాడు. తాను చేసిన తప్పును సునాయాసంగా ప్రక్కవారి మీదికి నెట్టి వేస్తాడు. ఈనాడు ప్రతివారి నోటనుండి వస్తున్న పదం ఏమిటో తెలుసా? లోకం అంతా చెడిపోయింది బ్రదర్ ఒక్కడూ మంచివాడు లేడు అంటున్నారు. ఇంతకీ తనేదో మంచివాడు అయినట్లు. ఒక మంచివానిని చెడ్డవాడు అని ఎవరైనా అంటే ఏదో పోని అమాయకుడులే అనుకొని అలా అన్నవారి మీద జాలిపడి తలదించుకొని పోతాడు ఆ మంచివాడు. అదే దుర్మార్గున్ని (దొంగని దొంగ అన్నా వ్యభిచారిని వ్యభిచారి అన్నా...) దుర్మార్గుడు అంటే మాత్రం అక్కడ ఒక చిన్నపాటి ప్రపంచ యుద్ధం జరుగుతుంది. ఇది నేటి సమాజంలో మన కళ్ళ ముందు మనందరి జీవితాల్లో నిత్యం జరుగుచున్న పచ్చి నిజం.

చాలామంది క్రైస్తవులు, క్రైస్తవేతరులు తమ జీవిత యాత్రలో ఏదైనా అపజయం లేక చెడు జరిగితే ఏ జన్మలో చేసుకున్న పాపమో ఈనాడు మమ్మల్ని ఇలా వెంటాడుతుంది అని అనుకుంటారు. అలాగే క్రైస్తవులు కూడా వారి బోధ (బాధ) కులు చేసిన తప్పుడు బోధను గుడ్డిగా నమ్ముతూ మానవుడు లేక నేను పుట్టుకతో అనగా జన్మత:పాపిని అని తమ ప్రార్థనలలో ఈమాటను (జన్మపాపిని) ప్రయోగిస్తున్నారు. పాపమును గూర్చి, తనను గూర్చి మరియు దేవునిని గూర్చిన ఖచ్చితమైన అభిప్రాయం అనగా వాక్యానుసారమైన జ్ఞానంలేని రెవరెండ్లు, బిషప్పులు, సేవకులు అనేకులు మన మధ్య ఊరేగుచున్నారు. గొర్రె కసాయివానిని నమ్మినట్లుగా వీరినే ఎక్కువ మంది నమ్ముచూ బలైపోతున్నారు. తమ తిండి మీద, బట్టల మీద, ఆస్తుల మీద చూపిస్తున్న శ్రద్ధ, పరిశోధన తన జీవితానికి వెలుగునిచ్చే దేవుని మాటల మీద లేకపోవడం అత్యంత శోచనీయం

(ఫిలిప్పీ 3:18,19) సాక్షాత్తూ దేవుడే తన కుమారుని ద్వారా మీరేమి వినుచున్నారో జాగ్రత్తగా చూసుకోండి. మీ విశ్వాసాన్ని మీరే పరీక్షించుకోండి అని చెప్పినా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండిపోవడం అక్రమం, అన్యాయం (మర్కు 4:24, 2కొరింధీ13:5).

దేవునిని నమ్మక నాశనమవుతున్న వారిని కొంతసేపు ప్రక్కన పెట్టినా దేవునిని నమ్మినామనే భ్రమతో భయకరంగా దేవుని పేరుతోనే మోసోతున్నవారిని ముందుగా ఒడ్డుకు లాగి వారి బ్రతుకు కన్నీటిమయం కాకూడదనే ఆశతోనూ, రాబోయే క్రైస్తవ తరాలనైనా రక్షించాలనే తపనతో కొద్దిసేపు వాక్యానుసారమైన వాస్తవాల ద్వారా అనగా నా ఈ వ్రాతల ద్వారా మీతో మాట్లాడదలచినాను. ఇంత వరకు ఎందరో క్రైస్తవులు, క్రైస్తవేతరులు ఈ జన్మపాపం గూర్చి మాట్లాడారు, పుస్తకాలు వ్రాసారు, బోధించుచున్నారు. పైగా మానవ జన్మ ఒకేఒక్కసారి. జన్మలు లేవు, జన్మ జన్మల బంధం లేదని చెప్పే క్రైస్తవులే జన్మపాపం ఉందని బోధించడం వింతగాను, విచిత్రంగానూ లేదూ,అయితే అందరి ఆలోచనలు తలక్రిందులు చేసే అద్భుతమైన దేవుని మహాజ్ఞానంలోనికి వెళ్ళేముందు పాపం అంటే ఏమిటి, దాని పుట్టూ పూర్వోత్తరాలు గూర్చి క్షుణంగా పరిశీలించి, పరిశోధించి చివరిగా అసలు విషయాన్ని గూర్చి ఆలోచిద్దాం, పరిశోధిద్దాం.

## "పాపం అంటే ఏమిటి?"

మామూలుగా సర్వసాధారణంగా మనుషులందరూ అంతటా పాపానికి ఇచ్చే నిర్వచనం లేక అర్థం ఏమిటంటే తప్పు లేదా నేరం చేయడం, అలాగే అబద్ధమాడటం, దొంగతనం, దోపిడి, హత్య, వ్యభిచారం, మానభంగం, త్రాగుడు, సినిమాలు చూడటం లాంటివన్నీ పాపపు పనులు అని రకరకాలుగా అభిప్రాయపడుతున్నారు. ఇంకా మంచి పనులు చేయకపోవడం కూడా పాపమే అనియు, ధాన ధర్మాలు చేయక పోవడం మొదలైనవని క్లుప్తమైన సమాధానం కూడా ఇస్తుంటారు. నేను చాలా మంది క్రైస్తవేతరులను కదిలించినప్పుడు అబ్బే మేమెప్పుడు పాపం చేశాం. ఎక్కువగా మీరే (క్రైస్తవులు) చాలా తప్పులు, పాపాలు చేస్తారు. పైగా మీరే ఎక్కువగా పాపం గురించి మాట్లాడతారు అని వ్యాఖ్యనించారు. నేటి సమాజంలో క్రైస్తవుడికున్న నిజమైన సాక్ష్యం ఇదే. మరలా (అన్యులు) వారే మేం అబద్ధం ఆడటం లేదు, మిగతా చెడు పనులు కూడా చేయడం లేదు. సాధ్యమైతే దాన ధర్మాలు కూడా చేస్తున్నాం అనే అహంభావంతో ఉండి మా అంత మంచివారు లేరు అనే భ్రమలో ఉండిపోతున్నారు తప్ప తమనమ్మకాలను పరీక్షించుకోలేకపోతున్నారు. మరియు క్రైస్తవులు కూడా (90% మంది) ప్రతి ఆదివారం

చర్చికెళుతాం, కుటుంబ ఆరాధన కెళుతాం. బహిరంగ సభలలో వాక్యాన్ని వింటాం, దశమ భాగాలు, మొక్కుబడి కానుకలు ఇస్తున్నాం. టి.వి. ప్రసంగికులకు చందాలిస్తున్నాం. ప్రతిరోజు కుటుంబ ప్రార్థనలో కూర్చుంటాము. మాలాంటి విశ్వాసులు సంఘంలోనే లేరు. మాకు పాపం అంటేనే తెలియదు బ్రదర్ మమ్ములను దేవుడు బహుగా ఆశీర్వాదించాడు అని అంటున్నారు. చాలా జాగ్రత్తగా, మరింత లోతుగా ఆలోచిస్తే క్రమం తప్పకుండా చర్చీ/గుడికెళ్ళి ప్రార్థించి, కానుకలిచ్చినా, అబద్ధమాడనంత మాత్రాన సత్యవంతుడు అవుతాడా? పాపం చేయనంత మాత్రాన పుణ్యాత్ముడవుతాడా? అవినీతి పనులు చేయనంత మాత్రాన నీతిమంతుడవుతాడా? ఆలోచించండి. మన స్వంత ఆలోచనల మీద ఆధారపడి దేవుని సత్యాన్ని గ్రహించలేకపోవుచున్నారు. సత్యాన్ని గ్రహించామనే వారు (క్రైస్తవులు) కూడా అనేక విషయాలను తప్పుగా గ్రహించుచున్నారు. వీటినే మనిషి మతినుండి పుట్టిన మతసిద్ధాంతాలు, బోధలు అనవచ్చును.

మనం పాపం చేయకుండా ఉండటం లేక అబద్ధమాడక పోవటం వలన మనకు, మన కుటుంబానికి లాభం కావచ్చు కాని మన చుట్టూ ఉన్నవారికేమైనా లాభామా? మనల్ని ఇష్టపడి పుట్టించిన దేవునికేమైనా లాభమా? ఈ సమాజంలో అందరికి సాధారణంగా ఉన్న నీతి సూత్రాలలో అబద్ధమాడ రాదు అని ఉండి వెంటనే సత్యమునే పలకవలెను అని కూడా ఉంటుంది. దీనిని బైబిల్‌కూడా ముందే చెప్పింది. "మనము ఒకనికొకరము అవయవములైయున్నాము. గనుక మీరు అబద్ధమాడుట మాని ప్రతివాడును తన పోరుగువానితో సత్యమే మాటలాడవలెను. (ఎఫెస్సీ 4:25) అని క్రైస్తవులైన మనకు ఇంకాబాగా తెలుసు. నేటికి మనమధ్య అబద్ధమాడకుండా ఉండి నిజం చెప్పేవారున్నారు. కాని మనమెప్పుడు మన కన్నా చెడ్డ వాడినే సాక్షం చూపించి సమర్థించుకోవాలని ప్రయత్నిస్తాం. కాని మనకన్నా మంచివాణ్ణి సాక్షం తెచ్చుకోం. ఒక ఉద్యోగానికి డిగ్రీ (బి.ఎ.) పోస్ట్ గ్రాడ్యుయేట్ (ఎం.ఏ) వారు ఇంటర్వ్యూకెళితే ఎవరికి ఉద్యోగం వస్తుందో సులువుగా చెప్పగలం, అబద్ధమాడనివాడు డిగ్రీ (బి.ఎ.) అయితే అబద్ధమాడకుండా ఉండి నిజం చెప్పేవాడు (ఎం.ఏ) మాస్టర్ అవుతాడు కదా! అప్పుడు ఎవరు గొప్ప! అలాగే పాపపుణ్యాలు చేసేవారికి కూడా వర్తిస్తుంది. పై వివరాలను బట్టి తేలేది ఏమిటంటే అబద్ధమాడితేనే కాదు తప్పు (పాపం) సత్యం (నిజం) చెప్పకపోయినా తప్పే లేక పాపపు పనిచేస్తేనే కాదు నేరం మంచి పని చేయకపోయినా నేరమే (ఎఫెసీ 4:25) అవునా? కాదా? ఈ వాదాన్ని కాదనే వారెవరైనా ఉన్నారా?

కొందరు మేమే గొప్ప భక్తులమనుకొనేవారు వ్యభిచారం గురించి మాట్లాడుతూ నేనెప్పుడూ ఆ పని చేయలేదండి అని గర్వపడుతూ అలా చేసిన వారిని చూసి ఎద్దేవా చేస్తారు. ఇంతకూ అతనికి ఎప్పుడైనా అలాంటి అవకాశం వచ్చిందా? తనకు అవసరం ఉన్నప్పుడు అవకాశం, అన్నీ కలసి వచ్చినా కూడా వ్యభిచారం చేయకుండా వదిలేశాడా? అవసరం ఉన్నా అవకాశం రాక తమ తమ మనుసుల్లో, తమ హృదయాల్లో మానసిక వ్యభిచారం చేసేవారు లేరంటారా? శరీరకంగా చేయనంత మాత్రాన మంచివాడా? ఎవ్వరినైనా పరస్త్రీని అనుకోకుండానైనా నగ్నంగానో, అర్ధనగ్నంగానో చూసినప్పుడు క్షణకాలంలో నైనా ఉద్రేకానికి లోను కాకుండా తమ కోరికను ఆపుకొన్నావారెంతమంది? జనారణ్యంలో ఉంటే తప్పక శరీరానికి లోబడుతామని తెల్సి, ఎక్కడో పర్వతాలకు, నిర్మానుష్యమైన ప్రదేశాలకు వెళ్ళి మేం గొప్ప సర్వసంగ పరిత్యాగులం అని చెప్పేవారు మరికొంతమంది. అలాగే కోపగించటం, తిట్టడం లాంటివాటిని గూర్చి ఆలోచిస్తే బయటికి అంటే ప్రమాదమని గ్రహించి లోలోపల, గుసగుసలుగా ఎంతో ఘోరాతి ఘోరంగా నీచాతినీచంగా తిట్టుకొన్న మహా మంచివారు మనమధ్యనే ఉన్నారు. బయటికి దొరలుగా కనిపిస్తున్న దొంగలే ఎక్కువగా తిరుగుతున్నారు మన మధ్యనే. నిజంగా తమని ఎన్నో రకాలుగా హింసించినా పోనీలే అని హృదయపూర్వకంగా క్షమించిన వారెవరున్నారు? అందుకే నేను దేవుని పక్షాన ఉండి అంటున్నాను, అవసరం ఉండి, అవకాశం వచ్చినా తప్పు చేయనివాడే మంచివాడు? ఆలోచించండి ఇది నిజమా? కాదా? ఇంత జాగ్రత్తగా తర్కిస్తే ప్రతివారు ఎక్కడో ఒకచోట తప్పని సరిగా తప్పుకు (పాపానికి) దొరికిపోతారు. అందుకే "ఏ భేధము లేదు మనుషులందరూ క్రైస్తవులతో సహా పాపం చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు." (రోమా 3:23) అని దేవుడు బైబిల్‌లో వ్రాయించాడు.

ఇంకొంచెం ముందుకెళ్ళితే పోనీ నేను మంచివాడినే ఏ పాపం నాకు తెలియదు అని సమర్థించుకో జూస్తావా? అయితే నీకు మంచిగా అనిపించింది నీ భార్య/భర్తకు లేక పిల్లలకు మంచిగా అనిపించకపోవచ్చు గదా! మనకి నచ్చింది ఇంకొకరికి నచ్చదు. నిన్నటి న్యాయం నేడు న్యాయం కాకుండా పోయిన సంఘటనలు కోకొల్లలు. నేటి ఈ న్యాయం రేపటి తరానికి అన్యాయంగా ఉండవచ్చు. ఈ లోక సంబంధమైన న్యాయం, నీతి, మంచి, మానవత్వం అనేవి సమయం, సందర్భం, వ్యక్తుల, వ్యవస్థల మీద ఆధారపడి ఉంటుంది. అదీ కాలక్రమంలో ఎన్నో మార్పులకు చేర్పులకు

లోనవుతుంది. అందుకే ఒకరి మంచి ఇంకొకరికి చెడుగా కనిపిస్తుంది. కాబట్టి మంచిని గూర్చి గాని, పాపాన్ని గూర్చి గాని వ్యాఖ్యానించమంటే నలుగురు నాలుగు రకాలుగా వ్యాఖ్యానిస్తారు. ఎందుకంటే వారివారి అనుభవం మరియు ఆలోచనల్లోంచి, పరిశీలించి, పరిశోధించి చెబుతారు గనుకనే ఈ లోకజ్ఞానంతో ఆలోచించిన వారికి ఇంతవరకు ఒక సరియైన (స్టాండర్డ్) కొలమానం దొరకలేదు. అందుకే ఈనాడు ఊరికి, కులానికి, వర్గానికి, దేశానికోనీతి, అధికారం చెలాయించుచున్నది. కాబట్టే మనం పాపాన్ని లేక పుణ్యాన్ని సరిగ్గా, అనగా అందరికి ఆమోదయోగ్యమైన రీతిలో ఇప్పటి వరకు నిర్వచించలేకపోయాం.

మనుష్యుల ఆలోచనలతో పాపాన్ని నిర్వచించాలంటే అతి కష్టం అని ముందే తెలుసుకున్నాం. కాబట్టి అందరికి ఆమోదయోగ్యమైన నిర్వచనాన్ని చెప్పాలంటే అందరిని సృష్టించిన ఆ సృష్టికర్త ఆలోచన లోనికి వెళ్ళక తప్పదు. ఎందుకంటే అతన్ని అతని ఆలోచనను అందరూ ఒప్పుకొని తీరుతారు. కాబట్టి అప్పుడు గాని అటు పాపానికి ఇటు పుణ్యానికి సరైన న్యాయం జరుగుతుంది. ఈనాడు నరులు తమ తమ ఆలోచనల లోనికి దేవున్ని లాగుతున్నారే తప్ప దేవుని ఆలోచనలలోనికి వీరు వెళ్ళటం లేదు. దేవుడు సర్వలోకాలకు చెందినవాడు ఆయనకు స్వార్థం. ప్రాంతీయ తత్వం, కులం, భాషా, దేశాభిమానాలు లేవు. ఆయన కాలానికి అతీతుడు కూడా. అంటే ఇప్పుడు మన ఆలోచన విశ్వం(యూనివర్స్) లెవల్లోకి వెళ్ళాలి. అంటే జాతీయ (భారతీయ) కొలమానం (ఇండియన్ స్టాండర్స్) లోంచి అంతర్జాతీయ కొలమానం (ఇంటర్నేషనల్ స్టాండర్స్) లోనికి వెళ్ళాలి. అనగా ప్రపంచమంతా ఆమోదయోగ్యమైన న్యాయాన్ని చట్టాన్ని కొలబద్దగా తీసుకుంటే తప్ప "పాపం-పుణ్యం" అను వాటిని సరిగా నిర్వచించలేము.

అందుకే అన్ని ప్రాంతాలలో ఎల్లవేళలా అనగా వర్తమాన-భూత-భవిష్యత్ కాలాలలో ఆరిన నేల మీద అంతటా ఆమోదింపబడిన దేవుని న్యాయం. చట్టం కావాలి మనకు, అంతటి గొప్ప మాటలు లేక ఆ న్యాయం, చట్టం ఏదో బాగా ఆలోచించి, పరిశీలించి, పరిశోధిస్తే ఈ భూమి మీద మనకు కనబడే మానవ ధర్మశాస్త్రం గ్రంథం లేక పుస్తకం ఒక్కటే ఉన్నది. దాని పేరే పరిశుద్ధ గ్రంథం లేక దేవుని వాక్యం అని పిలవడుతున్నదే (ది హోలీ బైబిల్ The Holy Bible) ఎందుకంటే నేటి ప్రపంచ జనాభాలో అత్యధికులు (సుమారు 250 కోట్లమంది 1990 లెక్కల ప్రకారం క్రైస్తవులు) ఈ న్యాయం. ఈ చట్టానికి లోబడినవారే. ప్రపంచ జనాభాలో అత్యధిక భాషలలో ప్రచురింపబడి, అందరికి అందుబాటులో ఉండి నేటికి అత్యంత వేగంగా అందరి

హృదయాల్లో నిండి నేటికి అత్యంత వేగంగా అందరి హృదయాలలోనికి చొచ్చుకొని వెళ్ళి అందరి చేత ప్రశంసించబడుతున్నది ఈ బైబిల్. సాక్షాత్తు దేవుడే తన ఆత్మ ద్వారా ఆయన భక్తులచేత వ్రాయించాడు కాబట్టి ఇందులో ఒక తప్పును కూడా ఎప్పటికి ఎవ్వరూ ఎత్తి చూపలేడు ఈ మనిషి. ఇందులో రెండు నిబంధనలు లేక శాసనాలు ఉన్నాయి. మొదటి నిబంధనను గత కాలంలో జీవించిన కొద్దిమందే అయిన ఇశ్రాయేలీయులకు, నూతన నిబంధనను అనగా సిలువ వేయబడిన క్రీస్తుబోధను సర్వలోకంలోని సర్వమానవాళి కోసం ప్రవేశపెట్టినా, ఈ క్రొత్త చట్టాన్ని నేటి లోకాధికారులు ఎంతగానో ఆపాలని ప్రయత్నిస్తే అంత కన్నా వేగంతో దేవుని ప్రజల హృదయాల లోనికి దూసుకెళ్ళుతుంది. ఎందుకంటే దానికున్న అనగా దేవుని వాక్యానికున్న పవర్ (శక్తి) ఇంకాదేనికి లేదు కనుక ఈ శాసనాన్ని తప్పుబట్టే మొనగాడు ఈ ప్రపంచంలో ఇంతవరకు పుట్టలేదు. ఇకనూ పుట్టబోడు. అందుకే ఈ నూతన నిబంధనలో ఉన్న దేవుని న్యాయం ప్రకారం పాపం అంటే ఏమిటో సవివరంగా తెలుసుకుందాం. దాని పుట్టుకను గూర్చి మనల్ని పుట్టించిన దేవునినే అడిగి తెలుసుకొని దాని ప్రకారం ప్రవర్తిద్దాం.

## పాపం పుట్టుక! ఎక్కడ? ఎప్పుడు?!!

పరిశుద్ధగ్రంథమైన బైబిల్‌ను జాగ్రత్తగా చదివిలోతుగా ఆలోచిస్తే!

నేటి ప్రపంచంలో ప్రతివారు అనుకున్నట్లు ఈ పాపం భూమి మీద పుట్టలేదు మరియు మొదట మనుష్యులలో కూడా పుట్టలేదు అని తెలిస్తే ఆశ్చర్యం వేసింది. పరలోకంలోని ఒక దేవదూత మనస్సులో పుట్టిన ధిక్కారమే ఈ పాపం, ఈ భూమి మీదకు ఆ దూత ద్వారా మొదటి మానవుడైన ఆదాములోనికి ప్రవేశించి అతని ద్వారా ఈ లోకములోనికి ప్రవేశించి, భూలోకములో ఉన్నవారంతా పాపులుగా మారటానికి కారణమయింది. "ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా...(రోమా 5:12-19) అనగా పాపము లోకములో ప్రవేశించింది. అన్ని అంటున్నాడంటే అది ఈ లోకములో పుట్టినది కాదని అర్థమగుచున్నది. పాపము పుట్టుటకు కారణం పాపపురుషుడే అనగా సాతాను అని వేరే చెప్పనవసరం లేదు. అయితే ఈ పాప పురుషుడు, పాపం ఎప్పుడు, ఎక్కడ పుట్టిందో చూద్దాం.

ఈ లోకంలో అధికారులు, మంత్రులు, రాజులు, సైన్యాధ్యక్షులు తమ క్రింది పరివారంతో క్రమం తప్పకుండా సమాలోచనలు అనగా సమావేశములు (జనరల్ బాడీ మీటింగ్స్) జరపడం అందరికి తెలిసిందే. అలాగే ఈ సృష్టికర్త అయిన దేవుడు,

సైన్యములకధిపతియైన యెహోవా కూడా తన సైన్యములైన దూతలతో సర్వసభ్యసమావేశం పెట్టడం బైబిల్‌లో చూస్తూన్నాం. ఈ మనుషులు చేస్తున్న ఈ మంత్రాంగం మరియు యంత్రాంగం అంతా ఒకప్పుడు దేవుడు చేసినది, దేవుని గ్రంథంలో చెప్పబడినదే. జగత్తుపునాదికి ముందు, ఆ తర్వాత కూడా తన దూతలకు ఆజ్ఞలివ్వడం దేవునికి అలవాటు. దేవదూతలను ఎక్కడైనా కుమారులని సంబోధించడు. ఎందుకంటే యజమానికి తన సేవకులను తన పిల్లలు గానే చూసుకొని, పిల్లలు లేనప్పుడు పిల్లలారా అని సంబోధిస్తారు. ఇది మనం చేస్తున్నదే. దేవదూతలు యెహోవా సన్నిధిని నిలుచుటకై వచ్చిన దినమొకటి తటస్థించెను. ఆ దినమున అపవాదియగు వాడు వారితో కలిసివచ్చెను."..... (యోబు 1:6,2:1).

దేవదూతలందరూ తన సన్నిధిని నిలిచిప్పుడు దేవుడు తన ఇష్టాన్ని నెరవేర్చుటకు పరిపాలనను సాగించుటకు ఆజ్ఞలు ఇవ్వడం మామూలేగా, ముఖ్యమంత్రులు గాని, ప్రధాన మంత్రులు గాని, సైన్యాధ్యక్షులు గాని తన క్రింది వారికి ఆజ్ఞలనిచ్చి వాటిని అమలు పర్చమంటారు గదా! అలాగే సర్వసైన్యాధ్యక్షుడైన దేవుడు కూడా తన సేవకులైన దూతలకు వారేంచేయలో ఆజ్ఞాపించుతాడు గదా. ఈ రోజులలో మనం అనుసరిస్తున్న ప్రతి పద్ధతిని దేవుని నుండే మనం కాపీ కొట్టాం.

దేవుడు జగత్తుపునాది వేయబడకమునుపే తన ఇష్టాన్ని తన సైన్యంతో అప్పటికే చెప్పి ఉండాలి ఆ చిత్తమేమిటంటే "ఎట్లనగా తన ప్రియుని యందు..." (ఎఫెసి 1:4-6) ,అప్పటికే యెహోవా పరిశుద్ధుడు. పరిశుద్ధుడు అని (యెషయా 6:2-14) ఆయనకు సేవ చేస్తున్న దేవదూతలు, దేవుడు మళ్ళీ అనేక మంది పిల్లలను కనాలనుకోడం, వారికి మళ్ళీ సేవలు చేయడం ఇంతేనా మా బ్రతుకు అని సైన్యములలో ప్రధాన దూతయైన లూసిఫర్ అంత:పుర కుట్రకు మనస్సులో నాంది పలికినాడు. బైబిల్‌లో బబులోను రాజును ఉపమానంగా చూపిస్తూ దేవుడు సాతాను పుట్టుకను, పాపం పుట్టుకను తెలియజేసాడు. "తేజోనక్షత్రమా వేకువచుక్కా నీవెట్లు ఆకాశము నుండి పడితివి.. మహోన్నతునితో నన్ను సమానునిగా చేసికొందును అని నీవు మనస్సులో అనుకొంటివి గదా...(యెషయా 14:12-17) పరలోకంలో ప్రధాన దూతయైన ఈ లూసిఫర్ సృష్టిరహస్యాన్ని, సృష్టిలోని ప్రతి ప్రదేశాన్ని తెలుసుకొన్నవాడై, నేను దేవునికి సమాంతరంగా పారిపాలన కొనసాగించగలను. ఇక నుండి దేవుని చిత్తాన్ని జరగనియ్యను అని మనస్సులో అనుకొన్నాడని అర్థమగుచున్నది.

ఇది తెలిసిన దేవుడు తన ప్రధాన దూతయైన మిఖాయేలును సాతానుతో యుద్ధం చేయమన్నాడు. యుద్ధంలో సాతాను ఓడించబడి, పాతాళంలో వెయ్యేండ్లు అనగా చిరకాలం బంధింపబడి కొన్ని రోజులు దేవుడి వలన కొంత సమయాన్ని పొంది భూమి మీదకు దిగి వచ్చినదని అర్థమగుచున్నది. " అంతట పరలోకమందు యుద్ధం జరిగెను" (ప్రకటన 12:7-12) ఇలా భూమి మీద తన దూతలతో పాటుపడిపోయి దేవుని కుమారులను దేవుని చెంతకు చేరనియ్యకుండా ఏదేను వనంలో హవ్వ, ఆదాములతో మొదలు పెట్టి మనుషులు అందరిచేత పాపం చేయిస్తుంది. అనగా పాపం పుట్టుక ఆదిలోనే పరలోకంలో అని అర్థం అవుతుంది. దానిని యేసు ప్రభువు బలపరిచాడు. చూడండి. " మీరు నా బోధ... ఆదినుండి వాడు నరహంతకుడు వాడు అబద్ధానికి జనకుడు" (యోహాను 8:44).

మనచేత పాపం చేయించి మన కన్న తండ్రికి కడుపుకోత మిగల్చడానికే వాడు బహుక్రోధముతో దివారాత్రులు పనిచేస్తున్నాడనేది మనకు తెలిసిన పచ్చి నిజం" నిబ్బరమైన బుద్ధి (1పేతురు 5:8)" మరియు ఇలా పరలోకంలోని ప్రధాన దేవదూతలో పాపం పుట్టి వాడు దయ్యం, సాతానుగా మారి, మన చేత దేవుని ఇష్టానికి/వాక్యానికి వ్యతిరేకమైన పనులు చేయిస్తూ, పాపులనుగా మార్చి దేవునికి మనకు విరోధి అయ్యాడు, అవుతున్నాడు. పాపం అంటే ఏమిటో అదెన్ని రకాలైనదో ముందుకు వెళ్ళి ఆలోచిద్దాం. సంగతులను పైపైనే చూడకూడదు. దేని నైనా మూలానికి వెళ్ళి ఆలోచిస్తేనే మందు వెయ్యగలం. అందుకే బైబిల్ అంతా వెదికి పాపాన్ని గూర్చి పూర్తిగా వెలికితీసి దానినుండి పారిపోదాం.

### 1. ఆజ్ఞ అతిక్రమమే పాపం (1యోహాను 3:4)

ఒకరిని ఒక పనిని చేయమనడం లేక ఆ పని చేయవద్దు అని చెప్పడం ఆజ్ఞగా చెప్పవచ్చు. వారు చెయ్యమన్న పనిని చేయకపోయినా, చేయవద్దన్న పనిని చేసినా ఆజ్ఞను అతిక్రమించినట్లు అవుతుంది కదా. దానినే సామాన్యంగా తప్పు లేక నేరం లేక పాపం అని అంటాం. ఈ పాపం అనేది ఎలా లోకం లోనికి వచ్చినది అని ఆలోచిస్తే అది మొదటి మానవుడైన ఆదాము అనియు అతనిలో నుంచి పుట్టిన స్త్రీ హవ్వ అనియు బైబిల్ చెబుతుంది. వీరిద్దరు ప్రారంభంలో హాయిగా ఏదేను వనంలో స్వర్గ సుఖాలు అనుభవిస్తూ ఉన్నప్పుడు దేవుడు తన సంకల్పంలో భాగంగా జీవ వృక్షఫలాల నిచ్చు చెట్టుతో పాటు తోట మధ్యలో ఒక మంచి చెడ్డల తెలివినిచ్చు చెట్టును పుట్టించి తోటలోని అన్ని చెట్ల ఫలాలను తినవచ్చని చెప్పి ఆ ప్రత్యేకమైన చెట్టు ఫలాలను మాత్రం తినవద్దని వారికి ఆజ్ఞాపించాడు. అయితే దేవునికి, ఆయన కుమారులకు విరోధియైన అపవాది

లేక సాతాను మోసం చేసి బలహీన ఘటమైన స్త్రీ సహాయంతో ఆదాము చేత ఆజ్ఞను అతిక్రమింపజేసి లోకములో పాపాన్ని ప్రవేశపెట్టింది. (ఆదికాం. 2, 3 అధ్యాయాలు)."

అంటే వారు ఆ పండు తినక ముందు మానవుడు సాక్షాత్తు దైవాంశ సంభూతుడు, దేవుని స్వరూపి, దేవుని ప్రతిరూపం, దేవుని ఆలోచనను సరిగ్గా నెరవేర్చిన వాడుగానే ఉన్నాడు. దేవుడు ఆలోచించినట్లుగానే సృష్టిలోని ప్రతి జంతువుకు పేర్లు పెట్టాడు. తనకు గాఢనిద్రను కలుగజేసి ఎముకను తీసి స్త్రీగా చేసినపుడు కూడా కరెక్టుగా ఆమెకు దేవుని దృష్టిలో "నారి" అని పేరు పెట్టాడు. అంటే నరుడు మట్టి శరీరంలో ప్రవేశించినా, దేవుని స్వరూపియైన ఆదాము పుట్టుకతో మంచివాడు పరిశుద్ధుడు అనగా దేవుని లాంటివాడే అనగా ఆయన దేవుని కుమారుడు. కాని ఆ తర్వాతనే పాపం చేసి పాపి అయ్యాడు. ఇది నాటి మానవుడు ఆజ్ఞను అతిక్రమించిన విధానం. మరి నేటి మానవుడు ప్రత్యేకంగా క్రైస్తవుడు కూడా ఎలా పాపం చేయుచున్నాడో చూద్దామా?

ఇది నేటి క్రైస్తవులకు ఇంతవరకు అర్థంకాని అత్యంత ప్రాముఖ్యమైన విషయం. నేటికీ దేవుడు తన ప్రియకుమారుడైన యేసు క్రీస్తు ద్వారా ఇచ్చిన ఆజ్ఞ "ధర్మ శాస్త్రమంతయు నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమించుము అను ఒక్క మాటలో సంపూర్ణమైయున్నది." (గలతీ 5:14, మత్తయి 22:39, రోమా 13:9) దేవుని ఈ మాటలను ఇంతవరకు చాలామంది బోధకులు చాలా రకాలుగా బోధించి ఉన్నారు. ఈ సంగతులను వారు పైపైననే శారీరకంగా చూసి భయపడుతూ క్రీస్తులోనికి రావటానికి సందేహిస్తున్నారు. ఎందుకంటే మనం కష్టపడి సంపాదించింది అంతా ప్రక్కవాడికి సమానంగా ఇవ్వాలంటే ఏ శరీరము ఒప్పుకోదు. అది దేవునికి, క్రీస్తుకు ముందే తెలువదా? అంటే తెలుసు. కాబట్టి మనం అనుకున్నట్లు ఈ ప్రేమ అనేది శరీర సంబంధమైనది కాకుండా ఉండి ఉండాలి మరి నూతన శాసనం ఆరంభంలో బాప్తిస్మమిచ్చు యోహాను ద్వారా లూకా 3:11–14 లో ఎందుకలా చెప్పించాడని అన్యులు, క్రైస్తవులు అడగవచ్చు.

అది ఒక గొప్ప ప్రయోగానికి ముందు చిన్న శాంపిల్ పరీక్ష అనుకోవాలి. ఒక పద్ధతిలో లేక అలవాటులో నిండా మునిగిన వారిని మార్చడానికి మొదటి ప్రయత్నంలోని ఒక భాగం మాత్రమే ఈ యోహాను బోధ అని అర్థం చేసుకోవాలి. అలా చేయనివాడు ప్రేమ లేనివాడా? నిజంగా ఆహారం, బట్టలు, ఆస్తులు ఇస్తేనే మనిషిని ప్రేమించినట్లు అయితే అతన్ని దేవునిలో ఉంచగలమా? అందరిని అన్నివేళలా శరీర ప్రకారంగా తృప్తిపరచగలమా? ప్రతిసారి అడిగినంత ఇచ్చి ఒక్కసారి ఇవ్వకపోయినా అంతా రివర్స్ అయిపోతుంది గదా? నేను సంపాదించి అవతల వాడికి ప్రేమ అనుకొని పంచితే వాడు

అప్పనంగా వచ్చుదాని కోసం ఎదురు చూసి సోమరిపోతుగా మారే అవకాశం ఉన్నది కదా. అయినా కొన్ని కోట్ల రూపాయలున్నవాడిని కూడా అడిగి చూడండి. నా దగ్గర ఏముంది బ్రదర్ అంతా బూడిద అంటాడు. సైకిల్ ఇస్తే మోటర్ సైకిల్ కావాలనుకుంటాడు. అది ఇస్తే కారుంటే బావుండును అనుకుంటాడు. అదీ ఉన్నవాడు విమానం కావాలి అనుకుంటాడు. అలాగే ఇల్లు లేనోడు పూరిల్లు ఆ తర్వాత పెంకుటిల్లు, ఆ తర్వాత డాబా ఇల్లు, ఏడంతస్తుల మేడ ఇలా ఎన్ని ఉన్నా ఈ శరీరాశకు తృప్తిలేదు.

అందుకే సర్వసత్యంలో పౌలు బోధనల ద్వారా దేవుడు అంటున్నాడు "బీదల పోషణ కొరకు నా ఆస్తి అంతయూ ఇచ్చిననూ, కాల్చబడుటకు నా శరీరమును అప్పగించినను ప్రేమలేని వాడినైతే నాకు ప్రయోజనం లేదు." (1 కొరింథీ 13:3) శరీరాకారం, ఆస్తి, ఆర్థిక సహాయం ఇవ్వడం ప్రేమే కాదన్నమాట. ఎందుకంటే శరీరమే నిప్ర్ర యోజనమని చెప్పిన దేవుడు (యోహాను 6:63) శరీరానికే అంతా పెట్టమని అనడు. రోమా పత్రిక 7:15-24 లోని మాటల ప్రకారం ఆలోచిస్తే మనం ఆత్మలమే కాని శరీరం కాదు (మనిషి ఎవరు? అనేది మానవుడు కారణజన్ముడా? అనే విషయాలను "మనిషి జన్మ ఎందుకు?" అనే పుస్తకంలో ఈ సంగతులను వివరించాను, దానిని చదవండి.) నేను ఆత్మను అయినప్పుడు నా పొరుగువాడు కూడా ఆత్మనే గదా! ఇష్టం దేవునిలో నుండి, దేవుని స్వరూపంగా విడిపోయి వచ్చినవారమే గనుక ఒకరిని ఒకరు తప్పనిసరిగా ప్రేమించుకొని తీరాలి.

మనం మన ఆత్మను ఎంతగా ప్రేమించుకొంటామో తెలుసా? మనకు మూలమైన తండ్రి యొద్దకు అనగా పరలోకం లేదా స్వర్గానికి వెళ్ళేంతగా అనగా పరలోకం చేరేంతగా ప్రేమచూపాలి. నీ పొరుగువాడుకూడా పరలోకం రావాలి. అంటే నీకున్నదంతా ఖర్చుచేసి ఆత్మజ్ఞానం లేక దేవుని ఈ జ్ఞానం అతనికి అందించి ఆత్మీయ తృప్తిని అందించాలి అన్నమాట. ఇదే దేవుని సంకల్పం, ఆజ్ఞ ఇవ్వటంలో ప్రధాన ఉద్ధేశ్యం, దేవుని ఆజ్ఞలను గైకొనుటయే ప్రేమ. (1యోహాను 5:3, 2 యోహాను 6వ వచనం) ఎంతమంది తమతో పాటు ఇతరులను పరలోకం తీసుకెళ్ళటానికి సర్వవేళలా, సర్వవిధాలుగా ప్రయత్నిస్తున్నారో, ఇప్పుడు ఆలోచించండి. ఇలా చేస్తేనే పొరుగువానిని ప్రేమించినట్లు లేని యెడల క్రైస్తవులమైన మనం కూడా ఆజ్ఞను అతిక్రమించి పాపము చేయుచున్న వారమే అవుతారు ఇక్కడ కూడా నరుడు పాపం చేసి మాత్రమే పాపి అవుతున్నాడని గమనించగలరు (రోమా 3:23).

## 2. విశ్వాసమూలము కానిది ఏదో అది పాపము: (రోమా 14:23)

మామూలుగా విశ్వాసము అంటే నమ్మకము అని అర్థము. దేవుడు ఒక్కడే. ఆయన ఒక్కడే ఈ సృష్టికర్త అని మనుషులందరు (99%) నమ్ముతారు. దేవుడు ఒక్కడే అయినప్పుడు ఆయనను చేరే విధానం గాని, నమ్మేవిధానం గాని ఒక్కటే అయి ఉండి తీరాలి గదా. దేవుడొక్కడే అని నమ్ముతున్న అన్యులను, క్రైస్తవుడు మా దేవున్ని నమ్మండి అంటే మీ దేవున్ని నమ్మం అని వారంటున్నారు. అలాగే క్రీస్తు దేవుని అవతారం అని నమ్మేవాళ్ళు కొందరు. ఇలా ఎవరి నమ్మకాలలో వారు జీవించుచున్నారు. అయితే క్రైస్తవ లోకంలో చాలామంది కూడా ఈ విశ్వాసం విషయంలో తప్పిపోయి భయంకరమైన పాపములో పడిపోవుచున్నారు. మీరు నన్ను విశ్వసిస్తున్నారు గాని "మీ విశ్వాసం సరియైనదో కాదో ఒకసారి మిమ్మల్ని మీరే మీ చేతుల్లో ఉన్న వాక్యం ద్వారా పరీక్షించుకోండి." (2 కొరింథీ 13:5) అని ప్రభువు చెప్పినా ఇక్కడ సంస్థకో, సంఘానికో దేవునిపై మరియు క్రీస్తుపై విశ్వాసం అనగా ఎవరి విశ్వాసంలో వారు పడి కొట్టుకొనుపోవుచున్నారు. విశ్వాసం ఉంచడం ఎంత ముఖ్యమో అది ఏవిధంగా రావాలో అనేది కూడా అంతే ముఖ్యం. విశ్వాసానికి మూలం గూర్చి వాక్యానుసారంగానే ఆలోచిద్దాం.

ఈనాడు క్రైస్తవులు అయిన, అవుచున్న చాలామందిని మీరెందుకు మారారు? ఎందుకు యేసుక్రీస్తును, దేవున్ని నమ్మారు అని అడిగితే వారేం చెబుతారో తెలుసా? మాకు రోగం తగ్గిందనో, మేం పెంచే జంతువులకు రోగాలు తగ్గాయనో, అనుకున్న కోరికలు నెరవేరాయి అనో, పెళ్ళి అయిందనో, పిల్లలు పుట్టారనో ఉద్యోగం వచ్చిందనో, కోర్టులో కేసు గెలిచామనో లేక ఎక్కడో ఏదో అద్భుతం జరిగిందని కళ్ళారా చూసి సాక్ష్యం చెవులారా విని ప్రభువును విశ్వసించామని చెప్పేవాళ్ళే ఎక్కువ. ఎక్కడ సువార్త సభలు జరిగినా, ఆరాధనలు జరిగినా, ఇలాంటి భయంకరమైన సాక్ష్యాలే చెప్పబడుచున్నవి. అయితే వాటిని ఆనందంగా విని, అద్భుతం అని మెచ్చుకోవడం, తర్వాత రోజుననే వాటిని మర్చిపోయి యధావిధిగా లోకంలో పడిపోయి దేవుని సమయాన్ని తన సమయాన్ని, సంపాదనను పాడు చేస్తున్నవారే ఎక్కువ. మనలో ఎంతమంది నాకు పరలోకం కావాలి, నా ఆత్మకు మాత్రమే రక్షణ కావాలి అని నమ్మిన వారున్నారు. కేవలం పాపక్షమాపణ కోసమే మారుమనస్సు యేసు దేవుని కుమారుడని నమ్మి బాప్తిస్మం తీసుకొన్న వారెందరున్నారో చెప్పండి (అపో.కా. 2:37,38; యోహాను 20:30,31) ఇలా వాక్యానుసారంగా యేసును నమ్మడమే విశ్వాసానికి మూలం. దీనికి విరుద్దమేదైనా

విశ్వాసానికి మూలంకానిది. గనుక అది పాపమే అని చెప్పక తప్పదు ఆలోచించండి. ఎంతమంది ఇలా చెప్పుచున్నారో చూడండి. ఎక్కడ చూసినా దేవుని చిత్తానికి విరుద్ధమైన సాక్షాలు, నమ్మకాలే, రోగం బాగా అయినా, కాకపోయినా యేసుక్రీస్తు మాత్రమే నాకు, ఈ లోకానికి రక్షకుడు అని చెప్పి కాదన్న వారితో అవసరమైతే వాదించి తర్కించి, ఒప్పించడానికి ప్రయత్నించి వారి రక్షణ కొరకు ప్రయత్నించే వారు ఎంతమంది ఉన్నారు. అందరు ఏదో విధంగా శారీరంగా అనుభవించో, చూసో క్రీస్తు నందు విశ్వాసముంచుచున్నారు. అలాగే విశ్వసించండి అని బోధిస్తున్నారు కొందరు బోధకులు. ఇది తప్పు అని బైబిల్ బోధించుచున్నదని క్రైస్తవులైన ఎందరికి తెలుసు మనిషికి విశ్వాసం ఎలా రావాలో విశ్వాసానికి మూలం ఏమిటో, ఎంత కరెక్టుగా దేవుడు చెబుతున్నాడో గమనించండి.

" వినుట వలన విశ్వాసం కలుగును, వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును" (రోమా 10:17). బైబిల్‌లో క్రీస్తును గూర్చి వ్రాయబడినది. స్వయంగా ఆయన మరియు ఆయన అపోస్తలులు, శిష్యులు చెప్పి వ్రాయించిన మాటలను మాత్రమే విని మనము విశ్వసించాలి. యేసు, పరిశుద్ధాత్మ, దేవుడు ముగ్గురు యేసే దేవుని కుమారుడు అని సాక్ష్యమిచ్చారు. ఆయన చేసిన సూచక క్రియలు (బైబిల్‌లో ఉన్నవే) మాత్రమే చెప్పాలి. నీకు+నాకు, మన వాళ్ళకు జరిగిన వాటిని గూర్చి అస్సలు చెప్పకూడదు. అలాగే వేదాలలో,ఖురాన్‌లో లేక5 మిగతాగ్రంథాలలో ఉన్న సంగతులు ఏ మాత్రం చెప్పకూడదు. నమ్మకూడదు. కేవలం క్రీస్తు, అపోస్తలులు చివరి అన్యజనులకు అనగా సర్వలోకంలో నేడున్న మనందరికి అపోస్తులుడైన పౌలు ప్రకటించిన సిలువ వేయబడిన క్రీస్తును గూర్చి మాత్రమే చెప్పాలి. ఇది కాకుండా మన స్వంత సాక్ష్యాలు, కల్పనా కథలు ఏవి చెప్పినా ఆజ్ఞాతిక్రమమే అనగా అవన్నీ విశ్వాసమూలం కానివి.

"వెలిచూపుల వలన కాక విశ్వాసము వలననే నడుచుకొనుచున్నాం" (2 కొరింథీ 20:29)

"ఇప్పుడు ఆయనను కన్నులారా! చూడకయే విశ్వసించుచూ, మీ విశ్వాసమునకు ఫలమును, అనగా ఆత్మరక్షణను (శరీర రక్షణ కాదు - దాని పోషణకు సహాయం కూడా కాదు) పొందుచూ, (1పేతురు 1:8,9) నాశనమే వారి అంతము, వారి కడుపే వారి దేవుడు, వారు తాము సిగ్గుపడ వలసిన సంగతులయందు అతిశయపడుచున్నారు. భూ సంబంధమైన వాటియందే మనస్సుంచుచున్నారు. మన పౌరస్థితి పరలోకమందున్నది.

(ఫిలిప్పీ 3:18-21), నీ సంతానము ఈలాగు ఉండునని చెప్పిన దానిని బట్టి తానునేక జనములకు తండ్రియగునట్లు నిరీక్షణకు ఆధారము లేనపుడు అతడు నిరీక్షణ కలిగి నమ్మెను (రోమా 4:16-25, హెబ్రీ 11:8-19). ఇంకా ఇలా ఎన్నో వ్రాయవచ్చును. కాని ఇప్పటికి ఇవి చాలు, విశ్వాసులకు తండ్రిగా పిలువబడుచున్న అబ్రహాము గారికున్నట్టి నిరీక్షణ, విశ్వాసము మనకున్నదా? ఆయన కూడా పరలోకం ఉన్నది అని దూరం నుండి ఎదురు చూసి నమ్మాడు.మనం విశ్వాసులమైతే విశ్వాసులకు తండ్రి, నమ్మినట్లు నమ్మాలి.

ఇప్పటికి మనం కూడా ఎవరం పరలోకాన్ని గాని, దేవుడిని గాని, ఆయన కుడి పార్శ్యమున కూర్చున్న క్రీస్తు యేసును గాని చూడలేదు, చూడలేము కాని వాక్యాన్ని బట్టి నమ్ముచున్నాం అలాగే నమ్మాలిగూడా అదే విశ్వాసానికి మూలం. కాని నేటి క్రైస్తవ లోకంలో అత్యధికులు ఇలాంటి విశ్వాసంలో లేక తమ కనుకూలమైన తప్పుడు విశ్వాసంలో ఉండిపోయారు. ఈ మధ్యనే కొందరు బోధకులు నోటితో వాక్యాం చెప్పడం ఆపి మధ్యలో సినిమా క్లిపింగ్‌లు, ప్రత్యేకంగా షూటింగ్ చేసిన సీన్లు తెరమీద చూపించి నమ్మమంటున్నారు. ఎటువంటి సాక్ష్యం చూడకుండా, చూపకుండా కేవలం క్రీస్తును గూర్చిన మాటను వినిపించి నమ్మించమని దేవుడు చెబితే కాదు చూపిస్తేనే అందరూ ఎక్కువగా వస్తున్నారు. చూసి బయపడి అయినా నమ్ముతారు అనే నమ్మకంతో మహాసభలు పెడుతున్నారు. క్రైస్తవులు కూడా వాక్యాన్ని మరచి విరగబడి వాటిని చూస్తున్నారు. ఆనందిస్తున్నారు. ఆశ్చర్యంగా నోరెళ్ళబెడుతున్నారు. ఇవి చూసి ఎంతోమంది మోసపోతున్నారు. ఇక్కడ కూడా అనేకులు చూచినమ్మి దేవుని ఆజ్ఞను అతిక్రమించి పాపంచేసి పాపులు అవుచున్నారు (రోమా 3:23)

### 3. "మేలైనది చేయనెరిగియు అలాగు చేయని వానికి పాపము కలగును" (యాకోబు 4:17)

ఈ వాక్యాన్ని కూడా జాగ్రత్తగా, ఆత్మీయంగానే ఆలోచించాలి. ఎందుకంటే క్రీస్తుమనకచ్చిన నూతన నిబంధన అంతయు ఆత్మ రక్షణకు సంభవించినది. మేలు అనగానే మనం అనుకొనే లోక సంబంధమైన శరీర మేలు కాక. పరలోక సంబంధమైన మేలులుగానే భావించాలి. ఎందుకంటే ఒకడు నేను ఏ తప్పును చేయలేదు. కాబట్టి మంచివాన్నే అనే అభిప్రాయానికి రావద్దు. ముందుగా పైన వాక్యాలలో చెప్పినట్లే చెడు (నష్టం) చేయకుండా ఉండి మంచి (మేలు) చేయకపోయినా పాపమే. చెడు చేయకుండా

ఉంటే నీకు మాత్రమే లాభం మరి ఆ దేవుడికేం లాభం? దేవుడి స్వరూపంలో ఉన్న మనతోటి మానవున్ని ఒక్కరినైనా దేవలోకానికి చేర్చితేనే దేవుడికి లాభం. నేడు ప్రతి ఒక్కరికి మేలైనది చేయవలెననే కోరిక వారి మనసులో కలుగుచున్నది కాని చేయుటకు వీలుగాక, చేయకూడని కీడు చేయుచున్నారు. (రోమా 7:18:19) ఎందుకంటే ఈ శరీరం చేయనివ్వదు గనుక. ఇది అందరికీ తెలుసు.

ప్రార్థనకు, మీటింగ్‌కి వెళ్ళాలనుకొంటాం కాని వెళ్ళలేం. మనకు కలిగిన దాంట్లోంచి సువార్త కోసం దేవునికివ్వాలనుకొంటాం అయితే డబ్బు రాగానే ఎన్నో పనులు, ఆలోచనలు, అవసరాలు తగిలి ఇవ్వలేకపోతాం. ప్రతిరోజు లేవగానే ఈ రోజు అందరితో చాలా బాగా ఉండాలి ఎవరితో గొడవపడకూడదు అని అనుకొంటాం కాని అనివార్య కారణాల వల్ల ఆరోజే ఎక్కువగా కొట్లాటలు, పంచాయితీలు వస్తాయి. ఒకరి మంచితనం గూర్చి ప్రకటించాలనే ఆసక్తి త్వరగా రాక, వచ్చినా వాయిదా వేస్తాం. ఒకరి గూర్చి చెడు తెలిస్తే మాత్రం దానిని వీలైనంత త్వరగా అందరికి చెప్పాలని ఉబలాట పడుతాం. అయితే ఇవన్నీ ఒక ఎత్తుగాని వాక్యానుసారమైన మేలు చేయటం అనగా మనందరికి లేదా క్రైస్తవులమైన నీకు నాకు, ఈ లోకంలోని మిగతా వారికి దొరకని ఒక గొప్ప మేలు దొరికింది. అదే పాపక్షమాపణ, నిత్యజీవం మరియు రక్షణ భాగ్యం లేక పరలోక ప్రాప్తి లేదా ఆత్మరోగాలకు స్వస్థత. శరీర రోగం పోవాలంటే సరియైన డాక్టర్ దగ్గరకెళ్ళి ఆయన ఇచ్చిన మందులు సమయానుకూలంగా వాడాలి, కోర్టులో కేసు గెలవాలి అంటే మంచి లాయర్‌ను పెట్టుకోవాలి. ఉద్యోగం రావాలంటే బాగా చదవాలి. ఇల్లు కావాలంటే కష్టపడి సంపాదించి కట్టుకోవాలి. పాపక్షమాపణ, పరలోకం కావాలంటే మాత్రము యేసుక్రీస్తు నొద్దకు రావాలి. ఇదే ఆయన పిలుపు (మత్తయి 11:28) మన విశ్వాసానికి ఆధారం లేకా మూలం. ఇది ఈ ప్రపంచంలో ఎవ్వరూ ఇవ్వలేనిది. మనకు దొరికిన ఈ అద్భుతమైన, అపూర్వమైన మేలును వెంటనే మన పొరుగు వారికి అందజేసి వారికి కూడా మేలు (పరలోకం వెళ్ళే అవకాశం) చేయటం ముఖ్యమన్నమాట.

నాటి నుండి నేటి వరకు కూడా ఈ లోకంలో చాలామంది క్రైస్తవులు దానధర్మాలు చేస్తున్నాం, చర్చిలకెల్తున్నాం, దశమభాగాలు ఇస్తున్నాం, ఇంకా అన్నీ మంచి పనులు బాగానే చేస్తున్నాం మాకు గ్యారంటీగా పరలోకం దొరికి తీరుతుంది అని అనుకొంటారు. ఇవన్నీ కేవలం నీ మేలు కోసం చేస్తున్నవి. ఇవన్నీ చేస్తూనే మన కన్న తండ్రి చిత్త ప్రకారం మన పొరుగువారికి ఈ మేలును అందిచటం అనేది అతి ముఖ్యమైనది, ఇదే

మన ప్ర ప్రధమ విధి, ప్రభువైన క్రీస్తు ఆజ్ఞ(ఎఫెసి 2:10), ఎవరో కొందరు పాస్టర్లు, ఇవాంజిలిస్టులు మాత్రమే చేస్తారులే అని ఊరుకోకూడదు. ఎందుకంటే క్రీస్తు శిష్యులైన క్రైస్తవులందరు తప్పక చేయవలసిన పనే ఇది (మత్తయి 28:19,20, మార్కు 16:15), సువార్త అనగా సభల్లోనో, బహిరంగంగానో కాదు, రోజుకు మనకు తెలిసిన ఒక్కరికి అనగా నీ పక్కవాడికి పనిచేస్తున్నప్పుడైనా, ఎప్పుడైనా చెప్పినా సరే మేలు చేసినట్లు. అందరు ఫాస్టర్లు అవ్వాలని లేదుకదా. ఇలా ప్రతి ఒక్కరు సువార్త చెప్పకపోవడం పాపం అంటుంది దేవుని వాక్యం (ఎఫెసి 4:25) ఇప్పుడు ఆలోచించండి రక్షణ పొందేది ఎంతమందో. మేం నూరుశాతం క్రైస్తవులమే అని విర్రవీగుచున్న ప్రతి ఒక్కరు జాగ్రత్తగా గ్రహించాల్సిన విషయం ఇది. ఇక్కడ కూడా ఆజ్ఞను అతిక్రమించి పాపం చేసి పాపులం అవుతున్నాం. అందుకే బైబిల్‌లో దేవుడు ఖచ్చితంగా చెప్పాడు. అందరూ పాపం చేసి పాపులుగా మారుతున్నారు అని (రోమా 3:23, 5:12).వాక్యం వినడానికి క్రమంతప్పకుండా చర్చిలకి రావడం లేదు అనేకులు. ఇంకా ఎప్పుడు సత్యవాక్యాన్ని ప్రకటించి మేలు చేస్తారో ఆలోచన చేయండి.

**4. సకల దుర్నీతియు పాపము (1యోహాను 5:17)**

ముందుగా చెప్పినట్లుగానే మన లోకంలో చాలా రకాల నీతులు, నీతిమంతులు చెలామణిలో వున్నారు. నీవు ఒక వ్యక్తితో ఫలానా వ్యక్తి నీతిమంతుడు అంటే అతను అంటాడు అతనంత చెడ్డవాడు మరోకడు లేడు అని అంటాడు. దేవుని ఆలోచన ప్రకారం ఆయన చెప్పినట్లుగా ఆయనను నమ్మడమే నీతి. అబ్రహాము దేవుని నమ్మెను అది అతనికి నీతిగా ఎంచబడెను. అంటే మామూలుగా దేవునిని నమ్మకపోవడమే దుర్నీతి అని తెల్సిపోయింది. మన దేశంలో చాలామందిని దేవుడిని నమ్మండి అని అనగానే అదేదో భయంకరమైన మాట విన్నట్లు చలించిపోవుచున్నారు. ఏదో దొంగతనం, దోపిడి చేయండి అన్నట్లు వినిపిస్తుందేమో వారికి. నేటి మన భారతదేశంలోని కొందరు ముఖ్యంగా క్రీస్తును వ్యతిరేకించేవారికి, విదేశాల్లో పుట్టిన సైన్సు కావాలి, విదేశాల్లోని టెక్నాలజి కావాలి, విదేశాల్లో డబ్బు దాచుకోవడం కావాలి, విదేశాల్లో రోగాలు బాగుచేయుంచుకోవడం కావాలి ఆఖరున ఈ దేశాన్ని నడిపించడానికి విదేశీ అప్పు కావాలి కాని విదేశంలో పుట్టిన ఏకైక పరలోక మార్గమైన క్రైస్తవ్యం మాత్రం వద్దు.

మంచి ఎక్కడున్నా ఎక్కడ పుట్టినా, ఎవ్వరు చెప్పినా స్వీకరించడం విజ్ఞుల లక్షణం కదా! ఈనాడు జాతీయత/స్వదేశీత అంటున్న ప్రతివాడి ఇంట్లో ప్రతి వస్తువు విదేశాల్లోని

ఇంపోర్టెడ్ దే ఉంటుంది. అయినా క్రీస్తు పుట్టింది మన ఆసియా ఖండంలోనే గదా. ప్రజలు పెరిగినకొలది దేశాలు పెరుగుచున్నాయి కదా! భూమండలమంతా ఒకటే. 1947కు ముందు పాకిస్తాన్, బంగ్లాదేశ్ కూడా మనదేశంలో భాగమే కదా! ఆలోచించండి. నేటి ప్రపంచంలో గొప్ప గొప్ప శాస్త్రవేత్తలందరూ యూదులు లేక క్రైస్తవులు, వాళ్ళకు శాస్త్రాన్ని నేర్పించి బైబిల్‌లో చెప్పబడిన దేవుడే ఓ శాస్త్రవేత్త. అయినా ప్రపంచానికి దేవుడొక్కడే కదా! ఆయనను గూర్చి తెలియజేయడానికి దేవుని కుమారుడైన క్రీస్తు యూదయ దేశపు బెత్లేహేము నుండి వచ్చాడు. ప్రపంచ మానవులను దేవునితో కలుపడానికి సిలువ బలియాగం చేశాడు. అది సర్వమానవాళి అందరి కోసమే కాని మనదేశం కోసం కాదు అనడం అన్యాయం కాదా, ఆలోచించండి.క్రీస్తు శరీరధారియై భూలోకాని కొచ్చినపుడు బెత్తేహేము కూడా మన జంబుద్వీపంతో కలిసే ఉన్నది.

మరి కొందరేమో మాకున్న దేవుళ్ళలాగానే/క్రైస్తవులకు క్రీస్తు ఓ దేవుడు అని నమ్ముతారు. ఆయన దేవుని అవతారమూర్తులలో ఒకడు అని మరి కొందరు నమ్ముతారు. అందుకే వారింకా చీకటిలో / పాపంలోనే ఉన్నారు అని దేవుని వాక్యం సెలవిస్తుంది. అన్యుల మాటల ప్రకారం చూస్తే, క్రైస్తవుల కన్నా కొన్ని పద్ధతులలో వాళ్లే (అన్యులే) మంచివారుగా కనిపిస్తున్నారు. అయితే వారు శరీర ప్రకారమైన మంచిలో ఉన్నారు. కాబట్టి మరింకా మాయలో ఉన్నట్లే. పాత నిబంధనలోని ఇశ్రాయేలీయుల తీరు నేటి క్రైస్తవుల శరీర ప్రకారంగా ఉన్నవారి తీరు ఒక్కటే. ఆత్మీయంగా మాత్రం అసలే లేరు అందుకే సువార్త ప్రకటన చేయమన్నాడు దేవుడు. సువార్త విన్నవారు కూడా సువార్త ప్రకారంగా జీవించడము లేదు.

ఎందుకంటే నేటి క్రైస్తవులు ఎన్నో సంవత్సరాలుగా దేవున్ని నమ్మినట్లుగా నటిస్తున్నారు. నమ్మామని గొప్పలు చెప్పుకొంటున్నారు. వాస్తవం అందుకు విరుద్ధంగా వుంది. దేవుని వాక్యాన్ని ప్రక్కనబెట్టి మనుష్యులు కల్పించిన పద్ధతులకు విలువనిస్తున్నారు. నిజంగా నమ్మితే వారి క్రియలు కన్పించాలిగా, ప్రతి విషయంలో క్రీస్తుకి భిన్నంగా అంటే తలక్రిందులుగా ఉన్నారు. ఈ లోకం మాది కాదు అని చెబుతూనే దైవాశీర్వాదం పేరిట ఆస్తులు సంపాదిస్తూ డబ్బుకోసం, రేపటి కోసం నానావిధాలైన పాట్లు పడుతున్నారు. దేవుని పేరు చెప్పి జనాల్ని దోచుకుంటున్నారు. అలాగే ప్రతి ప్రార్థన క్రీస్తు ద్వారానే తండ్రికి చెయ్యాలి గాని డైరెక్టుగా క్రీస్తుకే చేస్తున్నారు. క్రైస్తవులు కొందరు క్రీస్తును నమ్ముతారు. పరిశుద్ధాత్మను నమ్మరు. మరి కొందరు తండ్రిని మాత్రమే నమ్ముతారు. ఇలా ఎవరి కాలంలో వారున్నారు కాని వాక్యాన్ని పరిశోధించి అందులో ఉన్నదానిని

నమ్మడంలేదు. ఎక్కడైనా ఎప్పుడైనా యేసుక్రీస్తు ద్వారా తండ్రియైన దేవున్ని నమ్మాలి. అలాకాకపోతే దుర్నీతి నమ్మినాం అని చెప్పుకునేదాంట్లో దుర్నీతి అందుకే **సకల దుర్నీతియు పాపం** అన్నాడు.

ఇంకా చెప్పాలంటే యేసుక్రీస్తు మాత్రమే శరీరధారియైన ఈ లోకానికి వచ్చి తన రక్తమాంసాలను మన పాపవిమోచన కోసమే బలిగా ఇచ్చాడు. అంతేగాని తండ్రియైన దేవుడు క్రీస్తుగా అవతారమెత్తి ఈ భూమి మీదకు రాలేదు. ఆయనకు అవతారాలు లేవు. అవతారం ఎత్తాల్సిన అవసరం దేవునికి ఎంతమాత్రం లేదు (1యోహాను 4:2, 5:9-12,3, యోహాను 7వ) ప్రభువు బల్ల కార్యక్రమంలో చాలామంది దేవా నీ రక్తం, నీ శరీరం అని ప్రార్థిస్తున్నారు. ఇది మరో ఘోరమైన దుర్నీతి, దేవుడు రక్తమాంసములకతీతుడు ఆయన ఆత్మ. దేవా నీ కుమారుడైన యేసుక్రీస్తు రక్తాన్ని, శరీరాన్ని మాకోసం బలిగా పెట్టినందుకు ఆ క్రీస్తు ద్వారాని మీకు స్తోత్రాలు అని చెప్పాలి. ఈ మధ్యలో ఏ చర్చిలో చూసినా (చాలా వరకు) ఒక శ్లోకం చదివి “సర్వపాప పరిహారోర్థం రక్తప్రోక్షణమవశ్యం తద్ రక్తం పరమాత్మాణాం పుణ్యదాన బలియాగం” అని ప్రసంగిస్తూ సాక్షాత్తు సృష్టికర్తయైన దేవుడే బలి అయ్యాడు అని మనుషులు వ్రాసిన వేదాలు కూడా క్రీస్తును గూర్చి నిజమే చెబుతున్నాయి అని చెబుతున్నారు. అది ఆనందంగా వింటున్న వీరికి కనీస జ్ఞానం కూడా లేదు. మన పాపాల కోసం బలి అయ్యింది. సజీవుడగు దేవుని కుమారుడైన క్రీస్తు గదా! (మత్తయి 16:18) యేసుక్రీస్తు మాత్రమే శరీరధారియై వచ్చెనని ఏ ఆత్మ నమ్మదో అది దేవుని ఆత్మ కాదు. (1యోహాను 4:1-3) అతడే క్రీస్తు విరోధి అనే ఆలోచన ఎవ్వరికి కూడా రావడం లేదు. తప్పు బోధించేవాడు చెప్పినా అదే రైట్ అనే భ్రమలో విని దానిని ప్రోత్సాహించడం కూడా తప్పే అవుతుంది, ఇది కూడా దుర్నీతే!

అందుకే బైబిల్‌లో క్రీస్తు బోధించిన బోధను తేని వాడికి శుభమని అంటే వందనాలనో, ప్రెయిజ్ ద లార్డ్ అనో చెప్పడం గూడా తప్పే (2యోహాను9,10) అవుతుంది. క్రీస్తు యేసు మార్గమని ఆయన ద్వారానే తండ్రి అయిన దేవుని దగ్గర చేరుతామని నమ్మాలి. అలాగే తండ్రి వేరు, కుమారుడు వేరు ఆయన తర్వాత వచ్చిన పరిశుద్ధాత్ముడు వేరు అని నమ్మాలి. ముగ్గురు ఒక చోట, ఒకేసారి విడివిడిగా ఉన్నట్లు వాక్యంలో ఉంది. చదవండి మత్తయి 3:16,19, మార్కు 1:9-11, లూకా 3:21,22 అందరికి తండ్రి అయిన దేవుడు ఒక్కడే. ఆయన అందరిలో అనగా (ఎఫెసీ 4:4-6)

యేసుక్రీస్తులో, పరిశుద్ధాత్మునిలో, నీలో, నాలో, అందరిలో అందరైవ్యాపించి ఉన్నాడని నమ్మాలి. అంతేకాని ఆయన త్రియేక దేవుడు మాత్రమే లేక ట్రిపుల్ యాక్షన్ అని బోధించడం, నమ్మటం సకల దుర్నీతిలో భాగమే.

అలాగుననే బాప్తీస్మం ఇచ్చేటప్పుడు మాత్రమే తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామంలో ఇస్తున్నాను అనాలి గాని, గృహప్రవేశం. చర్చి ప్రతిష్ఠ, తాళి కట్టేటప్పుడు, పుట్టవెంట్రుకలు తీసేటప్పుడు ఎప్పుడంటే అప్పుడు త్రియేక దేవుని పేరిట అని అనగూడదు. ఎదుటివారిచేత అన్పించగూడదు. ఇది కూడా మన ఆలోచనే కనుక దుర్నీతిలో భాగమే. మన నమ్మకం ఈ రీతిలో ఉన్నా పాపం చేసినవారమే అవుతాం. ఒకనాడు ఇశ్రాయేలు జనాంగము దేవుని నీతికి లోబడక, తమ స్వనీతిని అనగా దేవుని దృష్టిలో దుర్నీతిని స్థాపింపబూనుకొని రక్షణకు దూరమైపోయారు (రోమా 10:1-3) నేడు కూడా క్రైస్తవులు+ క్రైస్తవేతరులు కూడా తమ తమ స్వనీతి చేతనే దేవున్ని ఆరాధించి, పూజించి దుర్నీతిలో బడుతున్నారు ఇది కూడా పాపమే కదా. ఒకవేళ ఆ కార్యక్రమాలలో తప్పనిసరిగా అనిపించాలి అని అనుకుంటే "తండ్రియైన దేవుని మహిమార్థమై, ఆయన ప్రియ కుమారుడైన క్రీస్తు యేసు రాజ్య విస్తరణకై, పరిశుద్ధాత్మ సహాయంతో దేవుని సంకల్పాన్ని నెరవేర్చుటకే నేనీ కార్యక్రమమును..... జరిపించుచున్నాను" అని అనాలి.

## మరణకరమైన పాపము (1 యోహాను 5:17)

బైబిల్ గ్రంథంలో ఈ మాట ప్రత్యేకమైనది మరియు ఆశ్చర్యకరమైనదిగా కనబడుచున్నది, అసలు పాపం అనేదే మనల్ని మరణింపజేసేది లేక మరణకరమైనది. అయితే ఇక్కడ ప్రత్యేకంగా "మరణకరమైన పాపం" అని అంటున్నాడంటే బాగా ఆలోచించాలి. అనగా కొన్ని పాపాలు దేవుడు మరచిపోయేవి లేదా క్షమించేవిగా ఉన్నాయి అన్నాడు గదా. అనగా "మరణకరము కాని పాపము" కూడా ఉంది అంటున్నాడంటే ఇది క్షమింపరాని లేక క్షమాపణ లేని పాపంగా కనబడుతుంది. బైబిల్ అంతటిలో క్షమాపణ లేని పాపం అంటే పరిశుద్ధాత్మను దూషించడమే, ఎదురించడమే లేక కాదనడమే" మరియు ఆయన (మత్తయి 12:31-36) పరిశుద్ధాత్మను ఎదిరించినా కాదన్నా మనకు ఏయుగంలోనైనా క్షమాపణ లేదు అని చెప్పాడు. ఇదే విషయాన్ని స్తెఫెను గూడా చెబుతున్నాడు చూడండి." మనుష్యులారా హృదయము.." (అపో.కా. 7:51-53) ఇక్కడ ఇశ్రాయేలీయులు దేవుని ఆజ్ఞలకు లోబడక ప్రతిసారి దేవున్ని విసిగించారు. లోక సంబంధమైన వాటికే మనసిచ్చారు. పరిశుద్ధాత్మ ప్రేరణతో ప్రవక్తలు

మాట్లాడారు గనుక ఆ మాటలను కాదంటే పరిశుద్ధాత్మను ఎదిరించినట్లే. అందుకే ప్రభువైన యేసు శరీరధారిగా ఉన్నప్పుడు వారిని ఎన్నోసార్లు హెచ్చరించాడు. అంతకుముందు బాప్తీస్మమిచ్చు యోహానుగారు కూడా వారిని సర్పసంతానమా! అని సంబోధించగా ఒక సందర్భంలో ప్రభువు వారినుద్దేశించి యెషయా ప్రవక్త మాట్లాడిన దానినే వారితో ఇలాగు చెప్పాడు. ఈ ప్రజలు దేవుని ఆజ్ఞలను వదిలేస్తున్నారు (మార్కు 7:6-9) మానవులు కల్పించిన పద్ధతులు దేవుని ఆజ్ఞలకన్నా గొప్పవిగా చేసి ఆచరించే వారే మరణకరమైన పాపం చేస్తున్నారు. దీనికి ఒక మంచి ఉదాహరణ చూపిస్తాను. జాగ్రత్తగా ఆలోచించండి, గ్రహించండి.

ఈ రోజుల్లో చాలా మంది క్రైస్తవులు వారి బోధకులు ఎంతోమంది ఒకమాట చెబుతున్నారు. బైబిల్ గ్రంథం చాలా గొప్పది. మనం ఎందుకు పనికిరానివారం. బైబిల్‌లో ఉన్నవన్నీ పాటించాలంటే కష్టం. కొన్నింటినీ చూసి చూడనట్లు వదిలేయాలండి, ఇందులో దేవుడు చెప్పినవన్నీ చేయలేం కదండీ అని అంటున్నారు. దీనికి చాలామంది అవునండి అని తలలు ఊపుతున్నారు. నిజంగా బైబిల్‌లో ఉన్నవాటిని పాటించడం కష్టమా! అని దేవుని ఆత్మతో ఆలోచించండి. మనిషి ఆత్మతో అది లోకపరంగా ఆలోచిస్తే కష్టంగానే కనబడుతుంది. కాని దేవుని ఆత్మతో ఆలోచిస్తే బైబిల్‌లోని దేవుని ఆజ్ఞలను నెరవేర్చడం చాలా సులువు. ఒకసారి బైబిల్ తెరుద్దాం ఈ విషయం చాలా అద్భుతంగా ఉంటుంది, దేవుని వాక్యంలో.

“ప్రయాసపడి భారము... నాకాడి సుళువు, నా భారము తేలిక...” (మత్తయి 11:28-30) యేసుక్రీస్తు ప్రభువు మనమీద పెట్టిన ఈ భారము లేక పని తాను మనకిచ్చిన ఆజ్ఞలు చాలా తేలిక అని అంటున్నాడు. ఆ తర్వాత సిలువ వేయబడిన క్రీస్తు బోధలో, అపో. యోహాను గారు వ్రాసారు. ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు (1యోహాను 5:3) అంతకుముందు ఇశ్రాయేలీయుకిచ్చిన ఆజ్ఞలను గూర్చి గూడా దేవుడు “నేడు నేను నీకాజ్ఞాపించు ఆజ్ఞ... కఠినమైనది కాదు” (ద్వితియో.కాం. 30:11-14) క్రీస్తురాకకు ముందు, క్రీస్తు వచ్చినప్పుడు, ఆ తర్వాత ఆయన పరలోకానికి ఎత్తబడిన తర్వాత కూడా దేవుని మాటలను, ఆజ్ఞలను గైకొనుట చాలా సులభం అని బైబిల్‌లో చక్కగా వ్రాయబడి ఉన్నది. ఇది తెలియక, ఇలా చదువకా, చదివినా అర్థంగాక గుడ్డిగా అమ్మో బైబిల్‌ను పాఠించడం కష్టం బ్రదర్, సిస్టర్ అని ఎవరైనా బోధిస్తే వారి మాటలు నిజమని మనం నమ్మితే మనందరం పరిశుద్ధాత్మను ఎదిరించిన వారం లేక పరిశుద్ధాత్మకు వ్యతిరేకంగా మాట్టాడినవారము అవుతాము. ఇదే మరణకరమైన పాపం. అంతేగాని భాషలు మాట్లాడకపోవడం గాని, అవి లేవు అనడం గాని, మరియు స్వస్థతలు, అద్భుతాలు, సూచకక్రియలు లేవు అనడం కాదు అని గుర్తుంచుకోండి.

కాబట్టి విశ్వాసులారా జాగ్రత్త, బైబిల్‌లో ఉన్నవాటిని గౌరవించి, దేవుని ఆలోచనలోకెళ్ళి, ఆలోచించి దానిని పఠించి, గ్రహించి, పాటించని ప్రతివారు మరణకరమైన పాపం చేయుచున్నారు. ఈ పుస్తకంతో పాటుగా చాలా పుస్తకాలు వ్రాసాను. వాటిని చదివి గ్రహించండి. అతి ప్రాముఖ్యమైనది యేసు దేవుని కుమారుడని నమ్మాలి. దేవుని మాటలు విని నమ్మాలి. చూసి నమ్మకూడదు. ఎవరి విశ్వాసం వారిదే బ్రదర్. మీ విశ్వాసం మీది, మా విశ్వాసం మాది, దేవుడు మా అయ్యగారికి ఇలా బయలుపరిచాడు.అంతా ఒక్కటేనండి అనకూడదు. ప్రభవు బల్ల కార్యక్రమములో "దేవా నీ రక్తం అని, నీవు మా కోసం చనిపోయావు తండ్రి" అని ప్రార్థన చేయకూడదు. ఇలా ఎన్నో వాక్యవిరుద్ధమైనవి మాట్లాడినా పనులు చేసినా, చేయమని చెప్పినా మరణకరమైన పాపమే (హెబ్రీ 6:4–1)

బైబిల్‌లో వ్రాయబడిన ప్రవచనాలను తనకోసం వాడుకోవడానికి వక్రీకరించినా భయంకరమైన పాపం. ఉదా: యెషయా గ్రంథంలో యేసుక్రీస్తును గూర్చిన ప్రవచనాలను ఈ రోజుల్లో అనేకమంది బోధకులు తమ గొప్పదనం కోసం, తాము చెప్పేది సత్యం అని నమ్మించడం కోసం, గొప్పవారిగా ఊరేగడం కోసం ఈ వచనాలను దేవుడు మాకోసమే వ్రాయించాడు. అవి మేము నెరవేరుస్తున్నాము అని తమ పుస్తకాలలో, కరపత్రాలలో వ్రాసుకొంటున్నారు. అవేవనగా **యెషయా 41:1–3, 42:1–7, 61:1–3** ఇవన్నీ క్రీస్తు కోసం వ్రాయబడ్డాయి. అవి ఏనాడో క్రీస్తులో నెరవేరాయి. **లూకా 4:16–21, మత్తయి 11:4–6** ఇలా ఇంకా చాలా తప్పుడు సిద్ధాంతాలు నేటి సంఘములలో పాతుకుపోయి ఉన్నాయి. వాటినన్నింటిని వ్రాయాలంటే ఈ పుస్తకం సరిపోదు. ఇప్పటికే ఇవే చాలా ఎక్కువ.

## మరణకరం కాని పాపం (1యోహాను 5:17)

"పాపము వలన వచ్చు జీతం మరణం" (రోమా 6:23) అన్న దేవుడు మరణకరం కాని పాపం కూడా ఉన్నది అంటున్నాడు అంటే అది నిజంగా మనకు గొప్ప వరం. దేవుని ప్రేమ ఎంత గొప్పదో చూడండి. ఇంతకి మరణకరం కాని పాపం ఏది? "శరీర కార్యములు స్పష్టమైయున్నవి....మొదలైనవి" (గలతీ 5:19–21) పైన చెప్పబడినవన్ని శరీరంలోంచి పుట్టుకొచ్చే పాపాలే. వాటిని శరీర ఇచ్ఛ అంటున్నాడు దేవుడు. ఎంతటివాడికైన క్షణంలో కోపం, తాపంలాంటివి పుట్టుకొస్తాయి. దానిని ఆపడం మన వల్లకాదు. కొద్దిసేపు అయ్యాక వాటిని అదుపులోకి తీసుకోగలుగుతాము. కొందరు

వాటికే బానిసలవుతారు. అదుపులోనికి తీసుకుంటే అది పాపముగా మారదు అంటున్నాడు.” “ఆత్మచేత శరీర క్రియలు చంపిన..(గలతీ 5:16-18) అనగా దేవుడే మన బాధను, శరీరానికున్న ఈ తప్పుడు గుణాన్ని క్షమిస్తానంటున్నాడు. ఇలా శరీరంలో ఆక్షణంలో పుట్టిన పాపాన్ని ఆ తర్వాత మర్చిపోతే దేవుడు మరణకరం కాని పాపం అని చెబుతున్నాడు. అలాగే ఏస్త్రీనో/పురుషుడినో అర్ధనగ్నంగానో, నగ్నంగానో చూసినపుడు క్షణంలో కలిగిన మోహాన్ని ఆపుకొని, వారిలో తల్లినో, చెల్లినో చూస్తే తప్పకుండా క్షమిస్తాడు. అలా కాకుండా దానిని ఎక్కువ చేసి ఆ తర్వాత వ్యభిచారం చేస్తే అది క్షమింపబడదని చెప్పవచ్చును.

అలాగే “మనం ఒకరికొకరం...” (ఎఫెసీ 4:25,26,27-32) ఇక్కడ మరో దుర్గుణం గురించి చెబుతూ అబద్ధమాడుట మానండి అంటున్నాడు. కొన్ని అనివార్యమైన పరిస్థితులలో ఎంతటివారైనా అబద్ధమాడేస్తారు. దానిని మానుకొని ఆ తర్వాత సత్యం చెబితే దేవుడు క్షమిస్తానంటున్నాడు. అలాగే కోపపడుడి గాని పాపం చేయకుడి అంటున్నాడు. అనగా కోపపడే స్వభావం అందరిలోను ఉంటుంది. చిన్నపిల్లవాడికి మనం ఏదైనా ఆట వస్తువు కొనిచ్చాక తిరిగి వాడి చేతుల్లోంచి దానిని లాక్కోండి. వెంటనే వాడు మనల్ని ఒక దెబ్బ కొడతాడు, లేదా ఎడుస్తాడు. అలాగే జంతువులలో కూడా వెంటనే ఇలాంటి ప్రతిస్పందన ఉంటుంది గమనించండి. మనలో చిన్నప్పటి నుండే ఈ స్వభావం ఉంటుంది. ఎందుకంటే మన తండ్రియైన దేవునికి కూడా కోపం ఎక్కువ, ఆయన రోషం గల దేవుడు కదా. ప్రేమ కూడా అంతే అనుకోండి. కోపం సహజం కనుక దానిని అణుచుకొని సూర్యుడస్తమించేలోగా ఎదుటివారితో సమాధాన పడితే అది పాపంగా పరిగణంచబడదన్నాడు అనగా ఇది కూడా మరణకరం కాని పాపం అనగా క్షమింపబడే పాపం అని ఖచ్చితంగా చెప్పవచ్చును.

ఇంకా మనం తప్పు చేస్తే దేవుడు దానిని క్షమించబడాలని కోరుకుంటాం గదా! అలాగే ఎదుటి వారు మన యెడల తప్పు చేస్తే వారిని మనం కూడా తప్పకుండా క్షమించాలి. ఒక్కోసారి మన మనస్సులోకం వైపు మళ్ళినా, వెంటనే దానిని దేవుని వైపు మళ్ళించగలిగితే అది మరణకరం కాని పాపంగా పరిగణిస్తానని దేవుడు చెబుతున్నాడు. దీనిని బట్టి శరీర సంబంధమైన వాటన్నింటిని అదుపు చేయగలిగితే అనగా మనస్సును మార్చుకోగలిగితే అవి మరణకరం కావు. అలాగే ఆత్మసంబంధమైన పాపాలన్ని మరణకరమైనవని అర్ధమగుచున్నవి. దేవుని వాక్యం ప్రకారం మొదట ఒప్పుకోలేక పోయినా దానిని తప్పని ఒప్పుకొని తిరిగి మరోసారి అలాంటిది చేయకుండా ఉంటే

అది కూడా క్షమింపబడని పాపం అవుతుందని గుర్తుంచుకోవాలి. అనగా మనం మన నీతి నుండి దేవుని నీతిలోకి వెళ్ళి ఆలోచించాలి. దీనినే నాటి ఇశ్రాయేలీయులు చేయలేకపోయారు (రోమా 10:1-3)

ఈ రకంగా క్రైస్తవుడైన వాడు కూడా ఎప్పుడో ఒక సారి తప్పనిసరిగా పాపం చేస్తున్నాడు గాబట్టి అప్పుడు కూడా దేవుని కుమారుడైన క్రీస్తు రక్తం మనల్ని ప్రతి పాపం నుండి విడిపిస్తుంది (1 యోహాను 1:5-10) అన నమ్మాలి. పాపం దాని పుట్టుపూర్వోత్తరాలు, ప్రస్తుతం క్రైస్తవుడు ఏ స్థితిలో ఉన్నాడు అని వివరంగా తెలుసుకున్నాం. ఇక అసలు పాఠం అయిన జన్మపాపం లోనికి వెళ్ళి దాని గూర్చి పరిశీలిద్దాం. జాగ్రత్తగా పరిశోదిద్దాం. పాపం మీద ఎలాంటి అవగాహన ఉందో ఇక జన్మపాపం మీద కూడా అలాంటి అవగాహనే తప్ప మరేం ఉంటుందో సులువుగా ఆలోచించవచ్చు. ఇంతవరకు ఇచ్చిన వివరణను బట్టి మానవులందరూ (జాతి, మత,కుల,వర్గ,బాషా,దేశ,స్త్రీ,పురుష మరియు ప్రాంతీయ బేధాలకతీతంగా) పాపం చేసి పాపులు అవుతున్నారు (రోమా 3:23) అని అర్థం అయిపోతుంది. అయితే జన్మపాపం అనే మాట ఎందుకొచ్చింది? అది ఎలా తప్పో, ఒప్పో గూడా చెబితేనే ఈ బోధకు న్యాయం జరిగినట్లు అవుతుంది గనుక ఇంకా కొంచెం సేపు జాగ్రత్తగా దేవుని వాక్యాన్ని చదవండి.

## పసిపిల్లలకు జన్మపాపముందా?

సామాన్య ప్రజలు కానివ్వండి క్రైస్తవులు కానివ్వండి వారెవరైనా అమాయకులే, కానీ వారికి ఈ విషయం బోధించిన బోధకులైన వారిదే తప్పు. వారు కూడా అలాంటి బోధ విన్నారు కాబట్టి, వారి నాయకులు కూడా అలాంటి బోధనలే చేసారు. కాబట్టే వారి ప్రార్థనలో **కూడా దీనాతి దీనమైన ఏడుపుతో అయ్యా మేం పుట్టుకతోనే పాపులం. నీచులం, దౌర్భాగ్యులం, పేదపురుగులం. తండ్రీ! అని ప్రార్థిస్తున్నారు, లోతుగా ఆలోచిస్తే దేవుడు ఈ ప్రార్థన విని ఎంతగా ఇరకాటంలో మరియు కోపపడుతున్నాడో! ఎందుకనగా పాపినని తెలుసుకొని పాపక్షమాపణ కోసం బాప్తీస్మం తీసుకొని, ప్రతివారం/నెల ప్రభువు బల్లలో పాల్గొంటుకూడా ఇలా ప్రార్థించడం న్యాయమా? అని ఆలోచించండి.** నిజంగా బైబిల్ ప్రకారంగా మరో జన్మ లేక జన్మలు ఉన్నాయా? ఈ లోకంలో మనుషులు వ్రాసిన గ్రంథాలలోనైతే చాలా ఉన్నాయి. గాబట్టే నేటి కవులు, రచయితలు ఏడేడు జన్మల బంధం అని పాటలు, కథలు వ్రాస్తున్నారు. అవి విని, చదివిన జనం గుడ్డిగా నమ్ముతున్నారు. బైబిల్ మాత్రం దీనిని ఎక్కడా గుడ్డిగా నమ్మమని చెప్పడం లేదు. మీరు

వింటున్నది జాగ్రత్తగా విని, పరిశోధించండీ అని చెప్పింది. అందుకే అది ఈ లోకంలో వ్రాయబడిన గ్రంథాలన్నటికన్నా మేటి గ్రంథం అనగా పరిశుద్ధ గ్రంథం అయింది.

అదే బైబిల్‌లో దేవుడు అంటున్నాడు మనుష్యులు (ఒక్కసారే పుడతారు గాబట్టి) ఒక్కసారే మరణించాలి (హెబ్రీ 9:27) అనేకులైన అన్యసోదరులు విశ్వసించినట్లు తప్పు చేసినవాడు వచ్చే జన్మలో పంది, పాము, కుక్క.. అలా జంతువులై పుడతారు అనడం మరీ హాస్యాస్పదం. ఇది సత్యవేదమైన బైబిల్, సకల శాస్త్రాలను తలదన్నే బైబిల్‌లో మాత్రం, ఎక్కడా లేదు. ఏదైనా చెడు జరగగానే ఏ జన్మలో చేసిన పాపమో ఈ జన్మలో ఇలా వెంటాడుతుంది అంటూ ఉంటారు. నిజంగా జన్మలు అనేవి ఉంటే ఏ జన్మలో చేసిన పాపం ఆ జన్మలోనే నివృత్తి చేసుకొనే అవకాశం ఇవ్వాలి లేదా దానికి పూర్తిగా శిక్ష విధించాక నైనా మరో జన్మ ఇవ్వాలి లేకుంటే ఆ జన్మలో పని పూర్తిగాకుండా మళ్ళీ జన్మలనిస్తున్న దేవుడిదే తప్పు. అలాంటి దేవున్ని మనం అస్సలు నమ్మకూడదు. ఇంకా మన గత జన్మ జ్ఞాపకం మనకు తెలియదు. మరోజన్మలో ఏమవుతామో అసలే తెలియదు. కాని వచ్చే జన్మలో మీ కడుపులో నేను పుడతాననో, నిన్నే పెళ్ళాడతాననో ఖచ్చితంగా తమకు తెలిసినట్లుగా వాగ్ధానాలు చేస్తారు. వీరైతే సత్యం తెలియక మోసపోతున్నారు. అప్పుడు ఈ జన్మలు పనికిమాలినవి అయి వీటిని ఇచ్చిన దేవుడు కూడా పనికిమాలినవాడు అవుతాడు. దేవుడు పనికిమాలినవాడు కాడు గాని, జన్మ జన్మలున్నాయని చెప్పేవాడే పనికిమాలినివాడు. ఒక జన్మనే సార్థకం చేసుకోలేనివాడికి ఎన్ని జన్మలిచ్చినా వేస్ట్ (దండగ) కదా!

అసలు మనిషిలో ఉన్నది దేవుని ఆత్మ. ఇది జ్ఞానం, ఆలోచన వివేచన కలిగినది, అయితే జంతువులలో ఉన్న ఆత్మ కేవలం సేవకులైన ఆత్మ మాత్రమే అంటే మనం చెబితేనే విని చెప్పిన పని చేసే ఆత్మే గాని స్వంతగా ఆలోచించే ఆత్మకాదు. వాటి ఆత్మ శరీరంతో పాటు నశించిపోతుంది. కాని మన ఆత్మ శరీరాన్ని విడిచిపెడితే చాలా శక్తి వంతమైనది. గనుక మరోజంతువు శరీరం దానిని భరించలేదు. అంటే తమ తమ ఊహ శక్తితో జన్మలున్నాయి అని జన్మ పాపాన్ని అంటగట్టి గ్రంధాలు వ్రాసిన గ్రంధకర్తలైనా గాని, వాటిని నమ్మి గుడ్డిగా బోధిస్తున్న బోధకులైనా పాపులై ఉండాలి. లేక పుట్టుకతో మనిషిని పాపిని చేసి, ఆ మనిషికి మూలం, అతని స్వరూపం,(ఆదికాండము 1:26:27) అయినా దేవుడైనా పాపి అయి ఉండాలి. దేవుడు పాపి అయ్యే అవకాశం ఎట్టి పరిస్థితిలో లేదు కనుక తప్పుడు సంగతులతో మనుషులను నమ్మించినవారే నిజమైన పాపులు.

ఒకసారి ఆలోచించండి తనుమాత్రం ఒక మనిషికి పుట్టాడని తెలిసి కూడా కోతి నుండి లేక కోతికే పుట్టానని చార్లెస్ డార్విన్ దుర్మార్గుడు ఎంతోమందిని నమ్మించాడు, ఇప్పటికి ఎంతోమందిని నమ్మించి మోసం చేస్తున్నారు  అతని శిష్యులు.

పోతే మనిషి పుట్టుకతోనే పాపి అని బైబిల్‌లో ఎక్కడైనా, ఎప్పుడైనా? వుందేమోనని పరిశీలిద్దాం. దేవునికి అనేక మంది పిల్లలు కావాలని, వారంతా అతనికి అప్పటికే పుట్టియున్న క్రీస్తు ద్వారానే తన యొద్దకు రావాలని జగత్తు పునాది వేయబడక మునుపు తన చిత్తప్రకారమైన దయా సంకల్పం చొప్పున నిర్ణయించుకొన్నాడు (ఎఫెసీ 1:4-6), అందుకే ఈ సృష్టిని చేసి, ఆ పంచభూతాల నుండే తన కుమారునికి కవచంగా దేహాన్ని తయారు చేసి, ఆ మట్టిబొమ్మ నాసికారంధ్రముల గుండా తనలోని లేదా తనై ఉన్న ఆత్మను పంపి మొట్టమొదటి జీవాత్మను (మానవున్ని) కన్నాడు. ఆ మానవునిలో నుండే స్త్రీని పుట్టించి వారిద్దరికి పెళ్ళి చేసి వారు అడక్కుండానే వారిని ఆశీర్వదించి ఆజ్ఞాపించాడు ఆయన కోసం మనలను పిల్లలను కనమని, “మీరు ఫలించి అభివృద్ధి పొంది, విస్తరించి భూమిని నిండించి దానిని లోబరచుకొనుడి (ఆదికాండము 1:28, 9:1) అంటే స్వంత భార్య భర్తలు శారీరకంగా కలుసుకొని సృష్టికార్యన్ని జరగించి పిల్లలను కనడం పవిత్రమైన కార్యమే తప్ప పాపము కాదు. ఈ  ఆజ్ఞ ఆశీర్వాదం మానవుడు పాపం చేయకముందు ఇచ్చాడు. పాపం చేసిన తర్వాత కూడా ఆశీర్వదించి ఆజ్ఞగా ఇచ్చాడు అని కూడా ఆలోచించండి.

కాని నేడు చాలామంది భార్యభర్తలు న్యాయంగా కల్సుకోవడమే పాపం అని నమ్మి ఆ పవిత్ర కార్యక్రమాన్ని కలుగజేసిన వానినే అవమానించుచున్నారు. 1 కొరింధీ 7:2,3 ప్రకారం ప్రతివానికి స్వంత భార్య లేక భర్త ఉండాలని భార్య, భర్తలు వారి వారి ధర్మాలను తప్పక నెరవేర్చవలెను అన్నాడని మరచిపోయారు. కొన్ని లక్షలు ఖర్చుచేసి, అట్టహాసంగా బంధుమిత్రులు, దైవసేవకుల సమక్షంలో ప్రార్థనలో వాక్య పరిచర్యతో చేసుకొన్న పరిశుద్ధమైన పెళ్ళి పాపం చేయడానికా? అందుకే దేవుడు అంటున్నాడు మన వివాహం అన్ని విషయాలలో ముందుగా ఆయనకు ఘనమైనదిగానూ, మన పాన్పు నిష్కల్మశమైనదిగాను ఉండవలెను. (హెబ్రీ 13:4) అన్ని విషయాలలో అంటే మన జీవితంలో జరిగే అన్ని విషయాల కంటే అనగా పుట్టుక, పెరుగుట, ఉద్యోగం, మారు మనస్సు, బాప్తీస్మం, రక్షణ, చావు.... ఇలా అన్నింటికన్నా గొప్పది అన్నమాట. ఎందుకంటే ఆయన సంకల్పం చిత్తం గొప్పది అయితే మనుషుల మత

సిద్ధాంతం ప్రకారం భార్యభర్తలు కల్సుకోవటం పాపం. అయితే ఆయన పిల్లలమైన మన యొక్క పుట్టుకకు ముఖ్యంగా మూలమైనది పెళ్ళి గదా. దానిని మాత్రం పరిశుద్ధ వివాహమహోత్సవం అని అంటున్నారు చూడండి ఇదే సాతాను తంత్రం.

మన తల్లో, తండ్రో వ్యభిచారం చేసినా, ఒక పురుషుడు–స్త్రీ వ్యభిచారం చేసినా వీరిద్వారా కూడా వచ్చే సంతానం మాత్రం పాపులు కారు. ఎందుకంటే గర్భఫలం యెహోవా (దేవుడు) ఇచ్చే బహుమానం (కీర్తన 127:3) వ్యభిచారులైన దావీదు బత్షెబాలకు పుట్టిన సాలోమోను మహాజ్ఞాని అయ్యాడు. అతనికి దేవుడు జ్ఞానం, ఆశీర్వాదం ఇచ్చాడు. దేవుడి నుంచి మంచిదే బహుమానంగా వస్తుంది గాని చెడ్డది రాదు. సృష్టిని సృష్టించాక ప్రతిరోజు అది మంచిదే అని అన్నాడు కాని దేనిని కూడా చెడ్డది అని అనలేదు. మనం పుట్టిన తర్వాతనే వాతారణంలోని మార్పులకు, మనిషి క్రియలను బట్టి ప్రకృతి చెడిపోయింది. ఎలాగంటే లోకంలో పుట్టే ప్రతి మనిషిని కంటున్నది దేవుడే (ఎఫెస్సీ 4:6) ఆయన అమ్మకడుపులో కట్టకపోతే మానవ శరీరాన్ని (ఇల్లును) కట్టువాడి ప్రయాసం వ్యర్థమే (కీర్తన 127:1). మానవ దేహమే దేవుడు కట్టిన ఇల్లు కదా.

మానవ దేహం దేవుని నిలయం, ఆలయం, ఇల్లు. ఆయనే తన స్వహస్తములతో దానిని నిర్మించుకున్నాడు. అయితే ఈ శరీరం మనం కొంతకాలం ఈ భూలోకంలో ఉండే ఇల్లు మాత్రమే లేక మనం ధరించుకున్న, Temprary Tent అనగా తొడుగు మాత్రమే. ఈ తొడుగులో ప్రవేశిస్తున్న దేవుని ఆత్మస్వరూపి, సర్వోన్నతమైన దేవుని పరిశుద్ధమైన గుణగుణాలతోనే ప్రవేశిస్తుంది లేదా మానవుడిగా అవతరిస్తుంది. అంటే మానవుని పుట్టుక గొప్పది. పవిత్రమైనది గాబట్టే పుట్టుకతో మానవుడు కూడా పరిశుద్ధుడు అనగా దేవుడే. (కీర్తన 82:6, యెహాను 10:34, యోబు 38:21) మరియు దేవుడే ఒకచోట పాపం చేయనివారు గూడా ఉన్నారు అంటున్నాడు. అనగా వీరెవరో ఒకసారి ఆలోచిద్దాం. జాగ్రత్తగా మీ చేతుల్లో ఉన్న బైబిల్ చూసుకోండి. (అర్థం గాకుంటే నేను వ్రాసిన "మనిషి జన్మ ఎందుకు? మానవుడు కారణ జన్ముడా" అనే పుస్తకం చదవండి)

"అయినను ఆదాము చేసిన అతిక్రమము బోలి పాపము చేయని వారి మీద కూడా ఆదాము మొదలుకొని మోషే వరకు మరణమేలెను." (రోమా 5:14) మట్టి శరీరంతో ఈ లోకంలో జన్మించినా పాపం చేయనివారు కూడా ఉన్నారు. అయినా వారు కూడా చస్తారు. అంటే అది శరీరానికున్న పాపం. ఆదాము యొక్క దేహాన్ని

మన్నైపోతుంది అన్నాడు కాబట్టి మనుషులందరి శరీరం కూడా మన్ను అవ్వాలి. అయితే అందరు పాపం చేస్తారు. అని ఒకచోట, వ్రాయించి కూడా పాపం చేయనివారు కూడా ఉన్నారు అని ఇంకోచోట వ్రాయించాడు అంటే ఇది కూడా సత్యమే మరియు ప్రత్యేకమైనది. ఒకసారి యేసుప్రభు బోధలోకి వెళదాం. ఆయన ఎప్పుడు కూడా ఒకే విధంగా ఒకే నాలుకతో మాట్లాడుతాడు. అవి మన ఆలోచనలకు భిన్నముగా కన్పించినా ఆయన ఆలోచనలోనికి వెళ్ళినప్పుడే అంతా సవ్యంగా ఉంటుందని గ్రహించి చదవాలి.

యేసు చిన్న పిల్లలను ఆటంకపరచక నా యొద్దకు రానియ్యండి, పరలోక రాజ్యం ఇలాంటి వారిదేనని చెప్పి వారిని ఆశీర్వదించెను. (మత్తయి 19:13,14, మార్కు 10:13-16, లూకా 18:15-17) అంటే లోకజ్ఞానం (పాపమంటే) తెలియని చిన్న పిల్లలు చనిపోతే సరాసరి పరలోకానికి వారసులన్నమాట. ఎందుకంటే వారు పుట్టుకతో పరిశుద్ధులు, అంతవరకు పాపం చేయనివారు గాబట్టి అందుకే వారికి బాప్తిస్మం కూడా అవసరం లేదు, చనిపోగానే సరాసరి పరదైసుకెళ్ళి ఆ తర్వాత పరలోకం పోతారు. మనం తల్లికడుపులో పుట్టి పిండముగా ఉన్నపుడే మన ఉనికి ప్రారంభం అవుతుంది (కీర్తన 139:13-16) గనుక పిండముగా ఉన్నపుడే నేల రాలిపోతే కూడా జన్మపాపం అంటుకుంటుంది గదా. ఇదెంత అన్యాయం తల్లి కడుపులోంచి డెలివరి అయితేనే పుట్టుక కాదు అమ్మకడుపులో పుడుతాం (యెషయా 49:15) అయితే పెద్దయ్యాక ఈలోక మాయకు లోబడిపోతారు కాబట్టే పాపం చేసి పాపులవుతారు (రోమా 3:23) కావున బాప్తీస్మము తీసుకోవాలి. చిన్నపుడు వారికి దేవుడు, దయ్యం, పాపం-పుణ్యం ఏమి తెలియవు కదా! అందుకే చిన్న పిల్లలు దేవుడులాంటి వారు అని అంటాము. అది బైబిల్ ప్రకారంగా సత్యమే సుమా.

"ఆయన (యేసు) శిష్యులు - బోధకుడా వీడు గుడ్డివాడై పుట్టుటకు ఎవడు పాపం చేసెను? వీడా? వీన్ని కన్నవారా? అని ఆయనను అడగగా! యేసు- వీడైనను వీడి కన్నవారైనను పాపము చేయలేదు గాని దేవుని క్రియలు వీనియందు ప్రత్యక్షపరచుటకే గుడ్డివాడుగా పుట్టెను.(యోహాను 9:3) "దేవుడు నరులను యథార్థవంతులుగా పుట్టించెను గాని వారు వివిధమైన తంత్రములు కల్పించుకొని ఉన్నారు"(ప్రసంగి 7:29)

ఇంతెందుకు యేసుక్రీస్తు శరీరధారిగా ఈ లోకంలో పుట్టినప్పుడు నరుడే గదా! పాపము చేసే స్వభావమున్న శరీరాన్ని ధరించుకొన్నవాడైననూ పాపము చేయని వాడు. అలాగే ఆదాము, హవ్వలు.... పుట్టుకతో పాపులు కారే. ఆదికాండము 1:26,27 ఈ

రితిగా ఆలోచిస్తే నాటి నుండి నేటి వరకు అవతరిస్తున్న మనుషులంతా ఈ కోవలోని వారే. పాపము స్వభావం, రోగాలు శరీరానికి తల్లిదండ్రుల నుండి వచ్చేస్తాయి. కాని మనం అంతా ఆత్మలం. పవిత్రమైన దేవుని యొక్క భాగాలము (కీర్తన 16:5, 119:57, విలాప.కా. 3:24, యోబు 27:3,33:4) పరిశుద్దులుగా, పవిత్రులుగా ఈ లోకంలో ప్రవేశిస్తున్న మనం శరీరం/లోకం ఆకర్షణలో పడి సాతాను చేత మోసగింపబడి పాపులుగా మారినపుడు తిరిగి క్రీస్తు రక్తంలో కడుగుకొని పరిశుద్ధులుగా కమ్మంటున్నాడు. ఒకవేళ దేవుడే మనలను పుట్టుకతోనే పాపులుగా పుట్టిస్తే మనమెందుకు మారాలి. మనల్ని పుట్టించమని మనం అడిగామా? ప్రార్థించామా? మన తల్లి తండ్రి ప్రార్థించినా పుట్టలేదు తెలుసా? మన తల్లిదండ్రులకు కూడా మనం దానం కాదు, బహుమానం గదా! మనకెందుకీ శిక్ష, పాపులుగా పుట్టించిన వానికి, మరియు మన తలరాత వ్రాసి మన ఖర్మఅని చెప్పి మనచేత పాపం చేయించిన వానికే శిక్ష పడాలి.

అందుకే దేవుడు తన వాక్యంలో మీరు మారు మనస్సు పొందండి అన్నాడే గాని మీకు మారు మనస్సు కలుగును గాక అని ఎప్పుడూ అనలేదు. మొదట మంచివారు గానే నా భాగంగా పుట్టిన మీరు లోకాశలతో మారిపోయారు. కాబట్టి తిరిగి నాలాంటి వారుగా మారమంటున్నాడు. అసలైన బంగారం తన సహజత్వాన్ని కోల్పోతున్నప్పుడు అనగా పైన మాలిన్యం పొరగా ఏర్పడగానే కంసాలి అతను దానిమీద ఏసిడ్‌తోనో, వేరే పదార్థంతోనో కడుగగా అది తన పూర్వస్థితి లోనికి వచ్చి తళతళ మెరుస్తునది. లేకుంటే ఇత్తడి ఏనాడైనా, ఎంతకడిగినా పుత్తడి (బంగారం) కాగలదా! పుట్టుకతోనే వంకరగా వచ్చే కుక్క తోక ఏనాడైనా చక్కగా అవుతుందా ఒరిజినాలిటిలో బాగున్నపుడే తిరిగి కడిగితే అసలు రంగు వస్తుంది (1పేతురు 1:14-19) ఇది అన్ని జంతువులకు, చెట్లకు, పూవులకు వర్తిస్తుంది. ఒకవేళ దేవుడే మనల్ని పుట్టుకతోనే పాపులుగా పుట్టిస్తే దానిని మనం కడుక్కోగలమా? ఆయనే మనం అడగకుండానే కడిగేయాలి. లేదంటే బైబిల్ ఈ లోకంలోని అన్ని పుస్తకాల్లాగే ఇదొక పుక్కిటి పురాణం లేదా కల్పిత కథల పుస్తకమవుతుందే తప్ప, శాస్త్రాతీత, మతాతీత, మహా గ్రంథరాజం కాజాలదు. ఇంకా ఎన్నో ఉదాహరణలు ఇవ్వవచ్చు. బైబిల్ ఇంత చక్కగా మనిషి గొప్పతనాన్ని బోధిస్తుంటే మరి క్రైస్తవ లోకంలో జన్మపాపం ఉన్నది లేక మనిషి పుట్టుకతో పాపి అని ఎలా బోధింపబడ్డారో బైబిల్ లోని ఆ వాక్యాన్ని జాగ్రత్తగా పరిశోధిద్దాం.

## " నేను పాపములో పుట్టిన వాడను, పాపములోనే నా తల్లి నన్ను గర్భమును ధరించెను" (కీర్తన 51:5)

ఈ కీర్తనను రాజైన దావీదు మోహంతో బత్షెబతో కలిసి వ్యభిచారం (పాపం) చేసినపుడు ప్రవక్తయైన నాతాను హెచ్చరించగా వ్రాసినదని ముందుగా గుర్తించాలి. పాపం చేసిన ఏ వ్యక్తి అయినా దాన్ని గూర్చి క్షమాపణ కోరేటప్పుడు గూడా సాధ్యమైనంత వరకు తన్నుతాను సమర్థించుకో చూస్తాడు. అలాగే దావీదు గారు కూడా దేవునికి మొరపెడుతూ ఏంచేయాలి తండ్రీ పరిస్థితుల ప్రభావం వలననే తప్పుచేసాను. ఈ లోకం అంతా పాపంలో నిండిపోయి ఉంది. నేను పుట్టినప్పుడు గూడా పరిస్థితులు అలాంటివే అని వ్రాసాడు. దేవుడు తన నూతన నిబంధనలో మనకు తన వాక్యాన్ని ఎలా చదవాలో చెప్పాడు. దేవుని యెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కర లేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను లేక విభజించువానిగాను నిన్ను నీవు దేవునికి కనపరచుకొనుటకు జాగ్రత్తపడుము.(2తిమోతి 2:15) ఈ వాక్యం చేసిన హెచ్చరిక బట్టి పై కీర్తన భాగాన్ని జాగ్రత్తగా విభజించి చదువుదాం. దావీదు గారు పాపంతో పుట్టినవాడను అని అన్నాడా? పాపంలో పుట్టినవాడను అని అన్నాడా? సైతాను ఎంత తెలివిగా మన మనోనేత్రములకు గుడ్డితనాన్ని కలుగజేసి మనిషి పాపంతో పుడుతున్నాడు గనుక జన్మపాపివనో, పుట్టుకతో పాపివి అని ఎలా బోధచేయించిందో గమనించారా? ఇందుకు ఒక చక్కని ఉదాహరణ చూద్దాం.

ఇది నిత్యజీవితంలో అందరూ మాట్లాడుకొనే మాటలే. కాని ఎప్పుడు మనం వాటిని అంత జాగ్రత్తగా గమనించ లేదు. ఒక వ్యక్తి తన జన్మను గూర్చి ప్రస్తావిస్తూ నేను అమెరికాలో పుట్టాను అంటాడు. అంటే అతన్ని అమెరికా దేశం కన్నదా? దీని అర్థం అతడు అమెరికాలో పుట్టడా? లేక వాళ్ళ నాన్న అమ్మ అమెరికాలో ఉన్నప్పుడు అతనిని కన్నారా? ఆలోచించండి వాళ్ళమ్మ ఆమెరికాలో ఉన్నప్పుడు గర్భవతియై అతనికి జన్మనిచ్చింది అనే గదా అర్థం. అలాగే తమ జన్మదినం లేదా వయస్సు చెప్పమంటే ఆ కాలంలో జరిగిన ఏవో యుద్ధ సందర్భాలు, వరదలు, భూకంపాల సమయాలు పండుగలు సందర్భాలు కూడా చెబుతుంటారు. ఇప్పుడు దావీదు అన్నదానిని ఈ కోణంలోనే విశ్లేషిద్దాం. ఎందుకంటే "**లో**" కు "**తో**" కు చాలా తేడా ఉంది. ఈ తేడా తెలియక భయంకరమైన తప్పుడు విశ్వాసం లోనికి వెళ్ళారు చాలా మంది.

"ఏలయనగా ధర్మశాస్త్రము వచ్చినదనుక పాపము లోకంలో ఉండెను గాని ధర్మశాస్త్రము లేనప్పుడు పాపము ఆరోపింపబడదు" (రోమా 5:13) ఆదాము మొదలుకొని మోషే వరకు కూడా లోకంలో పాపం ఉన్నా ధర్మశాస్త్రాము వచ్చే వరకు అది మృతమైనదిగా ఉంది. ఆ అజ్ఞాన కాలాన్ని దేవుడు చూసిచూడనట్లు ఊరుకొన్నాడు. (అపో.కా. 17:29) ఎప్పుడైతే మోషే ద్వారా ఇశ్రాయేలీయులకు ధర్మశాస్త్రాన్ని ఇచ్చాడో అప్పటి నుండి పాపం పవర్ లోనికి వచ్చింది.(రోమా 7:6-11) దావీదు గారు ఇశ్రాయేలీయుడే గనుక ఆయన వాళ్ళమ్మ గర్భములో పడేటప్పటికి లోకంలో పాపం ఉన్నది. ఆ పాప కాలంలోనే నేను పుట్టాను. అందుకే అది (పాపం) నన్ను లోబర్చుకొన్నది కాబట్టి పాపము చేసాను గనుక నన్ను కడుగుము దేవా అని కీర్తించాడు, ప్రార్థించాడే కాని మా అమ్మ పాపం చేసింది కాబట్టి నేను పాపముతోనే పుట్టాను అని చెప్పలేదు. నేటికీ ఈ పాపలోకంలోనే మన తల్లులు గర్భం ధరిస్తున్నారు. అంతేకాని పాపం చేసికాదు. దేవుని ఆజ్ఞ ఆశీర్వాదంతో సౌభాగ్యవతి కావడానికి గర్భవతి అవుతుంది. అయితే పాపానికున్న పవర్‌ను క్రీస్తు శిలువలో తీసేసాడు. అస్థిరులు, ఆజ్ఞానులు, విద్యాహీనులు అయిన సాతాను అనుకూల బోధకులు వాక్యాన్ని వక్రంగా తిప్పి మానవుల లేక దేవుని కుమారుల పుట్టుక కోసమే దేవుడు ఆడ, మగ కలయికను ఆజ్ఞాపించి, ఆశీర్వదించాడని మరచిపోయి ఈ భయంకరమైన తప్పుడు బోధ చేశారు. ఇప్పటికీ చేస్తున్నారు. ఈనాటి క్రైస్తవులు ఎలాంటి స్థితికెళ్ళారంటే నీవు పాపివి అని బోధిస్తే ఆనందంగా స్వీకరిస్తారే గాని నీవు దేవుని కుమారుడవు, దేవుని స్వరూపానివి, ఒకప్పుడు దేవుడవు ఈ లోకానికొచ్చి పాపం చేసి నీవు దేవత్వాన్ని కోల్పోయావు. తిరిగి నీ దేవత్వాన్ని నీవే పొందాలి. అంటే ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోలేనంత భయంకరమైన స్థితిలోనికి చేరుకున్నారు. ఫ్రీగా వస్తే ఫినాయిల్ అయినా తాగేస్థితిలో ఉన్నారుగాని కష్టపడి తమ మనస్సు మార్చుకోరు. ఇదే సాతాను తంత్రము.

ఇక్కడ ఒకవేళ దావీదు గారు నేను జన్మతో లేదా పుట్టుకతో పాపిని అన్నాడనుకొందాం. అప్పుడు దాని క్రింది వచనంలో ఆయనే నా పాపాన్ని హిస్సోపుతో కడుగుము. నీవే నన్ను బాగా చేయుము అంటున్నాడు. పాపంతో పుట్టించిన వాడే దానిని తీసివేయాలి గాని మనల్ని తీసేసుకోమనగూడదు. బంగారం ముడి సరుకుగా దొరికినప్పుడు దానికి పుటం వేసి అసలైన దానిగా చేయవలసిన బాధ్యత గూడా దానిని కనుగొన్న మనిషిదే బాధ్యత గదా. కాబట్టి పుట్టుకతో పాపిగా పుట్టించిన వాడే దానిని

తీసివేయాలి గాని మనల్ని తీసేసుకోమనగూడదు. అంటే మన తప్పు కాదు కాబట్టి మనం ఎందుకు మారాలి. ఆయనే మనల్ని మార్చాలి. అదే దావీదు కూడా కీర్తించాడు. దావీదు పాత నిబంధనలో ఉన్నాడు మనం నూతన నిబంధనలో ఉన్నాం అని కూడా ఆలోచించాలి. అప్పుడే దేవుని సంకల్పం అర్థమవుతుంది.

దేవుడు మిమల్ని (మనుషుల్ని) మారుస్తాను అని క్రీస్తు బోధలో ఎన్నడూ అనలేదు. ఎక్కడైనా మీకు మారు మనస్సు కలుగు గాక అని కూడా అనలేదు. ఎన్నో వాగ్దానాలు, ఆశీర్వాదములు అడగకుండానే ఇచ్చిన కృపగల దేవుడు మీ పాపం పోవును గాక, నీకు మారు మనస్సు కలుగును గాక అని మాత్రం ఎవ్వరితో అనలేదు. కష్టపడినవాడికే జీతం మరియు లాభం (ప్రకటన 22:12) గనుక దానిని మనం తీసేసుకోవడానికి లేదా మారడానికి క్రీస్తును పంపి ఇంత బోధ చేసి మనం చేసిన పాపాన్ని క్రీస్తు రక్తంలో మనల్నే కడుక్కోమన్నాడు అని ఆలోచిస్తే ఎక్కడా దేవుడు తప్పుచేయలేదు అని అర్థం చేసుకోవాలి, ఆలోచించాలి.

అయితే మరికొందరు యోహాను సువార్తలో యోహాను గారి సాక్ష్యంలో (యోహాను 1:32-34) **నీళ్ళలో**, పరిశుద్ధాత్మలో బాప్తీస్మమిచ్చుటను గూర్చి చెప్పినప్పుడు ఫుట్‌నోట్‌లో నీళ్ళలో, పరిశుద్ధాత్మతో అని ఉంది గదా. అందుకే ఇక్కడ పాపములో అన్నా పాముతో అన్నట్లే గదా అని మూర్ఖంగా వాదించుచుకున్నారు. బైబిల్‌లో ఫుట్‌నోట్‌లో ఇచ్చినవన్ని అన్ని సమయాలలో కరెక్టు కాదు. అలాగే ఇక్కడ కీర్తనలో ఎందుకియ్యలేదు అని ఆలోచించండి. ఫుట్‌నోట్‌లో "లో" అనే దానికి మారుగా "తో" అనేది ఉంది. గనుకనే బాప్తీస్మంలో విబేధాలొచ్చి ముంచడం బాప్తీస్మం మారిపోయి చిలకరింపు అనే భయంకరమైన సిద్ధాంతం పుట్టుకొచ్చి కొంపముంచింది గదా! బాప్తీస్మం ఇచ్చేవాడు, తీసుకొనేవాడు ఇద్దరు నీళ్ళలోనికి దిగి తీసుకొనేవాడు నీళ్ళలో పాతిపెట్టబడి తిరిగి లేపబడాలి. (అపో.కా. 8:36-38, కొలస్సీ 2:12) దీనిని బట్టి ఫుట్‌నోట్‌లో ఉన్నది సరైనది కాదు నీళ్లలో అనేదే సరైనది. నీళ్ళతో అంటే కొన్ని నీళ్ళు తీసుకొని తలమీద చల్లి బాప్తిస్మం అయిందంటారు. కాబట్టి యోహాను సువార్తలో నీళ్ళలో అనేదే సరియైనది. కాని ఫుట్‌నోట్‌లో ఇచ్చిన'తో' ఆధారం చేసుకుంటే బైబిల్‌లో ఇవ్వబడిన మిగతా వాక్యాలు తప్పు అవుతాయని గ్రహించాలి.

మరియు యేసు తన శిష్యులకు పరిశుద్ధాత్మతోనే కాక పరిశుద్ధాత్మలోనే బాప్తీస్మం ఇచ్చాడు. పెంతకొస్తు పండుగనాడు మేడ గదిలో 12 మంది (120 కాదు) ఉండగా

ఇల్లంతా పరిశుద్ధాత్మతో నిండగా, అందులో శిష్యులు నిండా మునిగారు (అపో.కా. 2:1-4) అయితే మనందరికి మాత్రం నీళ్ళలో పాతిపెట్టి లేదా సమాధి చేసి బాప్తిస్మమియ్యమన్నాడు. అందులో (నీటిలో) మునిగి లేచినప్పుడు పరిశుద్ధాత్మను వరంగా ఇస్తాడు (అపో.కా. 2:38,39) కావున సందర్భమును గమనించాలి గాని ఫుట్‌నోట్‌లో అదీ తప్పుగా ఉన్నది తీసుకొచ్చి జన్మపాపముందనే భయంకరమైన సిద్ధాంతాన్ని పుట్టించడం పరిశుద్ధాత్మతో వ్రాయబడిన బైబిల్‌ను వ్యతిరేకించడం అనగా పరిశుద్ధాత్మకు వ్యతిరేకంగా మాట్లాడడమవుతుంది. దీనికి ఏ యుగంలోనూ పాప క్షమాపణ లేదు. జన్మపాపం అనే పదం బైబిల్‌లో ఎక్కడా చెప్పబడలేదు. ప్రవక్తలు, అపోస్తలులు కూడా ప్రవచించలేదు, వ్రాయలేదు. దేవుని వాక్యానికి మనిషి కల్పించి, కలుపుతు చెరుపుతున్న పదమే ఈ జన్మపాపం. క్రైస్తవులు ఈ మాటలు చెప్పటాన్ని ఆధారం చేసుకొని ముస్లిం సోదరులతో పాటు నాస్తికులు, హేతువాదులు బైబిల్ గ్రంథమే తప్పు అని ప్రచారం చేస్తున్నారు.

చరిత్ర ప్రకారంగా క్రీ.శ. 160-220 మధ్యన టెర్టూలియన్ అనే పోప్ ఈ సిద్ధాంతాన్ని ప్రచారంలోనికి తెచ్చాడు. వాడికి తోడుగా సిప్రియన్ అనే మతనాయకుడు మనిషి పుట్టుకతో పాపి గనుక చిన్న పిల్లలకు కూడా బాప్తిస్మం అవసరం అని పుట్టిన 8 రోజులకే బాప్తిస్మం ఇవ్వడం ప్రారంభించాడు. అదే రోమన్ కాథలిక్ వారు చిన్నప్పుడే ఇచ్చే జ్ఞానస్నానం కార్యక్రమం అని జ్ఞాపకం చేసుకోండి. ఇది మనుష్యుడు కల్పించిన సిద్దాంతం తప్ప దేవుడికి సంబంధం లేదు. నేను జన్మతో పాపిని అని ఎవరైనా అనుకుంటే బోధిస్తే అది వారి నమ్మకం మాత్రమే. బైబిల్‌కు, దేవునికి సంబంధం లేదు. పైగా వాక్య వ్యతిరేకమయి మరణకరమైన పాపమై తీరుతుంది.

ఇంకా మానవుడు పుట్టుకతో పాపి అని ఎవ్వరైనా వాదిస్తే మొదటి మానవుడు ఆదాము, అతనిలో నుండి వచ్చిన హవ్వ, ప్రవచ సారంగా పుట్టిన మానవుడైన బాప్తిస్మమిచ్చు యోహాను గూడా జన్మపాపి అవ్వాలి (లూక 1:13-17), ధర్మశాస్త్ర కాలంలోనే పుట్టి ఇశ్రాయేలీయురాలైన కన్య మరియమ్మ కూడా పుట్టుకతో పాపి అయితే ఆమె కడుపున పడి ఆమె రక్తమాంసాలతో పుట్టిన యూదా గోత్ర సింహం అయిన యేసు క్రీస్తు అనే నరుడు (1తిమోతి 2:5) గూడా పుట్టుకతో పాపి అవ్వాలి. ఒకవేళ ధర్మశాస్త్ర ప్రకారం ఎవడు నీతిమంతుడు కాలేడు అని పరిశుద్ధాత్మ బోధిస్తుంది. (గలతీ 2:16-21), కానీ యేసుక్రీస్తు పుట్టుకతో పాపికాడు గదా, పరిశుద్ధుడు, లోకంలో పాపమున్నప్పుడే పుట్టిన యేసయ్య ఆదాము చేసిన అతిక్రమమును పోలి పాప శరీరాకారముతో (రోమా 8:4)

వచ్చి ధర్మశాస్త్ర ప్రకారం శాపగ్రస్తుడై తన శరీరంతో పాపానికి శిక్ష విధించి, శిలువలో పాపాన్ని – మరణాన్ని జయించి మనలను, పాపము నుండి విడుదల చేశాడు గదా. ఇప్పుడు ఆదాము చేసిన పాపము మృతము గదా! ఇది అందుకే తండ్రుల దోషానికి పిల్లలను శిక్షంచేకాలం కూడా కాదు గదా!

అయినా నా తండ్రి నా తల్లి పాపం చేస్తే నేనెందుకు పాపిగా పుడతాను. ఇదెక్కడి న్యాయం. ఒకవేళ నా తల్లిదండ్రులు పరిశుద్ధులైతే నేను మారు మనస్సు పొందకపోయినా వారి పుణ్యం లేదా పరిశుద్ధత నాకు వర్తిస్తుందా? మా నాన్న గారు బాప్తిస్మం తీసుకుంటే నేను తీసుకోవాల్సిన అవసరం లేదా? ఎవరి పాపం వారిదే కదా! నా తల్లి, తండ్రి (ద్వితి 24:16, యెహెజ్కేలు 18:4,20, యిర్మీయా 31:29, 30) వ్యభిచారంచేసినా ఆ సమయంలో పిండంగా మారిన నేను మాత్రం పాపరహితున్నే ఎందుకంటే నేను దేవుని బహుమానాన్ని దేవుని స్వరూపాన్ని ఇందులో నా తప్పు లేదు కదా! అలాగుననే దేవుడు తప్పు చేయడు. తప్పు చెప్పడు గదా! పోని సర్వసత్యంలోని అపోస్తులులు తామైనా జన్మపాపం గూర్చి చెప్పారా? వాళ్ళు మేం పాపంచేసిన (1యోహాను1:10) పాపులం అని మాత్రమే అన్నారు. ప్రధాన పాపిని అని చెప్పుకున్న పౌలుగారు కూడా పాపం చేసి పాపినయ్యాను (రోమా 7:18–24) అన్నాడే గాని పుట్టుకతో పాపిని అనలేదే? మనలను రక్షించే క్రీస్తు, అపోస్తులుల బోధగాక ఈ కాలంలో పనికిరాని పాత బోధను అదీ తప్పుడుగా ఎందుకు బోధిస్తున్నారో అర్థం కావటం లేదు నేటి ఈ మాయ బోధకులు.

పుట్టుకతో పాపులం అని బోధిస్తూ, ప్రార్థిస్తున్న వీరే తమ సాక్ష్యాలలో పుట్టుకతో క్రైస్తవులం (పరిశుద్ధులం) అని ప్రకటిస్తూ రెండు విధాలుగా (నాలుకతో) మాట్లాడుచున్నారు. రెండు నాల్కల ధోరణి సాతానుది. నిజంగా ఆలోచించండి మన దేశంలో కాని ఏ దేశంలోనైనా పుట్టుకతో ఎవరు హిందువు కాదు, ముస్లిం కాదు. క్రైస్తవుడు కూడా కాదు అలాగే ఇంకా ఏ ఇతరుడు కాడు, కేవలం ఒక మానవుడు మాత్రమే. అమాయకుడు, దేవుడు లాంటివాడు, దేవుడే అని కూడా అనవచ్చు ఎందుకంటే అప్పుడే పుట్టిన బిడ్డను దూరంగానో, అడవిలో పెంచితే తన కన్న తల్లిదండ్రులను గూడా గుర్తుపట్టలేడు. ఇంతెందుకు మనం పుట్టాక మన తల్లి మనతో తాను నేనే మీ అమ్మనురా! ఇదిగో ఇతను మీ నాన్నరా అంటేనే మనకు తెలుస్తుంది. లేదా ఇతరులెవరైనా చెప్పాలి. బిడ్డ ఏ వాతావరణంలో పెరిగితే వారివారి విశ్వాసాలలోనికి మారే అవకాశం మాత్రమే ఎక్కువగా ఉంది. క్రీస్తును నమ్మి బాప్తీస్మం తీసుకొని ఆయన శిష్యులైతే క్రైస్తవుడిగా

పిలవడానికి అర్హుడని బైబిల్ చెప్పింది (అపో.కా. 11:26,27) సున్నతి చేసుకుంటేనే యూదుడు మరియు ముస్లిం అవుతాడు. జపమో, జంధ్యమో వేసుకొని వ్రతాలు, పూజలు, ఆచారాలు పాటిస్తేనే హిందువు లేదా పూజారి అవుతాడు ఇది జగమెరిగిన సత్యం. అయితే ఆయాదేశ చట్టాల ప్రకారం పుట్టుకతో వారి తల్లిదండ్రుల కులం, వంశం, గోత్రం మరియు ఆదేశ పౌరసత్వం మాత్రం వస్తుంది. ఇది బైబిల్ కూడా చెప్పింది. పౌలు మనం జన్మము వలన యూదులం..(గలతి 2:15, 2. కొరంథీ 11:22) పుట్టుకతో రోమీయుడును అని వ్రాసాడు.

విశ్వాసం (క్రైస్తవ్యం) వారసత్వం ఎంత మాత్రం కాదు. ఎందుకంటే నా కొడుకు పేరు జేసుదాస్ అని పెడితే పెద్దయ్యాక వాడు తన ఇష్టప్రకారంగా అయ్యప్ప భక్తుడిగా మారవచ్చు. మైక్‌టైసన్ అని పేరు పెడితే తన కోరికల కోసం ముస్లింగా మారిపోనూవచ్చు. లేదా అబ్రహాం టికోవూర్ లాగా దేవుడే లేడనే హేతువాది, నాస్తికుడిగా మారవచ్చు. ఒక స్మగర్లు, ఒక నక్సలైట్ ఒక టెర్రరిస్ట్ ఇలా ఏమైనా అనవచ్చు. మళ్ళీ పరిస్థితిని బట్టి వేరే దాంట్లోకి మారిపోనూవచ్చు. ఒక మనిషి తన శరీరంలో బ్రతికుంటే పెద్దయ్యాక వారి ఇష్టాన్ని, పరిస్థితిని బట్టి ఈ విశ్వాసాలు, మతాలు అనేవి వస్తాయి. పోతాయి. అయితే వారు చనిపోయేటప్పుడు ఏ విశ్వాసంలో ఉంటాడో దానినే దేవుడు పరిగణలోనికి తీసుకుంటాడు. పెరిగి పెద్దయ్యాక నేను పాపిని నాకు రక్షణకావాలి అని పాపక్షమాపణకోసం యేసుక్రీస్తు దేవుని కుమారుడని నమ్మి బాప్తీస్మం పొంది క్రీస్తు అడుగు జాడల్లో నడిచినప్పుడే ఎవరైనా క్రైస్తవులతారు. అంత వరకు బారతీయులం. అదేకులం, అదే మతానికి, సంబంధించినవాడు అవుతాడు ఇది నేడు ప్రతి రాజకీయ నాయకుడు అధికారి తెలసుకోవాలి. పుట్టినప్పుడు కేవలం మానవుడు లేదా దేవుని కుమారుడు మాత్రమే. క్రైస్తవ్యం మతం కాదు, మార్గము (యోహాను 14:6). అని ఎందరునమ్మి ప్రకటిస్తున్నారో యాధార్థముగా ఆలోచించండి.

ఇది అర్థం కాని మన దేశంలో కొందరు నాయకులు, ప్రభుత్వాధికారులు మనిషి పుట్టుకతో విశ్వాసం లేక ఫలానా మతం వాడు అని నిర్ధారిస్తున్నారు. చిన్నవాడికి కూడా బలవంతంగా మతాన్ని అంటగడుతున్నారు. మనదేశ రాజ్యాంగ ప్రకారం మతం మార్చుకోవచ్చు గాని, కులాన్ని గాని మార్చే వీలులేకపోయినా ఒక కలం పోటుతో ప్రభుత్వ అధికారులు వారి కులాన్ని మార్చేస్తున్నారు. తండ్రి పేరుగాని, కుమారుడి పేరుగాని బైబిల్‌లో ఉన్నదైతే చాలు అతడు క్రైస్తవుడేనని చెబుతున్నారు. బైబిల్‌లో ఉన్న

పేర్లు అబ్రహాం, ఇస్సాకులు కల్దీయులని. యాకోబు, యోసేపు, మోషే దావీదు వీళ్ళంతా క్రైస్తవులు కారని ఇశ్రాయేలీయులేలని ఎంతమంది క్రైస్తవులకు ఈ దేశరాజకీయ నాయకులకు, అధికారులకు తెలుసు? ఇంతెందుకు క్రీస్తు కూడా క్రైస్తవుడు కాదు. ఆయన కూడా ఇశ్రాయేలీయుడు లేదా యూదుడు. ఒక వ్యక్తిపై తన విశ్వాసాన్ని దేవుడే బలవంతంగా రుద్దనప్పుడు, వీరికెక్కడిది ఈ అధికారం. అలాగే నేటి సమాజంలో క్రైస్తవులు, ముస్లింలు, హిందువుల శ్మశాన వాటికలు అని బోర్డులు కన్పిస్తుంటాయి. వాటికోసం పోట్లాటలు, హింసలు, అల్లర్లు కూడా జరుగుతున్నాయి. చచ్చిపోయిన శవానికి కూడా మతాలు, కులాలు, విశ్వాసాలు ఉన్నాయా? చిన్నప్పుడు పుట్టిన జీవమున్న మనిషి శరీరానికి ఏమి లేనప్పుడు ఏమిటి మూర్ఖపు పోకడలు, క్రైస్తవ కటుంబంలో పుట్టి, చనిపోయాక మనుష్యులు కల్పించిన ఆచారం ప్రకారం క్రైస్తవ సమాధుల దొడ్లో పూడ్చినంత మాత్రాన యేసుక్రీస్తు రెండవ రాకడలో తిరిగి లేస్తాడా? పరలోకం పోతాడా? చెప్పండి. ఇదంతా సాతానుమాయ బోధ తెలుసా! శవపేటికల ఆచారం అన్యులైన ఐగుప్తీయుల దేకాని, ఇశ్రాయేలీయులదికాదు, క్రైస్తవులది అంతకన్నా కాదు. కాని పెట్టెల కోసం ఎంత టైం వేస్ట్ చేస్తారో...!

శరీరమే నిష్ప్రయోజనమైనప్పుడు శవం పరిస్థితి ఏమిటి? (యోహాను 6:63) దానిని కాల్చినా, పూడ్చినా, పూడ్చకపోయినా, పెట్టెలో పెట్టి శిలువ గుర్తులు కొట్టినా, కొట్టకపోయినా, సముద్రంలోనో, నదులలోనో, వరదల్లోనో కొట్టుకొనిపోయినా, బంధువులు వచ్చినా, రాకపోయినా పాస్టర్లు వచ్చి ప్రార్థన చేసినా చేయకపోయినా, ఇంకా...ఏమి చేసినా చేయకపోయినా పర్వాలేదు. ఎందుకంటే సమయం వృదా అని యేసయ్య అన్నాడు. మృతులు తమ మృతులను పాతిపెట్టుకుంటారు (లూకా 9:60) అని. చనిపోయిన నీ శరీరం నీ వాళ్ళకు గాని, సాతానుకి గాని, దానిని తయారు చేసిన దేవునికి గాని అక్కరలేదు. ఇంకనూ వ్రాయాలంటే సమయం చాలదు. ప్రస్తుతమునకు ఇవిచాలు అయితే ముగించే ముందు పరిశుద్ధాత్మ ముసుగులో భ్రష్టులైపోతున్న ఒక సోదరుని మూర్ఖపు ప్రశ్నకు దేవుని జ్ఞానయుక్తమైన, సంచలనాత్మకమైన సమాధాన్ని చెబుతున్నాను జాగ్రత్తగా మీ చేతుల్లో ఉన్న బైబిల్‌లో అలాగున్నదో లేదో చూచుకోండి (మార్కు 4 : 24). ఆలోచించి నిర్ణయం తీసుకోగలరు. ఆచరణలో పెట్టి, పరలోకాన్ని స్వతంత్రించుకోగలరు

## పాపసహితుడి నుండి పాపరహితుడు పుట్టగలడా?

అపోస్తలుడైన పౌలుగారు తన సువార్త దండయాత్రలో ఆనాటి యూదులతో తర్కించినంతగా, కష్టాలనెదుర్కొన్నంతగా మరెవరితోను బాధపడలేదు. ఆనాడు క్రీస్తును, క్రైస్తవ్యాన్ని హింసించింది దేవుని ప్రజలైన యూదులే. నేడు కూడా క్రీస్తును అవమానించి, క్రైస్తవానికి హింస తెస్తున్నది దేవుని ప్రజలనుకొంటున్న క్రైస్తవులే. ఒక అన్యసోదరుడిని అవలీలగా అరగంటలో క్రీస్తులోనికి నడిపించవచ్చు. విర్రవీగుచున్న దుష్టత్వంతో, తప్పుడు బోధతో కలుషితమైన క్రైస్తవుడిని క్రీస్తులో ఎన్నిరోజులైనా నిలబెట్టుకోలేక పోవుచున్నాము. లేఖనం నుండి ఎన్నో ఆధారాలు చూపినా కూడా ఎక్కడో ఉన్న మరో వాక్యాన్ని చూపిస్తాడు. ఆ మధ్యనే ఒక సోదరుడు మా సంఘమే నిజమైనది, మేమే పరలోకం వెళతాము, మా మందిరంలోనే ప్రశాంతత దొరుకుతుంది., మా సేవకులు బోధించేదే నిజం అని నమ్మిన అమాయకుడు ఒక ప్రశ్న వేశాడు.

అదేమిటంటే యోబు గ్రంధము 14:4 లో పాపసహితుని నుండి పాపరహితుడు పుట్టనేరడు కదా! మనిషి (ఆదాము) పాపి గనుక మనమంతా జన్మ ఖర్మపాపులమే. మా బ్రదర్ ప్రతిసారి ఇదే బోధిస్తాడు అని చెప్పాడు. నిజంగా నా పరిశోధనలో తేలిందేమిటంటే ఇతని సంఘం బావిలో కప్పలాంటిది. వీరు మరొకరి దగ్గరకు వెళ్ళరు వేరేవాళ్లను వాళ్ళలోనికి రానివ్వరు. వారిదే కరెక్టు అని గర్వించే నాటి శరీర సంబంధమైన ఇశ్రాయేలీయులు వీరే అనిపించింది. ఆ సంఘమేదో వారితో తల పడ్డవారికే అర్థం అవుతుంది. ఈ పాఠకులకు ఆ సహవాసము ఏదో ఈ పాటికే అర్థమయిపోయిందనుకుంటా ఇక బైబిల్ తెరుద్దాం. వారి మనోనేత్రములను వాక్యాధారంతో తెరిపిద్దాం. అప్పటికీ నమ్మకపోతే వారిని దేవునికే వదిలేద్దాం. దేవునికి స్తోత్రములు.

**పాపసహితుని (పాపాత్ముని) నుండి పాపరహితుడు (పరిశుద్ధుడు) పుట్టగలిగిన ఎంత మేలు? అలాగున ఎవడు పుట్టనేరడు (యోబు 14:4)** ఈ మాటలు యోబు గారు ఎంత శరీర బాధలో ఉండి మరియు అతని స్నేహితుల నిందలు అవమానాల మధ్య పలికాడో మనకు తెలుసు. అయినా సరిగ్గానే పలికాడు. బైబిల్‌లో ఒక వచనం, మరోక వచనానికి ఎదురు రాదు. పైన వచనాలన్నీ మానవుడు జన్మపాపి కాదని సూచిస్తే వీరేమిటి ఈ వాక్యాన్ని ఇలా అపార్థం చేసుకుంటున్నారని మళ్ళీ బైబిల్‌ను అంతా పరిశోధనతో చదివాను. అదే యోబు గ్రంథం 33:9 వచనంలో యోబుగారే నేను

నేరం లేని పవిత్రుడను మాలిన్యం లేని పాపరహితుడను అని చెప్పుకొన్నట్లు అతని స్నేహితుడు ఏలీహు మాట్లాడుతున్నాడు (యోబు 33:6-11) ఎలీహు మాటలను బట్టి కాదు, యోబు మాటలను బట్టి కాదుగాని దేవుని మాటలను బట్టి యోబు అప్పటికి నేరము లేని పవిత్రుడే కాని పాపిగాడు. చూడండి దేవుని వాక్యం.

"అందుకు యెహోవా - నా సేవకుడైన యోబు సంగతి ఆలోచించితివా? అతడు యదార్థవంతుడును, న్యాయవంతుడునై, నా యందు భయభక్తులు కలిగి చెడుతనము విసర్జించినవాడు, భూమి మీద అతనివంటివాడెడు లేడు." (యోబు 1:8, 2:3,10) ఇది దేవుడిచ్చిన సాక్ష్యం. దీనిని కాదనే ధైర్యం ఎవరికి లేదు. సాతాను బోధకులకి తప్ప, భార్య దేవునిని దూషించి చావు అని తన మాంగలల్యాన్ని తానే తెంపుకుంటానన్నా, దేవునిని దూషింపక, నోటితో కూడా పాపము చేయనివాడు. నరుడు జన్మతో పాపి అయితే అతడు పాపసహితుడు (పాపాత్ముడు) కావాలి గదా! పాపరహితుడు (యదార్థవంతుడు) ఎలా అయ్యాడు? పుట్టకతో వచ్చిన చారలు పోతాయా?, నల్లకాకిని హంసలా చేయగలమా? ఎలుకతోలు తెచ్చి ఎన్నాళ్ళు ఉతికినా నలుపు నలుపేగాని తెలుపు కాదుగదా! అని అంటున్న వారి సంగతేంటి. లోకంలోని సామెతలు చెబుతున్నారు గాని వాక్యంలోని సత్యాన్ని గ్రహించుటలేదు. ఇత్తడి ఎప్పుడు పుత్తడి కాదు గదా అనేది కరెక్టే మనం పుట్టుకతో పుత్తడే, ఈలోకపు తుప్పు పట్టింది. యేసురక్తంలో కడిగితే మళ్ళీ పుత్తడే.అవుతుంది, అంతకన్న మెరుగవుతుందని గ్రహించండి.

మానవుడు కారణజన్ముడని (నేను వ్రాసిన "మనిషి జన్మ ఎందుకు? అనే పుస్తకాన్ని దయచేసి చదువగలరు. అందులో శరీరము, ఆత్మకు గల తేడాను పూర్తిగా వివరించాను) మనిషి అనగా పాపశరీరాకారుడు కాదని, నిష్ప్రయోజనమైన శరీరంలో ఉండి దానిని జీవింపజేయుచున్న దేవుడు, ఆత్మస్వరూపి అని ముందుగా మనకు అర్థం కావాలి (యోహాను 6:63, రోమా 7:18-24, ఫిలిప్పీ 1:21-240 అలాగే శరీరం కృశించిపోయే బహిరంగ పురుషుడు, అందులో ఉన్న అంతరంగ పురుషుడు అక్షయుడు అది మనమే అని ముందుగా గ్రహించాలి (2 కొరింధీ 4:16-18) బహిరంగపురుషుడైన శరీరం పాపసహితుడే అందులో మంచిది ఏదియు నివశింపదు. దేవుని ఆత్మసంగతులకు వ్యతిరేకే. (గలతి 5:16-21) అంతరంగ పురుషుడు మంచివాడే (రోమా 7:18-24) ఆదాము శరీరం ముందుగా పాపరహితమైనదైనా పాపం చేసిన తర్వాత పాపసహితమైనవే! అందులో నుండి వచ్చిన ఏ శరీరం కూడా పాపరహితమైనది రాదు కూడా! అందుకే

యేసుక్రీస్తు శరీరం కూడా మరియమ్మ నుండి వచ్చిన పాపశరీరాకారమే (రోమా 8:3-4, హెబ్రీ 2:14-18, 5:7-8). ఆదాము శరీరం కూడా పాపసహితమే. అయితే యోబు చెడుతనము (పాపమును) విసర్జించినవాడు అనగా శరీరమునకు లొంగనివాడు. కాని యోబు ఆత్మ అనగా యోబు మాత్రం పాపరహితుడు. అంతరంగ పురుషుడు యోబు పాపరహితుడు, బహిరంగ, పురుషుడైన శరీరం పాపసహితుడు. యోబు పాపాన్ని విడిచినాడు గనుక పాపరహితుడే అవుతాడు.

అయితే ఆదాము మొదలుకొని మనం అందరం మన తండ్రుల నుండి విడిపోతున్న ఆత్మలం (అపో.కా. 17:26, హెబ్రీ 12:7-8, 4:7-10, 1పేతురు 1:22,23) ఆత్మలకు తండ్రియైన దేవుని నుండి పాపరహితులము గానే ఆదాముగా వచ్చినాము. ఆదాము నుండి మన తండ్రి వరకు విడిపోయినవారు, తండ్రి (ఆత్మ) నుండి విడిపోయిన మనం వాక్యానుసారంగానే పాపరహితులం. ఆత్మ శరీరానికి లొంగిపోయిన తర్వాత పాపం చేసి పాపులం అవుతున్నాము. పాపం మనకు అంటుకొని శిక్షలోనికి వెళుతున్నామే గాని పుట్టుకతో పాపరహితులమే. యోబుగారి ద్వారా కూడా దేవుడు ఈ మాయ బోధకుల కళ్ళు తెరిపించటానికి ఈ వాక్యం ద్వారానే మనతో మాట్లాడాడు. ఇప్పుడు చెప్పండి పాపసహితుడైన శరీరం నుండి పాపరహితుడైన శరీరం రాదు. అలాగుననే పాపరహితుడైన ఆత్మనుండి పాపరహితమైన ఆత్మరాగలదని మరచిపోకండి.అయితే పాపసహితున్ని కూడా పాపరహితుడగా మార్చవచ్చును.

మనం చనిపోయిన వెంటనే పాపులుగా నిర్ణయింపబడతాం కాని బ్రతికియున్నప్పుడు కాదుగదా (హెబ్రీ 9:27) చనిపోయేలోపున మారవచ్చుగదా! పాపసహితునిలో ఉన్న క్రీస్తు తన శరీరంలో ఉన్న పాపానికి శిక్ష విధించి దానిని పాపరహితుడుగా మార్చాడు. ఇదే క్రీస్తు మనకు చూపిన మార్గం. అనగా పాప సహితునిలో నుండి వచ్చిన వారు దానిని పాపరహితుడుగా క్రీస్తు పరిశుద్ధాత్మల సహాయంతో మార్చగలడని రుజువు అయ్యింది.

బ్రతికియున్నప్పుడే మన పిల్లలు ఆత్మలుగా మననుండి విడిపోతారు. గనుక వాళ్ళు పాపం లేని ఆత్మలే గనుక పవిత్రులు, మొదట దేవుని నుండి పరిశుద్ధమైన ఆత్మగా (అదాముగా) ఆ తర్వాత ఆదాము నుండి మన తండ్రి వరకు, మన తండ్రి నుండి మనం, మన నుండి మన పిల్లలందరూ పవిత్రమైన, దేవుని భాగాలైన పవిత్రమైన ఆత్మలే కాని పాపులు కారు. హెబ్రీ 7:4-10, మత్తయి 1:1-6) ఇది దేవుని అద్భుతమైన

ప్రణాళిక అని ఆత్మచేతనే గ్రహించగలరు. శరీర సంబంధలైన ఇశ్రాయేలీయులారా! ఇప్పటికైనా దేవుని సంకల్పాన్ని గ్రహించండి. ఇంకా జన్మపాపులమేనని జన్మనిచ్చిన పరమ తండ్రిని పాపిగా చేయకండి. తద్వారా మరణకరమైన పాపం చేయకండి. పరిశుద్ధాత్మని బోధను కాదనకండి. నాలో అనగా నా శరీరంలో పాపమున్నది, పాపులలోకెల్ల ప్రధాన పాపినన్న పౌలును జ్ఞాపకం చేసుకోండి. మనం పాపం చేయలేదంటే దేవునినే అబద్ధకునిగా చేస్తాము అన్న అపోస్తలుడైన యోహానును జ్ఞాపకం చేసుకొండి. కాని నాలో పాపమున్నదని రుజు చేయగలవాడెవడు అన్న యేసు వైపు చూడండి.

## క్రీస్తు శరీరం ప్రత్యేకమైనదా?

యేసుక్రీస్తు ధరించుకొన్నది మనలాంటి పాపశరీరమే. మన ప్రభువు పాప శరీరాకారంతోనే ఈ లోకానికి వచ్చాడు (రోమా 8:3-4) అని బైబిల్ ప్రకారమే అంటే నేటికి చాలా మంది శరీరసంబంధులైన ఇశ్రాయేలు జాతికి చెందిన భక్తులు ఒప్పుకోవడం లేదు. వారికి అపోస్తలుల బోధ అనగా పరిశుద్ధాత్మ బోధ తలకెక్కడం లేదు. ఆయన బ్రతికియున్నప్పుడు మనలాంటి మానవుడేనని, (రోమా 9:4,5, యోహాను 19:5, 1తిమోతి 2:5) శరీరమును బట్టి ఇశ్రాయేలీయుడేనని వాక్యం ఎంత చెప్పినా అనేకులు నమ్మడం లేదు. ఒకవేళ ఆయన కివ్వబడిన శరీరం పుట్టుకతోనే పాపరహితమైనది అయితే ఇక ఆయనకున్న గొప్పతనమేమి? మనకు కూడా అలాంటి పాపము లేని శరీరాన్నిచ్చి నట్లైతే మేము కూడా పాపము చేయము గదా! అని అంటాము. మనకేమో పాపశరీరాన్నిచ్చి, క్రీస్తుకు పవిత్రమైన శరీరాన్నిచ్చి మనలను కూడా క్రీస్తులాగ బ్రతకమంటే దేవుడు తప్పక అన్యాయస్తుడు అవుతాడు. ఇక క్రీస్తు రాకకు అర్థం లేదు. ధర్మశాస్త్రమును తీసివేయాల్సిన పనిలేదు. లేఖనమేమి చెప్పుచున్నది? "క్రీస్తు శరీరధారియై (మనలాగే) యున్న దినములలో మహారోధనతోను, కన్నీళ్ళతోను తన్ను మరణంఅనగా నిత్యాగ్ని దండన నుండి రక్షింపగలవానికి ప్రార్థనలను, యాచనలను సమర్పించి భయభక్తులు కలిగియున్నందున అంగీకరింపబడెను (హెబ్రీ 4:7,8).

ఇంకా ఆయన బ్రతికియున్నప్పుడు ఆ పిల్లలు (మనము), రక్తమాంసములు గల వారమైనందున.... ఆయన కూడా (మనలాగే) రక్తమాసంసములలో పాలివాడాయెను. ఏలయనగా ఎంతమాత్రమును దేవదూతల స్వభావమును ధరించుకొనక, అబ్రహాము సంతాన స్వభావము ధరించుకొని యున్నాడు. కావున ప్రజల పాపమునకు పరిహారము కలుగజేయుటకై దేవుని సంబంధమైన కార్యములలో కనికరమును, నమ్మకము గల

ప్రధాన యాజకుడగు నిమిత్తం, అన్ని విషయములలో ఆయన తన సహోదరుల వంటి వాడు (మనలాంటి వాడు) కావలసివచ్చెను. తాను శోధింపబడి శ్రమ పొందెను గనుక శోధింపబడు వారికి సహాయము చేయగలవాడై యున్నాడు (హెబ్రీ 2:14-18).క్రీస్తు శరీరధారియై వచ్చినని నమ్మని వాడే క్రీస్తు విరోధి గదా. (1 యోహాను 4:1-6, 2యోహాను 7-11).

తల్లితండ్రుల కలయికతో వచ్చినా, తండ్రి కలయిక లేకున్నా తల్లి శరీరంలోని రక్తమాంసాలనే ఆయన శరీరంగా ధరించుకొన్నాడు. ఎలా వచ్చినా శరీరం శరీరమే. క్రీస్తు శరీరం పైనుండి రాలేదు కదా! క్రీస్తు ఆత్మ మాత్రమే పై నుండి వచ్చింది. కావున ఆయన శరీరం ప్రత్యేకమైనది ఎలా అవుతుందో ఆలోచించండి. ఇలా చెబితే ప్రభువును హెచ్చించినట్టే గాని తగ్గించినట్లు కాదు సుమా!.

అబ్రహాము సంతానానికి ఎలాంటి స్వభావముంటుందో, వారెంతటి భయంకరమైన ఇశ్రాయేలీయులో మనందరకి బాగా తెలుసు గదా! వారిని సరిచేయటానికే దేవుడు ధర్మశాస్త్రాన్ని ఇచ్చాడు. (1తిమోతి 1:8,11) ఇలాంటి లక్షణాలున్న ఇశ్రాయేలీయురాలైన మరియమ్మ శరీరంలో నుండి వచ్చిన ఆయన శరీరం ఆయనను ఎంతగా ఇబ్బంది పెట్టిందో తెలుసా? చివరి క్షణంలో సిలువను తప్పించు తండ్రీ అని కూడా అడిగించింది. చూడండి బైబిల్ (మత్తయి 26:37-39, మార్కు 14:33-36, లూకా 22:42) తన శరీరం ఎంతగా శ్రమ, ఇబ్బంది పెట్టి శోధనలోనికి నెట్టాలని ప్రయత్నించినా ప్రభువు తన శరీరాన్ని జయించినాడు. కనుకనే దేవుని కుమారునిగా నిరూపింబడి (రోమా 1:7) దేవుని యొద్దకు మార్గదర్శియైనాడు (రోమా 8:13, గలతీ 5:16) అందుకే తన శరీరాన్ని వెంటనే అక్షయ-మహిమ శరీరంగా మార్చుకోగలిగాడు.

అతి తెలివితో మతి భ్రమించి దేవునినే తప్పు పట్టాలన్న సాతాను సంబంధులకు అవకాశం ఇవ్వకుండా, యేసును మహిమపరచడానికి, మనం తప్పు చేయకుండా ఉండగలమని క్రీస్తు ద్వారా రుజువు చేసాడు దేవుడు. పాపం చేసే అవకాశం, అవసరం ఉన్నా ఒక మనిషి పాపం చేయకుండా ఉండగలడని యేసును పాపశరీరాకారంతో పంపి మనుషుల శరీరంలో ఉన్న పాపానికి కూడా శిక్ష విధించాడు. క్రీస్తు యే పాపం చేయలేదు గనుకనే పరిశుద్ధాత్ముని బోధలో "ఎలయనగా దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తు నందు నివసించుచున్నది." (కొలస్సీ 2:9) అని వ్రాయించాడు. ఇంకను చాలా చెప్పవచ్చు ప్రస్తుతానికి ఇవి చాలు. కాబట్టి మనుషులు పుట్టుకతో

పాపులు కారని పాపం చేసినందునే పాపులవుచున్నారని సిలువ వేయబడిన క్రీస్తు బోధ బోధించుచున్నదని (రోమా 3:23) సోదరులు గమనించాలి. చిన్నపిల్లలు, యేసుక్రీస్తు. ఇంకా తల్లి గర్భం నుండి బయటకు రాకుండానే నేలజారిపోయిన వారు అందరు పాపం చేయనివారు అని బైబిల్ చెబుతున్నది అక్షరాల సత్యం. (రోమా 5:14-19) క్రీస్తు తన పాపశరీరాన్ని జయించాడు. శరీరముతో పనిచేసి తన పరిశుద్ధతనుదేవునికి రుజువు చేసాడు. క్రీస్తు తన తల్లి చెప్పినవి విని లేఖనములలో ఉన్నవన్నీ తనకోసమే వ్రాయబడినవి అని గ్రహించి వాటిని నెరవేర్చాడు. దేవుడతనికి తోడైయున్నాడు. కాబట్టి క్రియలు చేసి తన గొప్పదనాన్ని రుజువు చేసుకొన్నాడు. గనుకనే ఆయనను దేవుడు అందరికి ప్రభువుగా నియమించాడు. సృష్టికి పూర్వము (యోహాను 1:1,2) దేవుడై ఉన్న వాక్యం ఈ లోకలోని మట్టి శరీరాన్ని ధరించుకొని మనిషిగా దేవుడు పెట్టిన పరీక్షలో నెగ్గి అనగా పాప శరీరాన్ని (పాపసహితుని) జయించి పరిశుద్ధుడై తిరిగి దైవత్వంతో తిరిగి దేవుడున్న పరలోకం చేరాడు. ఇది ఈ లోకంలో ఏ మనిషి చేయలేని గొప్ప క్రియ.

క్రీస్తు తన రెండవ రాకడలో పాపం లేని మహిమ శరీరంతో ప్రత్యక్షం కాబోతున్నాడని బైబిల్ చెబుతున్న విషయాన్ని మరోసారి చూసి ఆలోచిద్దాం. "అలాగుననే క్రీస్తు కూడా అనేకుల పాపములను భరించుటకే ఒక్కసారే అర్పింపబడి, తన కొరకు కనిపెట్టుకొనియుండు వారి రక్షణ నిమిత్తం పాపము లేకుండా రెండవసారి ప్రత్యక్షమగును (హెబ్రీ 9:28) ఇప్పుడు చెప్పండి? ఆయన మొదటి రాకడలో పాపశరీరాకారంతో ప్రత్యక్షమయ్యాడా? లేదా? అని ఆలోచిస్తేనే దేవుని మహాజ్ఞానం, యేసుక్రీస్తు యొక్క గొప్పతనం అర్థం అవుతుంది. కాబట్టి ఆయన (క్రీస్తు) శరీరం కూడా పాపశరీరాకామే తప్ప మరోకటికాదని రుజువగుచున్నది. ఆత్మచేత శరీర క్రియలను జయించి దానిలో దైవత్వాన్ని నింపాడు. అదే ఆయన గొప్పదనం, చేసిన బలి యాగం, అంతేగాని ప్రభువు శరీరం ప్రత్యేకమైనది, ఎందుకంటే తల్లిదండ్రుల కలయికతో రాలేదు గదా! ఆయన శరీరం పాపశరీరాకారంతో వచ్చింది అంటే ప్రభువును తక్కువ చేసినట్లే గదా అనుకొని అందుకే ఆయన శరీరం అందరి శరీరంలాంటిది కాదు అని చెప్పి దీని ద్వారా ప్రభువుకు మహిమ అని మనుష్య జ్ఞానంతో ఆలోచిస్తే దేవుని జ్ఞానానికి అన్యాయం చేసినవారమైపోతామేమో అని మరోసారి ఆలోచించమంటున్నాను.

## ప్రియపాఠకులైన దేవుని పిల్లలారా!

ఇప్పటి వరకు దేవుని ఆలోచనతో దేవుని జ్ఞానాన్ని పరిశోధించగా అర్థమైన సంగతేమిటంటే మనుష్యులు పాపం చేసి పాపులవుతున్నారే తప్ప పుట్టుకతో పాపుల కారు. అలాగే పేరును బట్టి, వేషబాషలను బట్టి, క్రైస్తవుడికి పుట్టినంత మాత్రానా కూడా క్రైస్తవుడు కాడని తేలింది. ఈ లోకంలో ఇప్పటికీ పాపమున్నది గనుక పాపపులోకంలో పుడుతున్నామే గాని పాపముతో పుట్టుటలేదు. నా శరీరంలో పాపం ఉంది కాని ఆత్మనైన నేను మంచివాన్నే (రోమా 7:18-25) నేను వేరు, నా శరీరం వేరు. శరీరం పుట్టుకతో పాపి అవ్వవచ్చు దేవుని ఆత్మనైన నేను కాదు. అయినా అదాము చేసిన పాపానికి అతడు శిక్ష అనుభవించాడు.క్రీస్తు బలియాగం ద్వారా ఆపాపము ఈనాడు మృతము.

మనందరికి మరణం అనే శిక్షను విధించాడు దేవుడు. ఆయన శరీరంతో చేసిన పాపం ద్వారా లోకంలోనికి మరియు శరీరంలోనికి పాపం ప్రవేశించింది గాని జీవాత్మలైన మనకు కాదుగదా! లోకంలో ఉన్నదంతా అనగా లోకంలోంచి తీయబడిన శరీరంలో పాపం ఉన్నది (1యోహాను 2:15-17). ఈ శరీరంలో లేక లోకంలో ఉన్న పాపాన్ని జయించటానికే దేవుడు మనల్ని ఈలోకానికి పంపాడు (గలతీ 5:16-21, రోమా 8:12,13) మనం ఆదమరచి శరీరంలోని పాపంతో స్నేహం చేసి లేదా పాపానికి అనగా శరీరానికి దాసులమై పాపం చేసి పాపులం అవుతున్నాం. పుట్టుకతో పరిశుద్ధులుగా పుట్టిన మనం, లోకాశలకు లోబడి పాపం చేసి పాపులమవుతున్నాం గనుక, ఆయన తిరిగి రండని పిలిచేటప్పుటికి మనం పరిశుద్ధులుగా, నిర్ధోషులుగా నిలబడాలనేది ఆయన అనాది సంకల్పము, అయన చిత్తము. అంతే గాని ఎట్టిపరిస్థితులలో జన్మతో పాపులంకాము. తన స్వరూపంలో పుట్టిన తన పిల్లలు, సాతాను మాయలోపడి పాపం చేస్తారని ముందే ఎరిగిన దేవుడు మారు మనస్సు పొంది అందరూ తన దగ్గరకు తిరిగి రావాలని జగత్తు పునాది వేయబడకముందే ఏర్పాటు చేసుకొన్నాడని నమ్మాలి.(ఎఫెసి 1:3-3-6) అంతేకాని ఆయనే పాపంతో పుట్టించి అందరిని నరకానికి పంపడమే దేవుని ఇష్టంకాదు. దేవుని ఆలోచనలోనికి మనం వెళ్ళాలి తప్ప మన ఆలోచనలోనికి దేవునిని లాగకూడదు. ఆయన చెప్పినట్లు మనం నమ్మాలి. మన నమ్మకం బైబిల్‌లో ఉండాలని వెతకకూడదు. ఆలోచించకూడదు. ఎవరో కల్పించిన ఒక తప్పుడు పదం "జన్మపాపం" కోసం ఎంత శ్రమపడాల్సి వచ్చిందో ఆలోచించండి. మీ విశ్వాసం సరియైనదో కాదో మిమ్మును మీరే పరీక్షించుకొండి అనే వాక్యాన్ని బట్టి ఇంత సమయాన్ని వెచ్చించి అందరిని ఒకే విశ్వాసంలో ఉంచడానికి ప్రయత్నించుదాం

దేవుడు తండ్రుల పాపానికి కుమారులను శిక్షించకూడదు అన్నాడు (ద్వితి.కాం. 24:16) ఒకని పాపములు వారిముందు, వెనకాల వెళుతున్నాయి అన్నాడు (1తిమోతి 5:24) దేవుడు మాటమార్చడు కాబట్టి ఆదాము పాపం చేసినా మనం పాపులంకాము. ఇది ప్రవక్తల బోధకాదు, ధర్మశాస్త్ర బోధకాదు. పరిశుద్ధాత్ముని సర్వసత్యమైన బోధ (యోహాను 16:8) ఇది సిలువ వేయబడిన క్రీస్తుబోధ (2 కొరింధీ 1: 23, 2 కొరింధీ 2:1-16) ఈ బోధల ద్వారానే మనకు తీర్పు జరుగుతుందని మరువొద్దు (రోమా 2:16, 16:25-35). మనం పాపం చేస్తేనే పాపులం. ఆదాము ద్వారా పాపము లోకములోనికి ప్రవేశించింది అని మరచిపోవద్దు. ఆ తర్వాత అది క్రీస్తు శరీరం ద్వారా కొట్టివేయబడినది (రోమా 5:12-21, 8:1-4) కాబట్టి ఇప్పుడు క్రీస్తుయేసునందున్న వారందరి మీద ఆ పాపము ప్రభుత్వము చేయటం లేదు. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు మనిషి కర్మతో అనగా క్రియలతో పాపం చేసి (రోమా 3:23) పాపియే గాని- జన్మతో పాపికాదు. ఈ యుగాంతంలో మనకోసం మన తండ్రియైన దేవుడు తన ప్రియ కుమారుడు, మన అన్న అయిన యేసుక్రీస్తు ద్వారా ఒక జ్ఞానమార్గాన్ని బోధించాడు. నాటి పాపపులోకంలో పాప శరీరాకారంతో పుట్టి పెరిగిన యేసయ్య ఏలాగు పాపం చేయలేదో మనల్ని గూడా అలాగుననే పాపం చేయకుండా వుండమన్నాడు.అందుకు మనుషులందరు యేసువైపు చూడమని వ్రాయించాడు. (హెబ్రీ 3:1,12:1,2)

మనకిది సాధ్యమా? అవును సాధ్యమే. వెరిసింపుల్ ఒకసారి దేవుడిచ్చిన ప్రకృతి మనకు చెబుతున్న వాస్తవాన్ని గమనించండి అందులోనే ఉంది సమాధానం. మురికిగుంటలలో పుట్టి పెరిగిన కమలం తనచుట్టూ ఎంత దుర్గంధము ఉన్నాగాని తన పుట్టుకతో వచ్చిన సువాసనను, పరిమళత్వాన్ని మాత్రమే వాడిపోయేంత వరకు వెదజల్లుతూ ఉంటుంది. అలాగే సముద్రం ఎంత ఉప్పగా ఉంటుందో మనందరికి తెలుసు. కాని అందులో పుట్టి పెరిగిన చేపలు చప్పగానే ఉంటాయని గుర్తుచేయుచున్నాడు దేవుడు. ఈ రోజుల్లో చాలామంది అంటున్న సంగతేమిటంటే దొంగ కొడుకు దొంగ అవాల్సిన రూలు లేదుగదా! దొంగ కడుపున నీతిమంతుడు పుట్టవచ్చు. నీతిమంతుడు కడుపున దొంగ పుట్టవచ్చును గదా! ఆదాము పాపి అయినా అతని కుమారుడు హెబేలు నీతిమంతుడు కాలేదా! నోవాహు నీతిమంతుడైనా అతని కొడుకు శాపగ్రస్తుడవలేదా! ఇలా బైబిల్‌లోనే ఎన్నో ఉదాహరణలున్నాయి.ఇంతగొప్ప సాక్షి సమూహం మనమందున్నా

ఈ జన్మ ఖర్మ పాపులం అనే సిద్ధాంతాన్ని ఎందుకు నమ్ముతున్నారో, ఎలా ప్రకటిస్తున్నారో అర్థం కావడం లేదు. ఇంకా రక్తమాంసములతో పుట్టిన ప్రతి మనిషికి జన్మ, ఖర్మ పాపమున్నదని చెబితే, ఆదాము, హవ్వ, కయీను, హానోకు, నోవాకు, అబ్రహాము, ఇస్సాకు చివరికి యేసు ఆయనకు జన్మనిచ్చిన మరియమ్మ కూడా జన్మపాపులవుతారు.

జన్మపాపముందంటే, ఖర్మపాపం ఉన్నట్టేగదా, అందుకే చాలా మంది దుర్బోధకులు ఎక్కువగా జన్మ-ఖర్మ పాపాన్ని నమ్మూతూ, ప్రకటిస్తున్నారు. బైబిల్‌లో దేవుడు ఖర్మసిద్ధాంతాన్ని ఏకాలంలోను సమర్థించలేదు. జ్యోతిష్యం, వాస్తు, సోదెలాంటి మూఢ, మూర్ఖనమ్మకాన్ని ఈ ఖర్మ సిద్ధాంతం. దీనిని వదులు కొంటే మన కటుంబాలు, సంఘాలు, ఊర్లు, దేశము కూడా బాగుపడుతాయి. ఖర్మను నమ్మకుండా, పాపపు కర్మను కూడా చేయకుండా, పరమాత్ముని స్వరూపాన్ని తిరిగి స్వతంత్రించుకొని, క్రీస్తు స్వరూపంలోనికి మార్చబడుదాం. పూర్వజన్మసుకృతం అని, రాసి పెట్టాలనో, పెట్టి పుట్టాలనో, జన్మల బంధం అనో, ఏ జన్మలో చేసుకొన్న పాపం ఈ జన్మలో ఇలా వెంటాడుతుందనో, నేనేం పాపం చేశాను నా పిల్లలు ఇలా చెడిపోయారనో క్రైస్తవుడు ఎప్పుడు అనకూడదు.

మన నిత్యజీవితంలో కూడా ఎంతో మందిని చూస్తున్నాం గదా! కాబట్టి ఇకనుండైనా మనం దేవుని పోలిక, స్వరూపంలో పరశుద్ధుడుగా లేక కారణజన్ముడిగా పుట్టిన మనం లోకంలో ఉన్న పాపానికి దాసులమైనా ఆ పాపక్షమాపణ కోసమే తిరిగి యేసుప్రభు రక్తంలో ప్రతిక్షణం కడుగబడుతూ క్రీస్తు స్వరూపాన్ని ఏర్పరచుకొని అంతము వరకు పరిశుద్ధతను నిలబెట్టుకుందాం. లేక ఇంకా మీ సంఘం, సంస్థలలో బోధించిన బోధ మాత్రమే కరెక్టు అని మూర్ఖంగా ప్రతి ప్రార్థనలో యేసు నేను పుట్టుకతో పాపిని, మట్టివాడను వట్టివాడను, పేదను, పురుగును ఇక మారడం నా వల్ల కాదని నీ ఇష్టం ఉంటే నువ్వే నన్ను మార్చుకో, నేనెందుకు మారాలి? అని ప్రార్థన చేసి పరిశుద్ధమైన ఆశయంతో పవిత్రంగా నిన్ను పుట్టించిన దేవునినే పాపిగా మార్చివేస్తారో మీకే వదిలివేస్తున్నాను.

ఏదేను తోటలో మంచి చెడ్డల తెలివినిచ్చు చెట్టును వేసింది దేవుడేనని, ఆ పండును తినడానికి అవకాశం ఇచ్చింది కూడా దేవుడేనని, తినేటప్పుడు వద్దని మందలించక తిన్న తర్వాత వచ్చి తిన్నాడని తెలిసి కూడా తప్పుగా తేల్చి శిక్షవిధించింది కూడా దేవుడే గనుక తప్పు ఆదాముది కాదు, కాని చెట్టువేసి, పాపం చేసే అవకావకాశాన్ని

కల్పించి, పాపం చేయడానికి సాతాను ద్వారా ప్రేరేపించిన దేవుడే అసలు దోషి అని మూర్ఖంగా, అజ్ఞానంగా ఇంకా మాట్లాడేవారు ఇప్పటికైనా, దేవుని జ్ఞానంతో తమ స్వనీతిని వదిలి దేవుని నీతికి లోబడాలి, అప్పుడు, ఇప్పుడు ఎప్పుడైనా మనం చేసిన తప్పులను తప్పని సరిగ్గా ఒప్పుకొంటే దేవుడే మనల్ని ప్రేమించి, క్షమిస్తాడని మరచిపోకండి. ఇప్పటి వరకు మనుషులందరూ దేవునికే సమస్తము సాధ్యమని నమ్ముతున్నారు. చెబుతున్నారు కాని దేవునికి కూడా అసాధ్యమైనది ఒకటుంది. అదే అన్యాయం చేయడం, అక్రమం చేయడం ఆయనకు అసాధ్యం అని ఎంత మందికి తెలుసు.

"విజ్ఞానముగల మనుషులారా నా మాట ఆలకించుడి దేవుడు అన్యాయము చేయుట అసంభవము. సర్వశక్తుడు దుష్కారము చేయుట అసంభవం. నరుల క్రియలకు తగినట్లుగా ఫలము ఆయన వారికిచ్చును. అందరికి వారి వారి మార్గములను బట్టి వారికి ఫలమిచ్చును దేవుడు ఏ మాత్రము దుష్కార్యము చేయడు, సర్వశక్తుడు న్యాయము తప్పడు" (యోబు 34:10-12).

దేవుని కృపా సమాధానములు మనందరికి తోడైయుండును గాక... ఆమేన్..

దేవుని రాజ్య విస్తరణలో, రారాజు క్రీస్తు రాజ్యంలో
రాజు-యాజకుడైన మీ సోదరుడు.
**డా॥ బొంకూరి జాన్**

# ఏదేను తోటలో చెట్టు?!

ఆదిమానవుడు మొదలుకొని నేటి నవీన నాగరికుడైన మానవులందరి జీవితంలో ఎన్నో ఆశలు – ఆశయాలు అనుక్షణం కొట్టుమిట్టాడుతూ ఉన్నాయి. మన బ్రతుకుపైన ఎంతో నమ్మకంతో ఎన్నో ప్రణాళికలు వేసుకుంటూ, సాధ్యమైనంతవరకు అన్నింటిని సాధించాలనే తపనతోనే బ్రతుకుతున్నాము. నిజానికి ఆశ తన ప్రాణం... ఆశలేకపోతే బ్రతుకుకు అర్థం లేదనే చెప్పవచ్చు. అసలు ఈ ప్రాణం ఎందుకొచ్చింది. ఎలా వచ్చింది. అనే ఆలోచన కొందరికి మాత్రమే వస్తుందో, అందరికి వస్తుందో నాకు తెలియదు. అయితే మన జీవితం మీద మనం ఆధిపత్యం సంపాదించలేక పోతున్నామనే ఆవేదన అందరిలోను ఉండవచ్చు అని నా అభిప్రాయం. ఎందుకంటే అన్ని చేయాలని ఉన్నా వాటిని చేసే ప్రయత్నంలోనే మన ప్రమేయం లేకుండానే ఈ జీవితములో సమయం గడిచిపోతూనే ఉంది. ఎంతగా బ్రతకాలని ఆశ పడతామో అంతలోనే మరణం లేదా చావు సంభవించి, మనకు తెలియకుండానే చనిపోతున్నాం. ఎంతటి భక్తుడైన, ఆఖరికి యేసుక్రీస్తు అయినా నరులందరు చావాల్సిందే. పుట్టేటప్పుడు మనకేమి తెలియదు కాని పోయేటప్పుడు అంతా తెల్సుకోవాలి.

అసలు మనిషి ఎందుకు చనిపోవాలి? అనే ప్రశ్న ఎప్పుడైన వేసుకున్నామా! అసలు ఆ పదం ఆలోచన రాగానే మన ప్రాణం లేదా ఒళ్ళు జలదరిస్తుంది గదా! అందుకే అనేక మంది చావు గురించి మాట్లాడితే చాలు. ఆపండి ఆ మాటలు ఇప్పుడెందుకు? అని దాటవేస్తారు. మనందరికి ఈ చావు పుట్టుకలు ఎందుకొస్తున్నాయని ఆలోచించే తీరిక నేటి దినాలలో కరువైంది అని చెప్పవచ్చును. అయితే కొందరు మాత్రం (శాస్త్రవేత్తలు) దివారాత్రులు ఈ చావు మీద పరిశోధనలు కొనసాగిస్తూ, చావును జయించాలని కనీసం దానిని పొడిగించాలని జీనోమ్ ప్రాజెక్టుల ద్వారా విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఈలోపు వారు కూడా చనిపోతున్నారనేది మాత్రం వాస్తవం.

అసలు ఈ మరణమనేది రాకుంటే ఎంత బావుండేది అని ఆలోచించేవారు కూడా ఎక్కువ మందే ఉన్నారని నాకనిపిస్తుంది. ఎందుకంటే మనిషిగా అలా ఆలోచించేవాడిలో నేను ఒకన్ని, ఎందుకంటే నేను ఒక మామూలు మనిషినే గదా! ఎవ్వరైనా తన బ్రతుకును గూర్చి ఆలోచించని వారి జన్మవేస్టుగదా!

అలాంటి ఆలోచన వచ్చినప్పుడల్లా సమాధానం కోసం మనకు ముందున్న పెద్దలకు లభించిన జ్ఞానం కోసం వెతికాను. ఎన్నో గ్రంథాలు చదివితే చావు - పుట్టుకలనేవి నాచేతిలో ఉన్నాయి అని ఆ దేవాధి దేవుడు చెప్పడం చూశాను. అయితే చిన్నతనం నుండి క్రైస్తవ సమాజంలోనే పెరిగినవాడను గనుక, నా చిన్నతనంలో విన్న బోధను ఆధారం చేసుకొని ఆదికాండంలో ఆదాము - హవ్వలు చేసిన పాప ఫలితమే ఈ మరణం అని విశ్వసించాను. ఈ విషయం బైబిల్‌లో తప్ప మరెక్కడా లేదు కూడా. బైబిల్‌నే కాపి కొట్టినది అనగా బైబిల్ తర్వాత సుమారు 600 సం॥కు వచ్చిన "ఖురాను"లో ఈ విషయం ఉంది. అయితే దీనిని అనేకులు విశ్వసించడం లేదు. ఈ విషయాన్ని మేధావులనబడినవారు కాక్ అండ్ బుల్ స్టోరీ అని కొట్టిపారేస్తున్నారు. ఇంతకీ ఇది కథా! గాథ నా! అని ఆలోచించడం మొదలుపెట్టాను.

ప్రారంభ మానవులు పాపం చేసి మరణానికి గురి అవ్వడానికి కారణం ఏదేను వనంలోని మంచి-చెడ్డల తెలివినిచ్చు వృక్షమేనని అందరు నమ్ముతున్నారు. నేను కూడా చాలా రోజుల వరకు దీనినే నమ్మాను. అయినా అప్పుడప్పుడు ఆలోచనలు వచ్చేవి ఏమిటంటే ఆ తోటలో దేవుడు ఆ చెట్టును ఎందుకు వేశాడు? వెయ్యకపోతేనే బాగుండేది కదా! మరియు చెట్టు ఉన్నా దానిని ఆదాము - హవ్వలు తినకపోయి ఉంటే బాగుండేది గదా! అని అనుకొనేవాడిని. ఇవే ఆలోచనలు అనేక మందికి వచ్చాయని, నేటికీ వస్తున్నాయని ఆ తర్వాత తెలిసింది. దేవుడు ఆ తోటలో చెట్టును వేసి తప్పు చేశాడా? మానవులు ఆ పండును తిని తప్పు చేశారా? అని అడిగితే ఎక్కువ శాతం మంది విశ్వాసులే పండు తిని తప్పు చేశారనే చెప్పుచున్నారు. నాటి నుండి నేటి వరకు బోధకులు తమ ప్రసంగాలలో ఇదే విషయాన్ని నొక్కి చెబుతున్నారు.

ఈ విషయం విన్న మేధావి వర్గంగా అనుకుంటున్న వారి అభిప్రాయం ఏమిటంటే చెట్టు లేదు గిట్టు లేదు అంతా ఎవడో కల్పించిన కట్టు కథ అని కొట్టిపారేస్తున్నారు. ఎందుకంటే దేవుడు సర్వం ఎరిగినవాడైతే, వారు ఆ పండు తింటారని ఆయనకు ముందే తెలువదా? తెలిసి చెట్టు వేసి తినవద్దని చెప్పడమెందుకు? తిన్నాక శిక్ష

వేయడమెందుకు? అప్పుడే శపించడమెందుకు? వారు ఎప్పుడో తింటే ఆ పాపం ఇప్పుడు మనకు చుట్టుకోవడం లేదా మనకు రుద్దడమేంటి అని ప్రశ్నిస్తున్నారు. దేవునినే వీరు ప్రశ్నించుచున్నారంటే మన పాస్టర్లు చెప్పింది ఎక్కడో తప్పుఅయి ఉండాలి. ఎందుకంటే దేవుడు ఎప్పుడు తప్పు చేయడు (యోబు 34:10) ఆయన నరుని ఆలోచనలకు ఏమాత్రం దొరకడు గదా అని ఆలోచించడం మొదలు పెట్టాను. (తిమోతి 2:7) అలాగే ఆదాము పండు తిని తప్పు చేశాడా? లేక మరెక్కడైనా తప్పు చేశాడా అని జాగ్రత్తగా బైబిల్‌ను పరిశోధించాను (అపో.కా. 17:11, 1పేతురు 1:10-11, యెషయా 28:13, 34:16) ఒకసారి ఆ వాక్యాలను చూద్దాం.

"దేవుడైన యెహోవా తూర్పున ఏదేనులో ఒక తోట వేసి తాను నిర్మించిన నరున్ని దానిలో ఉంచెను. మరియు దేవుడైన యెహోవా చూపునకు రమ్యమైనదియు ఆహారమునకు మంచిదియునైన ప్రతి వృక్షమును, ఆ తోట మధ్యను జీవవృక్షమును, మంచి-చెడ్డలతెలివి నిచ్చు వృక్షమును నేల నుండి మెలిపించెను." (ఆది.కాం. 2:8-9)

" మరియు దేవుడైన యెహోవా, ఈ తోటలోనున్న ప్రతి వృక్షఫలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చును. అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షఫలములను తినకూడదు. నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరునికాజ్ఞాపించెను." (ఆది.కాం. 2:16,17)

మనిషి లేదా నరుడు జీవించడానికి కావలసిన ఆహారమును (పండ్లు కూడా) ఉచితముగానే తినమని చెప్పాడు. మరియు ఆ తోటలో మంచి చెడ్డల తెలివినిచ్చు చెట్లతో పాటు జీవవృక్షమును కూడా మొలిపించాడు. అన్ని చెట్ల ఫలములను నిరభ్యంతరముగా తినవచ్చునని చెప్పినా దాని మీద నరులు ఎక్కువగా ధ్యాస ఉంచినట్లుగా కనుబడుట లేదు. హాయిగా చావు భయం లేకుండా, కష్టపడే అవసరం లేకుండా ఆహారాన్ని భుజిస్తూ అనుదినం సాయంత్రం చల్లనిపూట దేవునితో సంభాషిస్తూ కాలం గడుపుతున్న సమయమున మన విరోధియైన సాతాను యుక్తిగలదైన సర్పములో దూరి ఒంటరిగా నున్న బలహీన ఘటమైన హవ్వతో తీయగా మాట్లాడి, మాయ లేదా మోసం చేసి దేవుడు వద్దన్న చెట్టు పండ్లను తినేటట్టు చేసింది. (ఆది.కాం. 3:1-5) ఇప్పుడేమో తినకుండా ఉండి ఉంటే ఎంతో బాగుండేది. మనకీ బాధలన్నీ తప్పేవి గదా అని మనచేతనే ఆలోచింపజేస్తుంది.దేవునికి విరోధముగా మనల్ని ఓడించి మనతో కూడా ఇప్పటికీ పాపం చేయిస్తుంది.

"స్త్రీ ఆ వృక్షము ఆహారమునకు మంచిదియు, కన్నులకు అందమైనదియు, వివేకమిచ్చు రమ్యమైనదియునై యుండుట చూచినప్పుడు ఆమె దాని ఫలములలో కొన్ని తీసుకొని తిని తనతో పాటు తన భర్తకును ఇచ్చెను. అతడు కూడా తినెను" (ఆది.కాం. 3:6).

ఏదేను తోటలో అన్నిచెట్లను చూపునకు రమ్యమైనవిగాను చేశాడు. అయితే సాతాను అనుమానం రేకెత్తించినప్పుడు మాత్రమే ఆ ఒక్కచెట్టు పండ్లు మాత్రమే రమ్యమైనట్లుగా కనపడ్డాయంటే అంతకు ముందు మామూలుగా ఉన్నట్లేగదా. అందుకే అప్పటివరకు దానిని పట్టించుకోలేదు హవ్వమ్మ. ఇక్కడ కొంచెం జాగ్రత్తగా ఆలోచిద్దాం. ముందు హవ్వ పండ్లను తిని ఆదాముకియ్యగా అతను కూడా తినెను అని వ్రాయబడి ఉంది. అనగా ఆదాము తన భార్యకు ఎదురు చెప్పకుండా తిన్నాడనిపిస్తుంది. దేవుడు వద్దని చెప్పాక కూడా బార్య మాట విని తిన్నాడు గనుక తప్పు చేశాడని, అనగా ఆజ్ఞ అతిక్రమించి పాపం చేశాడని ఇప్పటి వరకు అందరు అనుకుంటున్నారు. దేవుడు ఆ పండు తిన్నందులకే శపించాడా? మనుషులను శపించలేదు అని జాగ్రత్తగా ఆలోచింపలేకపోయారు. ఎందుకంటే దేవుని ఆలోచన, సంకల్పము నెరిగితే అలా చెప్పడానికి వీలులేదు. ఆదాము, హవ్వలు తింటారని సర్వేశ్వరుడు, సర్వకాలజ్ఞానియైన దేవునికి ముందే తెలుసు గనుక తను ముందే ఒక ప్రణాళిక రచించాడు. దేవుడు అకారణంగా ఏదీ చేయడు. ఎవరిని తప్పు పట్టడు. అన్యాయం చేస్తే దేవుడు ప్రత్యక్షంగా అనగా బ్రతికుండగానే శిక్షించడు కదా! కాబట్టి దేవుని అనాది సంకల్పాన్ని చదువుదాం.

**"దేవుని సంకల్పం"**

సమస్త మానవాళిని, సకల చరాచర ప్రకృతిని పుట్టించడంలో దేవుని యొక్క కోరిక, ఆయన ఆలోచనా విధానం అర్థం చేసుకొంటేనే, ఏదేను వనంలో చెట్టును ఎందుకు వేశాడో అర్థం అయితీరుతుంది. ఈ క్రింది వచనాన్ని చదివితే అంతా అర్థం అయిపోతుంది.

"ఎట్లనగా తనప్రియుని యందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపామహిమకు కీర్తి కలుగునట్లు, తన చిత్తప్రకారమైన దయాసంకల్పము చొప్పున, యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులను (పిల్లలను)గా స్వీకరించుటకై మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకొని, మనము తన యెదుట పరిశుద్ధులమును, నిర్ధోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడక మునుపే, ప్రేమ చేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పాటు చేసుకొనెను." (ఎఫెస్సీ 1:3-12)

“ దేవుని జ్ఞానము మర్మమైనన్నట్టుగా బోధించుచున్నాము. ఈ జ్ఞానము మరుగైయుండెను. జగదుత్పత్తికి ముందుగానే దీనిని దేవుడు మన మహిమ నిమిత్తము నియమించెను.” (1 కొరింథీ 2:7)

“ఆయన (క్రీస్తు) యందు సర్వసంపూర్ణత నివసింపవలెననియు, ఆయన సిలువ రక్తము చేత సంధి చేసి, ఆయన ద్వారా సమస్తమును, అవి భూలోకమందున్నవైనను పరలోకమందున్నవైనను వాటన్నిటిని ఆయన ద్వారా తనతో సమాధానపరచుకొనవలెనని తండ్రి అభీష్టమాయెను.” (కొలస్సీ 1:19,20)

పైన చెప్పబడిన లేఖనములతో పాటు ఎన్నో వాక్యాలలోనూ క్రీస్తు భూమి మీద చేయవలసిన కార్యములను గూర్చి దేవుడు ముందుగానే వ్రాయించాడు. యేసుక్రీస్తు ద్వారానే మనము దేవుని యొద్దకు చేరాలనేది ఆయన కోరిక మరియు ఆజ్ఞ కూడా అయి ఉన్నది కదా. వీటన్నిటిని బట్టి చూస్తే మానవుడు పాపం చేస్తాడనియు, తర్వాత యేసు ఆ పాప క్షమాపణ కోసం సిలువలో రక్తం కార్చాలనియు ముందే నిర్ణయింపబడియున్నది. దేవుడు సృష్టికి పూర్వమే తనకు పిల్లలు కావాలని కోరుకొని భవిష్యత్‌లో జరగబోయేది చూస్తే, దేవదూత ఎదురుతిరిగి సాతానుగా మారుతుందని, ఆదాము తప్పు చేస్తాడని తెలుసుకొన్న దేవుడు, మానవాళి రక్షణార్థమైన క్రీస్తు బలియాగాన్ని మన కోసంముందే సిద్ధం చేసాడు. ఇదే దేవుని చిత్తం అనాది సంకల్పం. అనగా ఆదాము పండు తినినప్పుడే గదా దేవుని ఈ చిత్తం నేరవేరేది. అనగా దేవుని అభీష్టాన్ని నెరవేర్చిన ఆదాము తప్పు చేశాడా? దేవుని ప్రణాళిక అమలుకు పాటు పడ్డాడా? ఆయన అనుకున్నదే చేసినప్పుడు పాపం చేయడం ఎలాగవుంది? ఆలోచించండి. పండు తినడంలో తప్పుచేసినట్లుగా కనబడుటలేదు గదా! దీనినే మరోక కోణంలో ఆలోచిద్దాం. నరున్ని నిర్మించడంలో లేదా సృష్టించడంలో దేవుని ఉద్దేశం ఎంతో ఉన్నతంగా ఉందో ఆలోచిస్తే ఆశ్చర్యం, ఆనందం కలుగక మానదు. అదే దైవత్వము అంటే. నరుల ఆలోచనలు దేవుని ఆలోచనలకు భిన్నంగా ఉంటాయని దేవుడే చెప్పాడు. అందుకే నరులు దేవుని (1 కొరింథీ 2:1-13) తలంపులతో ఆలోచిండం నేర్చుకోవాలి.

“దేవుడు మన స్వరూప మందు మన పోలిక చొప్పున నరులను చేయుదుము. వారు సముద్ర చేపలను, ఆకాశ పక్షులను, పశువులను, సమస్త భూమిని భూమి మీద ప్రాకు ప్రతి జంతువులను యేలుదురుగాకనియు పలికెను. దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను. స్త్రీని గాను పురుషుని గాను వారిని సృజించెను.” (ఆది.కాం. 1:26-27).

పై వచనములో దేవుడు ఎంతో ఉధాత్తమైన భావనతో మనలను తనంతటి వారుగ ఉండాలనే ఆశతో కన్నాడని జీవ వృక్షఫలాన్ని తిని నిత్యము జీవించమన్నాడనే సంగతి కూడా అర్థం అవుతుంది. దేవుని స్వరూపము ఆత్మ (యోహాను 4:24) దేవుని పోలిక అనగా ఆయన గుణ లక్షణాలు పరిశుద్దత, స్వతంత్రత, స్వయంభువుడు, సర్వోన్నతుడు మెదలగునవి. అనగా మనం గూడా ఆయన లాగే పరిశుద్ధులుగాను (1పేతురు 1:14-16) స్వతంత్రులుగాను (గలతీ 5:1-13) ఉండాలని కోరుకున్నాడు అని అర్థమగుచున్నది. అనగా తన కుమారులు(పిల్లలు) తనంతటివారు కావాలనే కోరికనే ఒక తండ్రిగా ఆయన కోరుకొని మనిషిని కన్నట్లుగా కనబడుచున్నది. స్వతంత్రుడనగా ఎటువంటి వాటికి లోబడకూడదు, ఎవరి ఆజ్ఞకు లేదా ఒకరు చెప్పినట్లు చేయకుండా తనే స్వతంత్రముగా నిర్ణయము తీసుకోవడమన్నమాట! ఈ పని ఆదాము చేశాడా? లేదా? అని ఆలోచిస్తే అద్భుతమైన సమాధానమొస్తుంది.

దేవుడు ఆదాము స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటాడా లేక నేను చెప్పినట్లు లోబడతాడా అని ఆలోచించి చెట్టు వేసి, దాని పండ్లు తినకూడదని ఆజ్ఞాపించాడు. దేవుని ఆజ్ఞకు లోబడితే దేవుడిలా స్వతంత్రుడు కాలేడు గదా!ఒకరి ప్రభావానికి లోనవుతే దేవునిగా తన దైవత్వాన్ని మరచిపోయినవాడవుతాడు గదా! ఎందుకంటే అప్పటి వరకు ఆదాము భూ జంతువులకు  ఏ పేరు పెట్టాడో దానినే దేవుడు ఖరారు చేశాడు. తనకు గాఢ నిద్ర కలుగజేసి ప్రక్కటెముకను తీసి స్త్రీగా చేసి ముందు నిలబెడితే తన దివ్యదృష్టితోనే ఆమె నరునిలో నుండి తీయబడినది గనుక నారీ అని పేరు పెట్టాడు. ఇవన్నీ ఎరిగిన ఆదాము దేవుని ఆలోచనతోనే దేవుని సంకల్పాన్ని నెరవేర్చాడు. దేవుడు పెట్టిన పరీక్షలో నెగ్గాడనుకుంటే తప్పు చేయలేదా అనిపిస్తుంది గదా. ఇది దేవుని ఆత్మనేర్పుమాటలతోనే ఆలోచించాను. అని అర్థం చేసుకొగలరు (1కొరింథీ 2:1-16) తొందరపడకుండా ఇంకాకొంతసేపు దేవుని మనస్సును ఆలోచనను ఎరుగుదాం.

దేవుడు హృదయాలను పరీక్షించేవాడు గదా! (యిర్మియా 17:10) ఆదాము పండు తింటాడని తెలిసినా తింటాడో లేదో అని పరీక్షించి చూచాడు. ఎలాగంటే అబ్రహాము తన ఏకైక కుమారుని బలి ఇవ్వటానికి సిద్ధపడుతాడని ముందే తెలిసినా ఆఖరి క్షణం వరకు దేవదూత ద్వారా పరీక్షించాడు గదా! ఎప్పుడైతే ఇస్సాకును బలిగా అర్పించడానికి కత్తి పైకెత్తాడో వెంటనే ఆగమని చెప్పి, అప్పుడు అబ్రహాముతో ఒక మాట పలికాడు దేవుడు చదవండి చాలా ఆశ్చర్యమేస్తుంది.

"అప్పుడు ఆయన – ఆ చిన్నవాని మీద చెయ్యి వెయ్యకుము. అతనినేమియు చేయకుము. నీకు ఒక్కడైయున్న నీ కుమారున్ని నాకియ్య వెనుతియ్యలేదు గనుక నీవు దేవునికి భయపడువాడవని ఇందువలన నాకు కనబడుచున్నదనెను." (ఆది.కాం. 22:12) ఇలా దేవుడు పెట్టే పరీక్షలో ఆనాటి నుండి నేటి వరకు కొందరు నెగ్గడము మరికొందరు పడిపోవడము చూస్తున్నాము. దేవుని కోరిక మేరకు భూమి మీదకు వచ్చిన యేసు ఒకానొక బలహీనమైన క్షణంలో తన ముందున్న గిన్నెను తొలగించమని తండ్రిని వేడుకొన్నాడు. క్షణంలోనే మళ్ళీ తేరుకొని పరీక్షలో నెగ్గాడు. కాబట్టి మట్టి శరీరంలో ఉన్న ఆదాము కూడా స్వతంత్రతను నిలబెట్టుకున్నాడని చెప్పవచ్చును. మరి తప్పెక్కడ జరిగిందని ఆలోచిస్తున్నాము గదా! తప్పు చేసింది ఆదామే. అందులో అనుమానం లేదు. ఎందుకంటే ఈ లోకానికి మరణం వచ్చింది ఆదాము చేసిన అతిక్రమమేనని దేవుని వాక్యము సెలవిస్తుంది.

"ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును, పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, అలాగుననే మనుష్యులందరును పాపము చేసినందున మరణము అందరకి సంప్రాప్తమాయెను. ఏలయనగా ధర్మశాస్త్రము వచ్చెను గనుక పాపము లోకములో ఉండెను. గాని ధర్మశాస్త్రము లేనపుడు పాపము ఆరోపింపబడదు. అయినను **ఆదాము చేసిన అతిక్రమమును బోలి పాపము** చేయని వారి మీద కూడా ఆదాము మొదలుకొని మోషే వరకు మరణమేలెను. ఆదాము రాబోయే వారికి గురుతై ఉండెను" (రోమా :12–19)

పై వాక్యములో కొంత అద్భుతమైన సత్యము దాగి ఉంది. ఆదాము ద్వారా వచ్చిన పాపం పండు తినడం వలననే అయితే, మనుషులందరు మంచి చెడ్డల తెలివినిచ్చే ఫలమును ఎక్కడ తింటున్నారు. పండు తినటం దేవుని అనాది సంకల్పంలో ఒక భాగమును నెరవేర్చుటయని ముందే ఆలోచించాము. అయితే **ఆదాములాంటి పాపము ఇప్పటికి మనుషులందరు చేసినందువలననే మరణం వస్తుందని సెలవిస్తున్నాడు.** ఆదాము చేసిన పాపాన్ని మనం చేయకపోతే మన మీద పాపం రుద్ధబడదు. ఎలాగంటే తండ్రుల పాపాన్ని పిల్లల మీద మోపనని దేవుడు సెలవిచ్చాడు. (2 దిన 25:4, యెహెజ్కేలు 18వ అధ్యాయము) అయితే పాపము చేయని వారైన చిన్నపిల్లలు, యేసుక్రీస్తు ప్రభువు వారు కూడా ఆదాము చేసిన తప్పును బట్టి శరీర మరణాన్ని రుచిచూడవలసి వచ్చింది. శరీర మరణం మనకు వరమే తప్పశాపము కాదు. ఎందుకంటే శరీరం మరణిస్తేనే మహిమ శరీరంగా తిరిగి లేచి పరలోకాన్ని స్వతంత్రించుకొంటుంది గదా ( 1 కొరింథీ 15:33–44) కాబట్టి దేవుడు అన్యాయస్తుడు కాదు.

మరోసంగతి మొదట హవ్వ పండు తిని తప్పు చేస్తే ఆమె పేరు ఎక్కడా ఎత్తకుండా ఆదాము పేరునే మొదట ప్రస్తావిస్తున్నాడంటే ఆ పండు తినటంలో పొరపాటు చేయలేదని లేదా దానిని పొరపాటుగా దేవుడు చెప్పడం లేదని ముందు గ్రహించాలి. కాని నేటి వరకున్న క్రైస్తవ పండితుల బోధ పండు తినడం దగ్గరే ఆగిపోయారు గాని దేవుని ఆలోచనతో ముందుకెళ్ళలేకపోయారు. సంగతులను పైపైననే చూసి దేవుని నామాన్ని అన్యజనుల మధ్య దూషింపజేయుచున్నారు. ఆత్మచేత దేవుని మనసు నెరిగి దేవుని వాక్యాన్ని పరిశోధించలేకపోయారు. ఇప్పటి వరకు నేను వ్రాసింది నేటి క్రైస్తవులకు భిన్నంగా అనిపించవచ్చు. కాని దేవుని ఆలోచనకు దగ్గరగా ఉన్నదని గ్రహించగలరు. ఇంతకీ పాపం లేదా తప్పు ఎప్పుడు చేశాడు ఆదాము అనే ఆత్రుత మీలో పెరిగిపోతుంది గదా! ఇది ఎంతో సున్నితమైనది, మనందరి నరనరాల్లో జీర్ణించుకుపోయిన ఒక నమ్మకాన్ని వమ్ముచేసి దేవుని నిజమైన సంకల్పాన్ని లేదా ఆలోచనను మీ చేత నమ్మించాలి అంటే ఎంతో కష్టపడాలి గదా! అందుకే మరో దృష్టాంతాన్ని చూద్దాం.

చాలామంది విశ్వాసులకు మోషే చేసిన తప్పు ఏమిటని అడిగితే దేవుడు బండతో మాట్లాడమంటే ఆ బండను తన కర్రతో కొట్టాడు అందుకే ఆయనను పాలు తేనెలు ప్రవహించే దేశానికి కొనిపో లేదు అంటారు. (సంఖ్య 20:1-13) అది పై పైననే సుమా. ఇశ్రాయేలీయులు తిరుగుబాటు చేసింది వేరు. మోషే చేసిన తిరుగుబాటు వేరు (ద్వితియోప 32:48-52). దేవుని పరిశుద్ధతను సన్మానించలేదు అంటున్నాడు. అంటే దేవుని మనస్సులో ఉన్నది వేరు. మోషే బండను కొట్టినా దానికి పెద్దగా పట్టించుకోలేదు. కాని అతడు పలికిన మాటను పట్టించుకొన్నాడు. చదవండి బైబిల్‌ను, లోతుగా పరిశీలించి ధ్యానించి చదవండి.

" మెరిబా జలముల యొద్ద వారు ఆయనకు కోపము పుట్టించిరి, కావున వారి మూలము గా మోషేకు బాధకలిగెను, ఎట్లనగా వారు అతని మీద తిరుగుబాటు చేయగా అతడు తన పెదవులతో "**కాని మాట పలికెను**" (కీర్తన 106 :32,33).
ఏమిటి ఆ కాని మాట అంటే ధర్మశాస్త్రాన్ని ఇశ్రాయేలీయులకిచ్చిన మోషే దానిని గుర్తుంచుకొని దానిని నెరవేర్చక దేవునిని సన్మానించలేదు. అనగా దేవునికి విధేయత చూపలేదు.

"తరువాత మోషే అహరోనులు ఆ బండ యొదుట సమాజమును పోగుచేసినప్పుడు అతడు వారితో "**ద్రోహులారా**" వినుడి. మేము ఈ బండలో నుండి మీ కొరకు నీళ్ళు రప్పింప వలెనా? అనెను. (సంఖ్యా 20:10)

ఇప్పుడు ధర్మశాస్త్రంలో ఎమున్నదో మన ప్రభువైన యేసుకొండ మీద చేసిన ప్రసంగాన్ని బట్టి మోషే పలికిన కానిమాట ఎమిటో, దేవుడు ఆ మాటనే పట్టుకున్న సంగతేంటో చూద్దాము. బండను కొట్టడము కన్నా ఆ మాటనే దేవుడు ఎక్కువగా పట్టించుకొన్నాడు. తెరవండి ప్రేమ సందేశమైన నూతన నిబంధన.

"నరహత్య చేయవద్దు, నరహత్య చేయువాడు విమర్శకు లోనగునని పూర్వీకులతో చెప్పబడిన మాట మీరు విన్నారు గదా. నేను మీతో చెప్పున దేమనగా.... తన సహోదరుని మీద కోపపడు ప్రతివాడు విమర్శకు లోనగును. తన సహోదరున్ని చూసి వ్యర్థుడా అని చెప్పువాడు మహా సభకు లోనగును "ద్రోహి" అని చెప్పువాడు నరకాగ్నికి లోనగును (మత్తయి 5:21,22).

మోషే చేసిన తప్పేంటో ఇప్పుడర్థమయిందా? ఎంతకోపమున్నా ధర్మశాస్త్ర ప్రకారంగా తన సహోదరులను ద్రోహులారా అని అన్నాడు అది పెద్ద తప్పు. దానినే దేవుడు మాటిమాటికి గుర్తు చేసి మోషేను కానానుకు పోనియ్యలేదు. అలాగే ఆదాము పండు తినడంకన్నా, ఇంకాగొప్ప పాపము లేదా తప్పు చేసుంటాడు. అదే మనం ఈలోకం నుండి వెళ్ళిపోక ముందు తెలుసుకొని, భావితరాలను అప్రమత్తం చేద్దాం. మనతో పాటు అనేకుల మనో నేత్రాలను వెలిగించుకొందాం.

మంచి చెడ్డల తెలివినిచ్చే వృక్షఫలములు తినేంత వరకు ఆది దంపతులు తమ దైవత్వములో అనగా దేవుని పోలిక చొప్పుననే ఉన్నారు. అంటే అప్పటి వరకు మంచి తప్ప చెడు తెలియని వారుగా ఉన్నారు. ఎప్పుడైతే పండు తిన్నారో వారికి తెలివి వచ్చినట్లుగా కనబడుతుంది. అనగా పండు తినుట మూలాన శరీరములో కూడా మార్పు లేదా క్రియ జరిగి తమ దైవత్వాన్ని పోగొట్టుకొని తమ స్వంత జ్ఞానం, ఆలోచన, వివేకము మొదలగు వాటిలోనికి వెళ్ళినట్లుగా తెలియవస్తుంది. దేవుడికి చెడు చేయకపోయిన చెడును గూర్చి పూర్తిగా తెలుసు. కాని మనిషికి చెడు చేసిన తర్వాతే చెడును గూర్చి తెలియవచ్చింది. పండు తిన్నాక కూడా దేవుడు అన్నమాటను చూద్దాం. ఇప్పటివరకు అంతా దేవుని ప్రణాళిక ప్రకారమే జరిగినది గదా!

"అప్పుడు దేవుడైన యెహోవా, ఇదిగో మంచి చెడ్డలను ఎరుగునట్లు ఆదాము మనలో ఒక వంటివాడాయెను. కాబట్టి అతడు ఒకవేళ తన చేయ్యి చాచి జీవ వృక్షఫలమును కూడా తీసికొని తిని నిరంతరము జీవించునేమో అని దేవుడైన యెహోవా అతడు ఏ నేల నుండి తీయబడెనో దాన్ని సేద్యపరచుటకు ఏదేను తోటలో నుండి అతన్ని పంపివేసెను." (ఆది. కాం. 3:22,23)

మంచి ఏదో, చెడుఏదో తెలుసుకొని తనంతట తాను స్వతంత్రుడుగా నిర్ణయం తీసుకొనే శక్తి. తన బ్రతుకు తాను బ్రతకగలడని మనిషిని ఏదేను తోట నుండి బయటకు పంపాడు అనగా ఇప్పటికి మనిషి స్వతంత్రుడేనని చెబుతున్నాడు. అయితే ఆ స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగం చేయటం ఆనాడే ప్రారంభించాడు. చేసిన పనిని ధైర్యంగా ఒప్పుకొనకుండా తప్పించుకొనజూసి తను చేసిన పని తప్పని తెలుసుకొని, ఆ తప్పును ఇతరుల మీద నెట్టివేయాలని చూడటమే వారు చేసిన తప్పు. అక్కడే ప్రారంభమయ్యింది మానవుడి పతనం లేదా దేవునికి దూరమవ్వడం. పండు హవ్వ ముందు తిన్నా దేవుడు ఆమెకు యజమానిగా తన స్వరూపంలో చేసిన బలమైన ఘటములో ఉన్న ఆదామునే మొదట అడుగుచున్నాడు. పండు తిన్నారని తెలిసినా వారు ఏమి చెబుతారోనని పరీక్షించుటకే దేవుడు వారిని ప్రశ్నించుచున్నాడు.

"దేవుడైన యెహోవా ఆదామును పిలిచి నీవు ఎక్కడ ఉన్నావనెను. అందుకతడు – నేను తోటలో నీ స్వరము వినినప్పుడు దిగంబరునిగా నుంటిని గనుక భయపడి దాగుకొంటిననెను. అందుకాయన – నీవు దిగంబరివని నీకు తెలిపిన వాడెవడు? నీవు తినకూడదని నేను నీ కాజ్ఞాపించిన వృక్షఫలములు తింటివా? అని అడిగెను"(ఆది.కాం. 3:9–11)

ఇక్కడ చూచినట్లు అయితే వారు పండు తిన్నారని, భయపడి చెట్లు చాటున దాక్కున్నారని కూడా దేవుడికి తెలుసు. అయినా ఆదామును పిలిచి నేను తినొద్దన్న పండ్లు తిన్నావా? అని అడగటంలో ఉద్దేశం ఏమిటంటే. ఆదాము ఇప్పటికి తన స్వతంత్రాన్ని నిలబెట్టుకుంటాడా? లేదా? అని పరీక్షిస్తున్నాడని గ్రహించాలి. ఎందుకంటే ఇప్పటికి మనం ఏదైనా తినే వస్తువును ఒక డబ్బాలో పెట్టి వాటిని జాగ్రత్తగా చూడరా బాబు, నేను తిరిగి వచ్చాక అందులోవి నీకు పెడతానురా అని మన కుమారుడికి చెప్పి వెళ్ళితే, వాడు ఖచ్చితంగా అందులోనివి తీసుకొని తింటాడు అని తెలిసినా? ఏరా డబ్బాలో పెట్టిన స్వీటు తిన్నావా? అని మనం అడుగుతాం. బుద్ధిమంతుడైతే మౌనంగా ఉంటాడు. కొందరు ఒప్పుకొంటారు. మరి కొందరు అతి తెలివి ప్రయోగించి నాకస్సలు తెలియదు మమ్మీ అనియు, ఇంకొంచెం ముందుకెళ్ళి అక్క తినుండొచ్చు అన్ననో, తమ్ముడో, చెల్లియో తినుంటారు అని చెప్పడం చూస్తాము. ఇప్పుడు ఆదాము ఏమి చెబుతున్నాడో చదువుదాం. జాగ్రత్తగా ఆలోచిద్దాం.

"అందుకు ఆదాము – నాతో నుండుటకు నీవు నాకిచ్చిన ఈ స్త్రీయే ఆ వృక్షఫలములు కొన్ని నా కియ్యగా నేను తింటిననెను." (ఆది.కాం. 3:12).

అంటే నా భార్య ఇస్తే తిన్నాను తండ్రీ అనుంటే వేరుగా ఉండేది. కాని నాతో నుండుటకు నీవు నాకిచ్చిన ఈ స్త్రీయే ఇవ్వగా అని మాట్లాడాడు. దీనిని మరో కోణంలో ఆలోచిస్తే నేను మంచివాడినే, కానీ ఈ స్త్రీని నేను ఒంటరిగా ఉండుట నీకు మంచిది కాదనుకొని నా కిచ్చావే, ఆమె ఇస్తేనే నేను తిన్నాను గాని లేకుంటే అస్సలు తినేవాడిని కాను అన్నట్లుగా ఉంది. నేను ఇవ్వమని అడగకుండానే నీవు స్త్రీని ఇచ్చావు గనుక తినడం నా తప్పు కాదు. ఆమెను నాకిచ్చిన నీదే ఆ తప్పంతా అని తను చేసిన తప్పుడు పనిని దేవుని మీదకు నెట్టేశాడు. అసలు ఒక్కమాటలో అవును తండ్రీ నేను తిన్నాను నీకంతా తెలుసు గనుక తప్పు అయితే నన్ను క్షమించు అని అనాల్సిందే గదా! స్వతంత్రుడు గనుక అవును తిన్నాను అంటే కూడా సరిపోయేది కాని తనను తాను సమర్థించుకోవాలని ఆ తప్పును దేవునికే అంటగట్టాలని ప్రయత్నించి తప్పు చేశాడు. ఇదే ఆజ్ఞాతిక్రమంగా మనం ఆలోచించాలి.

ఇక్కడ ఇంకోక విషయం చెప్పాలి. దేవుడు వద్దన్నా ముందుగా ఆదాము తిన్నా బాగుండేదేమో. ఎందుకంటే స్వతంత్ర నిర్ణయం తీసుకున్నాడనుకోవచ్చు. కానీ తన భార్య మాట విని తిన్నాడని దేవుడు కోపగించాడు. అయినా ఆదామును శపించక, నేలను శపించాడు. కష్టపడి తినమని తననుండి దూరముగా వెళ్లగొట్టాడు. ఆ రోజే చావు అనగా దేవునితో ఎడబాటు చెందాడు. మరియు నిజంగా శరీర మరణాన్ని ఆ తరువాత పొందాడు. శరీర మరణాన్ని కూడా దేవుడు మానవులకివ్వడం, మనకు ఒకరకంగా వరమే. ఎందుకంటే మహిమ శరీరంతో నిత్యత్వాన్ని ఇచ్చాడు గదా. అప్పుడు చేసిన తప్పుకు శిక్ష విధించాడు. ఆ తప్పునే నాటి నుండి నేటి వరకు పాపం అని దేవుడు నిర్వచించుచున్నాడు.

ఇలా ఎందుకు ఆలోచించాలి అంటే ఆదాము చేసిన అతిక్రమమును బోలి మనుషులందరు ఇలాంటి పాపాన్ని చేస్తున్నారు, చేశారు గనుక, ఆదాము సమాధానం చెప్పిన తర్వాత వెంటనే హవ్వనడిగితే ఆమె "సర్పము నన్ను మోసపుచ్చినందున తింటినినెను." (ఆది.కాం. 3:13) ఆమె కూడా భూ జంతువులలో యుక్తిగలదానిగా నీవు సృష్టించిన సర్పము నన్ను మోసగించింది గాబట్టి నేను తిన్నాను లేకుంటే తినేదానినే కాదు. నా అంత మంచిది మరొకతె లేదు అన్నట్లుగా ఉంది. అదే పాపాన్ని వారి మొదటి కుమారుడైన కయీను చేశాడు. తన తమ్ముని చంపిన తర్వాత దేవుడొచ్చి హెబేలు ఎక్కడా? అని అడిగితే, నేనెరుగను నా తమ్మునికి నేను కావలివాడనా? అని అన్నాడు.

(ఆది.కాం. 4:6-9) ఇలా ప్రతివారు తను చేసిన తప్పుడు పనిని కప్పిపుచ్చుకోవడానికి, దానిని ప్రక్కవారి మీదకు నెట్టివేయడానికో ప్రయత్నించి పాపము చేయుచున్నారు. ఈ విషయం ఈ క్రింది వాక్యాన్ని చదివితే పూర్తిగా అర్థమయి తీరుతుంది. "స్వతంత్రులైయుండియు దుష్టత్వమును కప్పిపెట్టుటకు మీ స్వాతంత్ర్యమును వినియోగ పరచక దేవునికి దాసులమని లోబడి యుండుడి. అందరిని సన్మానించుడి. సహోదరులని ప్రేమించుడి, దేవునికి భయపడుడి, రాజును సన్మానించుడి (1పేతురు 2:16,17).

పైన లేఖనాన్ని బట్టి ఆలోచిస్తే మనిషి తను చేసిన తప్పును కప్పిపుచ్చుకోవటానికి ఎంతకైనా తెగిస్తాడని తెలుస్తుంది. ఈ రోజుల్లో అలాగే జరుగుతుంది గదా. తప్పు చేసినవాడిని ఏదైనా అంటే నేను చేయలేదు. కావాలంటే రుజువు చేయండి. అని మనకన్నా నోరు పెద్దది చేసుకొని దబాయిస్తాడు. ఒక అమాయకురాలిని దొంగ అని అన్నా ఏమనకుండా వెళ్ళిపోతుంది. కానీ దొంగని దొంగ అంటే అక్కడే ఒక చిన్నపాటి ప్రపంచ యుద్ధం జరుగుతుంది. తాను చేసిన పనిని తనచేత ఒప్పించడానికే దేవుడు ఏదేను వనంలో చెట్టు వేశాడని అర్థం అవుతంది. ఒకవేళ వేయకపోతే ఆదాము యొక్క నిజస్వరూపం మనకు తెలిసేదికాదు గదా!

మనకు మన పిల్లాడే కొంచెం డల్లు స్టూడెంట్ అయితే మనం ఏదో పోనిలే అని ప్రమోట్ చేసి, ఒరేయ్ నిజంగా పరీక్ష పెడితే నీవు ఫెయిల్ అయ్యేవాడివిరా అంటే వాడేమంటాడో తెలుసా? నా సంగతి నీకు పూర్తిగా తెలియదు. బాగా వ్రాసి ఇంతకన్నా ఎక్కువ ఫస్ట్ మార్కులతో పాస్ అయ్యేవాడిని నాన్నా అని అంటారు గదా! నీవు పరీక్ష వ్రాయించాల్సింది నా సత్తా ఏమిటో చూపించేవాడిని అని దబాయిస్తాడు గదా! ఇది మానవ నైజం. ఇది ఆదాము శరీరం నుండి మన శరీరంలో కంటిన్యూ అవుతూ వస్తుంది. ఆదాము కూడా అలాగే అని ఉండేవాడేమో. ఒకవేళ దేవుడు ఏదేనుతోటలో ఆ చెట్టు వేయకుండా ఉండి, పరీక్ష పెట్టకుండా ఉండి, నేను వేస్తే నీవు తిని తర్వాత తప్పు చేసేవాడివిరా అన్నాడనుకోండి. అప్పుడు ఆదాము కూడా నీవు చెట్టు వేసి ఉండాల్సింది తండ్రీ అని అనేవాడే.

ఇదంతా ముందే ఎరిగియున్న దేవుడు తన సంకల్పాన్ని నెరవేర్చుకోవాలని, తన పిల్లలమైన మనం ఎలాగైనా తనంతటి వారుగా తిరిగి ఆయన వద్దకు రావాలని ఆశించి యేసుక్రీస్తు అనే మార్గాన్ని ఏర్పాటు చేశాడు. శరీర మరణాన్ని మనకు శాపం కాకుండా ఒక వరంగా ఇచ్చాడు. ఆదాము ముందు స్వతంత్రుడిగా సరియైన నిర్ణయం తీసుకొని

పండు తిన్నాడు. ఆ తర్వాతనే తప్పు చేశాడు. గనుకనే దానికి శిక్ష వేస్తూనే దానిని మనకు వరంగా మార్చాడు. ఎందుకంటే మనం చనిపోతే మనకు నిత్య జీవం ఉంది గదా! చావు అనగా ఎడబాటు అని అర్థం. (ఫిలిప్పీ 1:23) గనుక ఆదాము తప్పుచేసిన వెంటనే దేవునికి దూరమయ్యాడు గనుక ఆ దినమే చనిపోయినట్లు. ఆ తర్వాత శరీరాన్ని తిరిగి మట్టిలోనికి చేర్చుతానన్నాడు గనుక నిత్యజీవం కోసం ఈ చిన్న జీవితంలో పరీక్షించి దానిని అనగా శరీరాన్ని చంపుతాడు. ఆ తరువాత దానిని మహిమ శరీరముగా మార్చి తిరిగి లేపుతాననేదే దేవుని అనాది సంకల్పం కదా!

ఆదాము దేవుని మీదనే తప్పును త్రోసి వేయడానికి ప్రయత్నించినప్పుడే అతనిని బయటకు వెళ్ళగొట్టాడు అతని నిమిత్తము నేలను, సర్పాన్ని శపించాడు. అయితే మరణాన్ని ప్రాప్తం చేశాడు. నిత్యజీవం కోసం నిర్ణయింపబడిన దేహం మరణానికెలా గురయిందోనని ఆలోచించాలి. నేటి జీనోమ్ శాస్త్రప్రకారంగా మానవ దేహంలోని ప్రతి కణంలో మైటోకాండ్రియా అనే దాంట్లోనుండే శరీర మరణానికి కావలసిన "డెత్ సిగ్నల్" పుట్టుకొస్తుంది అని తెలియవచ్చింది. పండు తిన్నాక శరీరంలోని ఈ కణభాగంలో మార్పు దేవుని మాట వలన ప్రారంభమయింది. అయితే అప్పుడు సుమారు వెయ్యేండ్లు బ్రతికిన నరులు 120 ॥లు దేవుడు నిర్ణయించినా ఈ రోజు 60,70 ఏండ్లకే ఎందుకు చనిపోతున్నారంటే శపించబడిన ఈ నేల దినదినం మార్పునకు, నిర్జీవానికి లోనైపోతుంది. ఆ ఆహారాన్ని తింటున్న మన శరీరం తన ఆయుష్షును మైటోకాండ్రియా వలననే దినదినం పోగొట్టుకొటుందని గ్రహించాలి. మైటోకాండ్రియాలోని ఆ భాగాన్ని తొలగించి 120 సం॥ల వయస్సును 1200 సం॥లకు పొడింగిచాలని జీనోమ్ శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తున్నారు. కానీ ఇది వారికసంభవం. ఎందుకంటే మూసేస్తే తెరిచేవాడు. తెరిస్తే మూసేవాడు ఈ నరులలో లేడు. శపించబడిన నేలలోని ఆహారమే తినాలి. మనం కలుషితం చేస్తున్న ప్రకృతి (పంచభూతాలు) లోని నీరు, గాలి, వెలుతురు మొదలైనవి కూడా మన శరీరం మీద దాడి చేసి శరీరాన్ని కృశింపజేస్తాయి. పంచభూతాలతో నిర్మించిన మానవ దేహాన్ని నడిచే భూగోళం అని చెప్పారు పెద్దలు.

ఈ మైటోకాండ్రియా స్త్రీలలో నుండి మాత్రమే పురుషులకు, స్త్రీలకు అందుతుంది. స్త్రీయే మొదట పండుతిని శరీర మార్పుకు పునాదిగా నిలిచింది. గనుక ఫలధీకరణంలో స్త్రీ అండం లేకపోతే పిండం మార్పు చెందదు గదా. అందుకే ఈ మైటోకాండ్రియాను తీసివేయాలని శాస్త్రం ప్రయత్నిస్తే పునరుత్పత్తి కార్యక్రమమే నిలిచిపోతుందని గ్రహించాలి.

పండు తినక ముందు మనిషిని తినమన్నది శాఖాహారమే సుమా. (ఆదికాండము 1:29-30) జంతువులకు శాఖాహారమే అని చెప్పాడు. పాపం తర్వాత బలి ప్రవేశ పెట్టాడు. బలి అర్పించిన మాంసాహారానికి అలవాటుపడి కూడా తన మరణశాసనాన్ని తానే వ్రాసుకున్నాడు మనిషి ఎలాగైనా శరీరం (జీవం) మరణిస్తేనే అది నిత్యజీవానికి అర్హత సంపాదిస్తుంది గదా! ఆహా! దేవుని నిత్య సంకల్పమెంత గొప్పది.

కాబట్టి ఏ విధముగా ఆలోచించినా ఏదేను వనంలో చెట్టు వేయడం వలన మకు మంచే జరిగినది. ఆ చెట్టు వేయడంలో, దాని పండ్లు తినకూడదని ముందే హెచ్చరించడములో దేవుడు న్యాయము గానే ప్రవర్తించాడని అర్థమగుచున్నది. ఆనాడు ఆదాము తప్పు చేసినా, ఈనాడు మనము తప్పు చేస్తున్నా దేవుడు కరుణా సంపన్నుడైన తండ్రి గనుక మనకు మేలు చేయుచున్నాడు. అది అర్థం చేసుకోలేని మనిషి అభ్యుదయం, విజ్ఞానం పేరుతో అర్థం, పర్థం లేని వ్యర్థమైన వివాదాలతో, తర్కాలతో తన బ్రతుకును అర్థాంతరంగా ముగించుచున్నాడు. ఇది దేవుని సంకల్పములో ఒక భాగము. ఇది మన మహిమ నిమిత్తమే దేవుడు దీనిని నియమించాడు. మొదటి మానవుడు భయపడి దానిని పోగొట్టుకున్నాడు. అందుకే యేసుక్రీస్తు ద్వారా తిరిగి దాన్ని సంపాదించుకోమంటున్నాడు దేవుడు. ఆదాము చేసిన తప్పును అతను ఒప్పుకోలేకపోయినా, మనం చేసిన తప్పు మనకు తెలుసు గనుక ఈ తప్పు నుండి విడుదల కోసం ఇప్పుడు అందరు ఆలోచించడం విజ్ఞుల లక్షణం.

## సర్పము (పాము) సైతానా!?

క్రైస్తవ సమాజాన్ని దారిమళ్ళించుటకు ప్రయత్నించిన మరో ముఖ్యమైన విషయాన్ని ఈ సందర్భంలోనే ఆలోచిద్దాం. అదే సర్పమును గూర్చి నేటి క్రైస్తవులలో అనేకులు దానిని సైతానుగా పిలవడం జరుగుతుంది. అన్యులేమో దానిని దేవతగా కొలిచి పూజిస్తున్నారు గదా. అసలు సర్పము సాతానా? అని బైబిల్ పరంగా ఆలోచించాలి. సృష్టి ప్రారంభంలో భూజంతువులన్నిటిలో ఈ సర్పము యుక్తి (తెలివి) గలదై యున్నదని దేవుడే సెలవిచ్చాడు. (ఆది.కాం. 3:1) తెలివిగలవాడే మోసం చేయగలడు గనుక సాతాను మనుషులను మోసగించడానికి పామును ఉపయోగించుకున్నది. మనిషి పుట్టుక ముందు జంతువులన్నిటిలో తెలివిగలదై జంతువులను నడిపించి ఉండవచ్చు. ఈ దేశంలోను, మన దేశంలోని అనేక విద్యాసంస్థలు, యూనివర్సిటీస్, రీసెర్చ్ సెంటర్స్ యొక్క ఎంబ్లములలో ఈ సర్పము యొక్క బొమ్మ చాలా వరకు తప్పనిసరిగా చోటు చేసుకున్నది

ఈ లోకజ్ఞానానికి, తెలివికి యుక్తికి పామునే మనుషులందరూ గుర్తుగా వాడుతున్నారు అంటే అది బైబిల్‌లో చెప్పబడినదే కదా! సత్యవేదమైన బైబిల్ ఎంత గొప్పదో ఒకసారి ఆలోచించండి. ఆదాము హవ్వలు కూడా లోకజ్ఞానంలో తెలివిగలవారయ్యారు. మాట్లాడుటకు సర్పము నోరు, దాని నాలుక అనువుగా ఉన్నదని చెప్పాలి. ఎందుకంటే హవ్వకు మానవ సర్వంలోనే వినిపించి ఉండాలి గదా! అయితే సాతాను సర్పములో దూరి లేదా సర్పాన్ని ఆవహించి మాట్లాడిందే కానీ, సర్పము సాతాను కాదు. ఎందుకనగా మోసపరచునది సాతానే గదా. సంఖ్యాకాండములో దేవుడు గాడిద ద్వారా బిలాముతో మాట్లాడినది గుర్తుకు తెచ్చుకుందాం.

"కాగా సర్వలోకమును మోసపుచ్చుచూ, అపవాది అనియు, సాతాననియు పేరు గల ఆది సర్పమైన ఆ మహాఘట సర్పము పడద్రోయబడెను. (ప్రకటన 12:9).

" వారిని మోసపరచిన అపవాది అగ్ని గంధకములు గల అగ్నిగుండములో పడవేయబడెను." (ప్రకటన 20:10). బైబిల్‌లో వ్రాయబడిన ఇంకా ఎన్నో వాక్యాధారములను బట్టి మోసము చేసేది సాతాను అని అర్థం అవుతుంది. అయితే సాతాను మోసానికి పాము సహకరించింది అంతే.

అయితే దానిని ఘటసర్పము అంటున్నాడు. దానిని ఇంగ్లీష్‌లో డ్రాగెన్ అంటారు. ఇప్పటికీ చైనా, జపాన్‌లో ఈ బొమ్మలు కనబడుతున్నాయి. వాటికి కాళ్ళు ఉంటాయి. బైబిల్‌ను బట్టి కూడా ఈ సర్పము కాళ్ళతో నడిచే భూజంతువులలో ఒకటిగా అనగా పశువుల జాతికి చెందినదిగా చెప్పబడింది (ఆది.కాం. 3:14) సాతానుతో సహకరించినందులకే అది కడుపుతో పాకేదిగా శరీర మార్పుకు (శాపానికి) గురైనది. అయితే పాము నాలుక విషయంలో నాకు చాలా అనుమానముండేది. ఆ మధ్య సైన్స్ జర్నల్‌లో చుశాను, పాముకు చాలా కాలానికి ముందు నాలుక ఒకటే ఉండేదట. తర్వాత రెండుగా చీల్చబడినది (మార్పుకు లోనైంది) అని వ్రాశారు. బైబిల్ ప్రకారం నిజమే ఎందుకంటే నాలుక ఒకటిగా ఉన్నప్పుడు మాట్లాడి మోసానికి సహకరించింది గనుక మరోసారి మాట్లాడకుండా దాని నాలుక రెండుగా చీల్చినవాడు కూడా దేవుడే అని చెప్పాలి. అందుకే ఇప్పుడు పాములన్ని బుసకొడుతున్నాయి మన మీద కోపంతో ఎందుకంటే మనవలననే వాటి మాట పడిపోయింది గదా.

మానవులకు, సర్పజాతికి దేవుడు వైరాన్ని కలుగజేశాడు గనుక అది మనలను కరవడానికి (మడిమ మీద కొట్టడం) ప్రయత్నిస్తే మనం దాని తల మీద కొట్టి చంపుతున్నాము. దేవుడు పాముతో మనకు వైరము కలుగజేస్తే, తనకు సహకరించినందుకు

సాతాను ఈ లోకంలో నాగదేవతగా దానికి ప్రమోషన్ ఇచ్చినట్లుగా కనబడుతుంది. నేడు మనదేశంలో అనేకుల చేత దేవతగా, నాగరాజుగా ప్రత్యేక పూజలందుకునే భాగ్యము సాతాను సర్పానికిచ్చినట్లుగా కనబడుతుంది. బైబిల్ ప్రకారం ఈ లోకాధికారి సాతానే గదా! ఎదో ఒకరకంగా తనను, తన వారిని పూజించేటట్లు చేసి మనలను దేవునికి దూరం చేస్తుంది. ఈ సందర్భములో మనము గుర్తుపెట్టుకోవాల్సింది ఒకటే సర్పము ఒకవిషజంతువు. ప్రకృతిలో దానివలన కూడా పర్యావరణ రక్షణకోసం ఉపయోగముందని గుర్తుపెట్టుకోవాలి. దానిని సైతానుగా మాత్రం భావించకూడదు. అలా ఎవరు చెప్పినా నమ్మకూడదు. ఉదాహరణకు దేవుడు గాడిదతో మాట్లాడించి బిలాముకు జ్ఞానోదయం లేదా బుద్ధిచెప్పాడు. దేవుడికి ఉపయోగపడ్డ గాడిదనే హెచ్చించాడు. సాతానుకు సహకరించిన సర్పాన్ని శపించాడు అంతే. దేవుడు సృష్టించిన ప్రతీదీ మంచిదే. కాబట్టి పాముసైతాన్ అనే మూఢ నమ్మకంలో నుండి బయటికి రండి. బాప్తీస్మమిచ్చు యోహాను గారు సర్పసంతానమా అంటే వారు పాముకు పుట్టిన వారు కాదు, సాతాను నా వెనుకకు పోమ్మన్న పేతురేమైనా సాతాను కాదు. పేతురులో దూరింది సైతాన్ అంతే. మనకు కలలో పాపము కనబడితే సాతాను కన్పించిందనో, మరేదో అనర్థం జరుగుతుందనుకోవడం కూడా ఒక మూఢ నమ్మకం మాత్రమేనని చెప్పాలి. దేవుని సృష్టిలోని దంతా మంచిదే అన్నాడుగదా. పాము కూడా మంచిదేకాని, సాతానుకు సహకరించి చెడిపోయింది మనలాగే.

దీనివలన మనం నేర్చుకోవల్సింది మోసం చేయడమే కాదు, మోసానికి సహకరించి నా కూడా శిక్షకు గురవుతామని గుర్తుంచుకోని అలాంటి ఆలోచనలకు కూడా తావివ్వకూడదు. తెలిసి సహకరించినా, తెలియక సహకరించినా శిక్షకు పాత్రులము ఒకరు మనల్ని మోసగించినా మనం మాత్రం వారికి మేలు చేయడం తప్ప తిరిగి మోసం చేయకూడదు. పగ తీర్చుట ప్రభువుకు మాత్రమే సాధ్యమని చెప్పాడు.

## గనుక ప్రియమైన సోదర సోదరీమణులారా!

ఇదంతా చూస్తే దేవుడు తనకు తనలాంటి స్వతంత్రులైన పిల్లలు కావాలని సంకల్పించినపుడే, ఓ దేవదూత సాతానుగా మారుతుందని, అది ఆదాము హవ్వలను మోసం చేస్తుందని, ఆ తరువాత ఆదాము తప్పు చేసి, చేయలేదని బుకాయిస్తాడని ముందే తెలిసిన దేవుడు తన సంకల్పాన్ని నెరవేర్చకొనుటకై క్రీస్తును కనుగొని ఆయన ద్వారా మనకు విమోచన నిచ్చి మనలో తనను చూసుకోవాలని జగత్తు పునాది

వేయకముందే నిర్ణయించి బైబిల్ వ్రాయించాడు. మొదట ఆదాము, ఇశ్రాయేలీయులను ఆ తరువాత అందరిని పరీక్షించుచున్నాడు. పరీక్షలో నెగ్గడానికిఅన్ని వనరులనిచ్చి తన కార్యాన్ని నడిపిస్తున్నాడు. గనుక దేవుడు అన్యాయస్థుడు కాడు.

ఏదేను వనంలో దేవుడు చెట్టు వేసి మనకు మేలే చేశాడు గనుక దాని గురించి బాధపడకూడదు. ఎందుకు వేశాడు? పండు ఉంది గనుక తింటాం అని మూర్ఖంగా ఆలోచించకూడదు. కత్తిని కనుగొని మనకిచ్చింది పండ్లు, కూరగాయలు, మనం తినే మాంసాహారాన్ని కోసుకొని తినడానికే గానీ కత్తి ఉంది గదా అని ఎదుటి వాని పీక తెగకోస్తాననో, నా పీక కోసేసుకుంటాననడం న్యాయమా? చెప్పండి. చేసిన తప్పును ఒప్పుకొని దానికి క్షమాపణ కోసం ప్రయత్నిద్దాం. జరిగిన సంగతులను ఆలోచించి బుర్ర పాడు చేసుకోకుండా, ముందు జరిగింపవలసిన పనులను జరిగించి దేవుని సంకల్పాన్ని నెరవేరుద్దాం. మహోన్నతుడైన దేవుడిని తండ్రిగా ప్రేమించి, అభిమానించి, ఆప్యాయతతో ఆయన దరికి చేరుదాం. అంతేకాని భయపడి దూరంగా పారిపోవడానికి ప్రయత్నించకూడదు. ఈ ప్రకృతిలో ఉన్నదాంట్లో ఇప్పటికి 10% శాతం మాత్రమే తెలుసునన్న శాస్త్రాన్ని నమ్ముతారో, ఈ సకల చారా-చర ప్రకృతిని 100% అప్పుడే సృష్టించి, దానిని గురించి ఏమిదాచుకోకుండా పూర్తిగా తెలియజేసిన దేవుని దృష్టితోనే అనగా ఆత్మనేత్రము లేదా మనో నేత్రములతో మాత్రమే చూడమని చెప్పి" ఉన్న వాడైన దేవునిని "లేడు" అని భ్రష్టులై పోతారో మీకే వదిలి వేస్తున్నాను.

ఆదాము పండు తినడం వలన హవ్వకు మేలు చేశాడు, మరియు దేవునికి పిల్లలు కావాలనే కోరికను తీర్చాడు (ఎఫెస్సి 1:3-6). ఎందుకంటే హవ్వపండు తిని ఆ తర్వాతనే తన కిచ్చింది. అప్పుడు ఆదాము తినకుండా నిరాకరించవచ్చుకాని దేవుని మనస్సు నెరిగి తన తన తల్లి, తండ్రియైన దేవుని విడిచియైనా తన భార్యను హత్తుకున్నాడు. తన భార్యకోసం ఏదేనును వదులుకొని, తన భార్య తప్పు చేసినా ఆమెను రక్షించడానికి తద్వారా సంతానాన్ని కని భూమిని నింపడానికి ప్రయత్నించాడు. భార్యను ప్రేమించడ మంటే ఆమెను రక్షించి పరలోకానికి చేర్చడానికి తన ప్రాణాన్ని ఫణంగా పెట్టాడు. ఇది రాబోయే కడపటి ఆదాము అయిన క్రీస్తుకు సాదృశ్యం తెలుసా? ఆ పండు తిన్నాకనే ఆదాము మనలో ఒకని వంటి వాడు ఆయెను అన్నాడు. అందుకే పండును గూర్చి మాటి మాటికి అనకుండా తన రొమ్ములో దాచుకొన్న పాపాన్ని కీర్తన గ్రంథంలో గుర్తుచేశాడు. ఇప్పుడు కూడా మనం దానినే గుర్తుచేసుకొని పాపానికి క్షమాపణ అడగాలి.

ఈ మధ్య ప్రేమించి పెళ్ళి చేసుకొన్న వారు కూడా తప్పులకో, సంసారంలోని బాధలకో తమభర్తలను లేదా భార్యలను బాధ్యులుగా చూపించి విడాకుల వరకు వెళ్ళిపోతున్నారు. ఏ ఒక్క క్రైస్తవుడు కూడా దేవుని మనస్సును ఎరుగలేక పోతున్నారు. ప్రారంభమానవుడు ఆదాము చేసిన త్యాగాన్ని మరియు కడపటి ఆదాముగా చెప్పబడ్డ క్రీస్తు తన భార్య యైన సంఘం కోసం చేసిన సిలువ బలియాగాన్ని, తమ క్రియల చేత చూపించలేక పోతున్నారు. దేవుడు ఏదేను వనంలో చెట్టు వేయుట ద్వారా ఈ సంగతి గుర్తుచేస్తూ మనలను కూడా పరీక్షకుపెట్టాడు. ఇందులో గెలిచిన లేదా పాస్ అయిన వారికి తప్పకుండా పరలోకంలో స్థానం ఉన్నది.

మన దుష్టత్వాన్ని కప్పి పెట్టుకుని దానిని ఇతరుల మీద నెట్టివేయడానికి ప్రయత్నించకూడదు. అప్పుడు ఆదాము ఒక తప్పే చేశాడు. నేడు మనం ఎన్నో తప్పులు చేస్తున్నాం. వద్దన్నది తప్పకచేసి తీరుతున్నాం. చేసినాక ఇతురుల మీద నెట్టివేయాలని చూస్తున్నాం. ఇది ఎంత భయంకరం సుమా! ఇది క్షమాపణ దొరికే కాలం అని మరిచిపోద్దు. అందుకే యేసుక్రీస్తు కృప మనకు సదాకాలము తోడుగా ఉన్నది.

మనందరికి తండ్రియైన దేవుడు, తన ఆత్మచేత మనలను ముద్రించి, మనందరము తన వాక్యపు వెలుగులో నడుచుచుండగా సహాయము చేయును గాక... ఆమేన్.

దేవుని నిజమైన రాజ్యసువార్త సేవా పరిచర్యలో

**మీ సోదరుడు**

**డా॥ బొంకూరి జాన్**

# అంజూరపు చెట్టు

సర్వోన్నతుడు, సర్వేస్వరుడైన దేవునికి ఆయన ప్రియకుమారుడైన క్రీస్తు యేసు ద్వారా పరిశుద్ధాత్మ సహాయంతో వేవేల స్తుతులు, స్తోత్రాలు సమర్పిస్తున్నాను. యేసు దేవుని కరుమారుడని నమ్మి విశ్వాసులైన క్రైస్తవులకు, యేసును నమ్మకపోయినా దేవుని దయ వలన, ఆయన ఇచ్చిన గర్భఫలముగానే మనుషులుగా లోకంలో బ్రతుకుతున్న క్రైస్తవేతరులైన సోదరీ మణులందరికి ప్రభువైన క్రీస్తునామంలో నా వందనాలు, శభమని చెప్పి వ్రాయునది.

నాటి ఆది మానవుడైన ఆదాము మొదలు కొని, నేటి ఆధునిక (హైటెక్) మానవుని వరకు తన తన కళ్ళముందు కనబడుతున్న ప్రకృతి మీద ఆధారపడి, దానిని సృష్టించిన సృష్టికర్త మీద నమ్మక ముంచపోగా, ఆయన మీద, ఆయన మాటల మీద అనుమానంతో అనేక సందేహాలను, ప్రశ్నలను కురిపిస్తున్నారు. కనపడని దేవుడు ఎంతశక్తి మంతుడో, కనబడని మాటగా ఉన్న ఆయన వాక్యము కనపడే శరీరధారిగా వచ్చినాక ఎంతటి నీతి న్యాయవంతుడో గ్రహించ లేక పోతున్నారు. క్రీస్తు నేనే సత్యమని ఎంత గట్టిగా చెప్పాడో అంతకన్నా గట్టిగా ఆయన అబద్ధికుడని అన్యాయస్థుడని నిరూపించడానికి క్రైస్తవేతరులైన నాస్తికులు, హేతువాదులు, ముస్లింలు, మనువాదులు విశ్వప్రయత్నాలు చేస్తూ విశ్వాసుల మనస్సులను గందరగోళం చేయడానికి కంకణం కట్టుకున్నారు.

మనిషి మనస్సులో ఉన్న ఆలోచనలు పసిగట్టినవాడు, సృష్టికి ముందే ఉండి ఈ సృష్టిని చేశానని చెబుతున్నవాడు, దేవుని జ్ఞానం, శక్తి అని పిలిపించుకొన్నవాడు, కరుణామయుడు, దయామయుడైన మీ క్రీస్తు ప్రభువు అన్యాయంగా అంజూరపు చెట్టును ఎందుకు శపించాడు? అది కాయలు కాసే కాలం కాదని తెలిసి చెట్టును చంపేసిన వాడు కరుణామయుడెలా కాగలిగాడు అని ప్రశ్నిస్తున్నారు. అలాగే మరి కొందరు తన శిష్యులతో మిమ్మును హింసించిన వారిని దీవించుడిగాని శపించవద్దని ఆజ్ఞాపించిన

వాడు అన్యాయంగా చెట్టును శపించినవాడు అందరికి ప్రభువు ఎలా అవుతాడని ప్రశ్నిస్తూ క్రీస్తును దోషిగా నిలబెట్టడానికి ఉత్సాహంతో ఉరకలేస్తున్నారు. అయితే దేవుని జ్ఞానాన్ని మష్యజ్ఞానం ఎన్నటికి తప్పుపట్టలేదు అని. తెలుసుకోలేకపోతున్నారు. మనుషులు వేసే ఎలాంటి ప్రశ్నలకైనా క్రీస్తే (వాక్యం /బైబిల్) జవాబు చెప్పగలడు.

దేవుని చిత్తాన్ని, దేవుని సంకల్పాన్ని, దేవుని మనస్సు నెరిగి ఆయన ఆలోచన ప్రకారంగా జీవించాల్సిన దైవాంశసంభూతుడైన ఆ దేవుని కుమారుడైన ఈ జీవుడు. తన సంకల్పానికి, తన చిత్త ప్రకారంగా మరియు తన ఆలోచన ప్రకారంగా తనకు తాను హెచ్చించుకోవాలనే ఆశతో దేవుని వైపు మరలక, దేవునిలో ఉన్న వారిని సహితము బయటకు లాగాలని అనేక ప్రయత్నాలు చేస్తూ, కొందరు హేతువాదులని, మరికొందరు నాస్తికులని భిన్నమైన అభిప్రాయాలతో చివరికి దేవుడే లేడనే అభిప్రాయానికి రావడం అనే విషయాన్ని మనం గమనిస్తూనే ఉన్నాము. ఉన్నవాడైన ఆ దేవున్ని లేనివాడిగా నిరూపించాలని లేదా దేవుడే లేడని నిరూపించడానికి ఈ మానవుడు అష్టకష్టాలు పడి విశ్వప్రయత్నాలు చేస్తున్నాడు. ఒకవైపు దేవుడు లేడని నిరూపించడానికి మనుష్యులు ప్రయత్నిస్తున్నా మరోవైపు దేవుని సంకల్పాన్ని నెరవేరుస్తూనే దేవుని లాగా ఈ భూమి పైన బ్రతికే మనుష్యులు కూడా ఉన్నారు.

దేవుని మాట ప్రకారంగా మనం దేవుని ఆలోచన చొప్పున దేవున్ని తెలుసుకొని దేవుని మనస్సెరిగి ఆయన దగ్గరకు రావాల్సిన ఈ మనిషి, ఈ విధంగా దేవున్ని కోరుకోక, తన స్వలాభం కోసం, దేవుని నమ్మడం, దేవుని దగ్గరకు రావడం అనేది చేస్తున్నాడు. ఈ మనిషి దేవుని ఆలోచనల్లోకి ఎలా రావాలో తెలుపడానికే దేవుడు యేసు క్రీస్తు బ్రతికి బోధ చేస్తున్న కాలంలో ఒక కార్యక్రమాన్ని అనగా ఒక ఉదంతాన్ని ఉదాహరణగా మనకు చూపించాడు. అదే క్రీస్తు యేసు అంజూరపు చెట్టును శపించడం. ఈ అంజూరపు చెట్టును గురించి పాతనిబంధన గ్రంథంలో ప్రతిచోట అతిప్రాముఖ్యమైన చెట్టుగా ప్రస్తావిండం తెలుస్తుంది. అప్పటి కాలంలో ఇది అతి ప్రాముఖ్యమైన చెట్టు. అంజూరపు చెట్టు యొక్క ప్రాముఖ్యత ఎంటంటే

1. అంజూరపు పండ్లు కాసే కాంలోనూ కాస్తాయి. అకాలంలోనూ (కాలం కాని కాలం) కాస్తాయి.(ప్రకటన 6:13, నహూము 3:12)

2. అంజూరపు పండ్లు తింటే ఆకలి కాదు.

3. అంజూరపు పండ్ల ముద్దను మరణకరమైన రోగకారకమైన పుండ్లకు కడితే ఆరోగం బాగు అయి మనిషి స్వస్థపడుతాడు.

ఈ అంజూరపు చెట్టును యేసు ఒకసారి శపిస్తాడు. దాని వెనుక గల (అంజూరపు చెట్టును శపించడానికి) దేవుని ఉద్దేశ్యం ఏమిటని ఆలోచిస్తే.

ఆయన యెరుషలేమునకు వచ్చి దేవాలయములో ప్రవేశించి, చుట్టూ సమస్తమును చూచి, సాయంకాలమైనందున పండ్రెండుమందితో కూడా బేతనియకు వెళ్ళెను. మరునాడు వారు బేతనియనుండి వెళ్ళుచుండగా ఆయన ఆకలికొని ఆకులు గల ఆంజూరపు చెట్టును దూరమునుండి చూచి, దానిమీద ఏమైననూ దొరుకునేమోనని వచ్చెను. దానియొద్దకు వచ్చి చూడగా ఆకులు తప్ప మరేమియు కనబడలేదు. ఏలయనగా అది "అంజూరపు పండ్ల కాలము కాదు" అందుకాయన ఇకమీదట ఎన్నటికిని నీ పండ్లు ఎవరును తినకుందురు గాక అని చెప్పెను. ఇది ఆయన శిష్యులు వినిరి.

(మార్కు 11:11–14). – సాయంకాలమైనప్పుడు ఆయన పట్టణములోనుండి బయలుదేరెను. ప్రొద్దున వారు మార్గమున పోవుచుండగా ఆ అంజూరపు చెట్టును వేళ్లు మొదలుకొని యెండియుండుట చూచిరి. (మార్కు 11:19–21)

పైన చెప్పబడిన వాక్యంలో అది అంజూరపు పండ్లు కాలము కాదు అని ఇంత చక్కగా వ్రాయబడిన ఈ మాటను బట్టి నాస్తికులకు, హేతువాదులకు వచ్చిన సందేహం. ప్రశ్న ఏంటంటే అది పండ్లకాలం కాదని తెలిసిన యేసు పండ్లు వెతకడం ఎంత తప్పు అని ఇంకా ఒకవేళ అది పండ్ల కాలం అయితే, అప్పుడు ఆ చెట్టుకు పండ్లు లేకపోతే ఆ చెట్టును శపిస్తే అర్థముంది కాని,కాసే కాలం కానప్పుడు శపించడం ఏంటని వీళ్ళ సందేహం. యేసు ఏది చేసినా అనాలోచితంగా చేయడు. ప్రభువు అన్యాయస్తుడు కాదు. ఆయన జ్ఞానవంతుడు, రక్షకుడు, కరుణామయుడు ఇది నిజం. మరి రక్షకుడు, కరుణామయుడైన యేసు ప్రభువు కాలం కాని కాలంలో ఆ చెట్టు పండ్లను వెతకడం, ఆ చెట్టున శపించడం ఏమిటి? అలా యేసు శపించడానికి వెనుక గల కారణం ఏమిటనియు ఆయన (యేసు) ఇంకా, ఆయన మనకు తండ్రియైన దేవుని ఉద్దేశం ఏమిటని జాగ్రత్తగా బైబిల్ ద్వారానే గమనించగలిగితే అప్పుడు అసలు సంగతి అర్థమవుతుంది.

యేసు అనగా – రక్షకుడు. ఇంతకు దేనికి రక్షకుడు. ఎవరికి రక్షకుడు? అంటే ఆయన మనుష్యుల్ని రక్షించడానికొచ్చాడు. అదే విధంగా సృష్టిని కూడా రక్షించేవాడు ఆ యేసు ప్రభువే. ఎందుకంటే ఈ సృష్టిని సృష్టించింది కూడా ఆయనే గనుక ఆయనకు సమస్తము తెలుసు. ఏ చెట్లు ఎప్పుడు కాస్తుందో, ఏది ఎప్పుడు, ఏ కాలంలో కాయదో తెలుసు. ఇన్ని తెల్సిన ఆ యేసు ప్రభువు పండ్లు కాయని కాలంలో ఆ చెట్టుని శపించడంలో

సరైన కారణం ఉండే తీరుతుంది. ఆ కారణం, దాని వెనుక గల ఉద్దేశ్యం ఆజ్ఞానంతో మనము అర్థం చేసుకోలేకపోతున్నాం అంతే. యేసు చెట్టును శపించడానికి వెనుక గల ఉద్దేశ్యం ఏమిటంటే.

ఒక మనిషి తన తోటలో చెట్టును ఎందుకు పెట్టుకుంటాడు. అది పండ్లియాల్సిన కాలంలో పండ్లియ్యాలనే ఉద్దేశ్వంతో పెడతాడు. మరి ఆ చెట్టు పండ్లియ్యకపోతే? ఆ చెట్టును పెంచిన యాజమాని ఏం చేస్తాడు? నరికేస్తాడు. దేవుడైతే ఏం చేస్తానని చెబుతున్నాడనే విషయాన్ని గురించి చూస్తే – (మత్తయి 3:10; 7:15–23) – "ఇప్పుడే గొడ్డలి చెట్టు వేరున ఉంచబడియున్నది. గనుక మంచి ఫలము "ఫలించని ప్రతి చెట్టును" నరకబడి అగ్నిలో వేయబడును"...

ఫలింపని ప్రతి చెట్టును నరికేస్తానంటున్నాడు. "మంచి ఫలము" ఫలించని ప్రతి చెట్లను కూడా నరికేస్తాడు. ఫలించడమే కాదు. ఫలించే ఫలమనేది మంచిది ఉ ండాలంటున్నాడు. అనగా కారు ద్రాక్షాలు గాని, పుచ్చిపోయినపురుగులు పట్టే ఫలాలను కూడా ఇవ్వని చెట్టు అని అర్థం.(మత్తయి 7:15–20)

దేవుని సంకల్పం ప్రకారంగానే కాదు ఒక మనిషిగా కూడా మనం నాటిన చెట్టు నుంచి మంచి ఫలాలనే కోరుకుంటాం. అలా మంచి ఫలాలను ఇవ్వవకపోతే ఆ చెట్టుకి కావాల్సినంత ఎరువు పెట్టి, నీళ్ళు పోసి పెంచడమెందుకులే అనుకుంటాము. యేసు చెప్పినఇంకొక ఉపమానం చూస్తే.

మరియు ఆయన వారితో ఈ ఉపమానము చెప్పెను – ఒక మనుష్యుని ద్రాక్షతోటలో అంజూరపు చెట్టొకటి నాటబడి ఉండెను. అతడు దాని పండ్లను వెదక వచ్చినప్పుడు "ఏమియు దొరకలేదు" గనుక అతడు ఇదిగో మూడేండ్లనుండి ఈ పండ్లు వెదక వచ్చినపుడు "ఏమియు దొరకలేదు" గనుక అతడు – ఇదిగో మూడేండ్లనుండి ఈ అంజూరపు చెట్టున పండ్లు వెదక వచ్చుచున్నాను. గాని యేమియు దొరకలేదు. దీనిని నరికివేయుము. దీనివలన ఈ భూమియు ఏల వ్యర్థమై పోవలెనని ద్రాక్ష తోటమాలితో చెప్పెను. అయితే వాడు అయ్యా "నేను దాని చుట్టూ త్రవ్వి – "యెరువు" వేయమట్టుకు ఈ సంవత్సరము కూడా ఉండనిమ్ము" అది ఫలించిన సరే, లేనియెడల నరికివేయుదునని అతనితో చెప్పెను.(లూకా 13:6–9)

పైన రాయబడిన ఈ వాక్యం దేవుడు చెట్లను గూర్చి రాయించలేదని ఇది మన (మనుష్యుల) కోసమే రాయించాడని మనం గ్రహించాలి. ఇక్కడ మనం వాక్యాన్ని బాగా గమనిస్తే.

యజమాని = వ్యవసాయకుడు = దేవుడు

తోటమాలి = మంచికాపరి = యేసు

ద్రాక్షతోట = క్రైస్తవులు

కరుణామయుడైన యేసుప్రభువు నిర్థాక్షిణ్యంగా చెట్టును ఎందుకు శపించాడో, తన శిష్యులైన మనలను ఎందుకు శపించకూడదన్నాడో బైబిల్‌లోని సంధర్భాన్ని, కాలాన్ని బట్టి చదివితే సులువుగా అర్థంచేసుకోగలము. తప్పుపట్టాలనే ఉద్దేశ్యం ఉన్నవాడికి నిజం అస్సలు మనస్సు కెక్కకే ప్రతిదాన్ని అనుమానంతో చూస్తాడు. నేటి వైద్యశాస్త్రాన్ని బట్టి అదో ఫోబియా అని చెప్పవచ్చును. యేసు చెట్టును శపించిన కాలం పాతనిబంధన లేదా ధర్మశాస్త్రం అమలులో ఉన్న కాలము. దేవుడు ఇశ్రాయేలీయులకు ఇచ్చిన విధి రూపకమైన ఆజ్ఞలలో వారిని హింసించిన వారిని హింసించవచ్చును అనగా కంటికి కన్ను, పంటికి పన్ను, ప్రాణానికి ప్రాణం అనే ఆజ్ఞ అమలులో ఉన్నది. యేసుక్రీస్తు శరీరమును బట్టి దావీదు సంతానము అనగా యూదుడు. అతను ఆశపడి, ఆకలితో చెట్టు దగ్గర కెళ్ళినప్పుడు అది పండ్లు ఇవ్వనందుకు ఎంతబాధపడ్డాడో అందుకే కోపంతో శపించి చంపేశాడు. అయినా అది చెట్టు మాత్రమే మనిషి కాదని గుర్తుంచుకోండి పైగా మనకు బుద్ధిరావడానికి ఆ పని చేశాడని బుద్ధి తెచ్చుకొని భయభక్తులతో జీవనయానాన్ని కొనసాగించండి.

ఇక నేటి కాలంలో (క్రీ॥శ॥) ఉన్న వారందరు దేవుని పిల్లలే (నమ్మినా నమ్మక పోయినా) గనుక పొరుగువారిని ప్రేమించాలి. ఇది క్రీస్తు తన రక్తంతో వ్రాసిన శ్రేష్టమైనది, నేడు ప్రపంచ దేశాలలోని ప్రజలందరికి ఆమోద యోగ్యమైన ఆజ్ఞ. కంటికి కన్ను, పంటికి పన్ను అనే ఆజ్ఞ ఇప్పుడు చెల్లదు. దాన్ని కొట్టివేసి ప్రేమ సందేశాన్నిచ్చాడు గనుకనే మనల్ని హింసించిన వారిని తిరిగి హింసించక క్షమించి (ప్రేమించి) వారిని శపించక, దీవించి తీరాలి. ఇది సిలువ వేయబడిన క్రీస్తు బోధ, మార్గం ఈ బోధ ద్వారానే ప్రపంచానికి తీర్పు జరుగుతుంది. (రోమా 2:16, 25,26).

" నేను నిజమైన ద్రాక్షావల్లిని, నా తండ్రి వ్యవసాయకుడు. నాలో ఫలింపని ప్రతి తీగెను ఆయన తీసి పారవేయును; ఫలించు ప్రతి తీగె మరి ఎక్కువగా ఫలింపవలెనని దానిలో పనికిరాని తీగెలను తీసివేయును. నేను మీతో చెప్పిన మాటను బట్టి మీరిప్పుడు పవిత్రులైయున్నారు. నాయందు నిలిచి యుండుడి,.........ఎవడైనను నాయందు నిలిచియుండని యెడల వారు తీగెవలె బయట పారవేయబడి యెండిపోవును మనుష్యులు అట్టివాటిని పోగుచేసి అగ్నిలో పారవేతురు" (యోహాను 15:-1-6).

ఈ వాక్యాన్ని పూర్తిగా ఆలోచించి చదివినట్టయితే మనకు అర్థమవుతుంది. చెట్టును తోటలో చక్కగా ఎరువు వేసి పెంచాడు. మూడేళ్ళు ఆ పండ్లకోసం వెదకాడు ఆ యజమాని, కాని పండ్లు మాత్రం అతనికి దొరకలేదు. కాబట్టి వెంటనే ఆ చెట్టును నరికివేయమన్నాడు. ఇది దేవుని స్వభావం. చెట్టు ఫలించలేదంటే నరికివేయడమే. అందుకే ఇశ్రాయేలీయుల్నిబాగా పెంచాడు. వారు మారలేదు. దేవునికి లోబడలేదు. అయినా ఇంకా మారతారేమోనని అవకాశమిచ్చాడు కాని మారలేదు. అంటే దేవునికి లోబడలేదు. కాబట్టి నాశనం చేశాడు. (ఇక్కడి చెట్టు పరిస్థితి కూడా అంతే. పండ్లు కాస్తుందేమోనని మూడేళ్ళుగా చూసినా పండ్లివ్వకపోయేసరికి దానిని నరికివేయమన్నాడు నరికి వేయడానికి బదులు ఎండిపోయేటట్లు చేశాడు అంతే).

కాని క్రైస్తవుల విషయానికి వస్తే తోటమాలి, మంచికాపరియైన యేసుక్రీస్తు ద్వారా ఒక మంచి అవకాశం క్రైస్తవులకు దక్కింది. చెట్టు ఫలించకపోయినా ఇంకా ఫలిస్తుందేమోనని ఇంకో సంవత్సరం మట్టుకు సమయాన్ని అడిగి, దాని చుట్టూ త్రవ్వి. ఎరువు వేస్తానన్నాడు. అప్పటికీ ఫలించకపోతే నరికివేయమంటున్నాడు.

యేసు బోధ చేస్తున్న కాలంలో ఒకనాడు బేతనీయ నుండి యోరూషలేమునకు వెళ్తున్నప్పుడు ఆయనకు ఆకలి వేస్తే ఆ దారిలోనున్న అంజూరపు చెట్టు దగ్గరకి వెళ్ళి పండ్లు వెదకాడు. కాని పండ్లేమి దొరకలేదు. ఎందుకంటే అది అంజూరపు పండ్ల కాలము కాదు. అయినా యేసు ఆ చెట్టును శపించాడు. ఎందుకు ఆయన ఈ అంజూరపు చెట్టును శపించాడంటే దానికి కొన్ని ప్రత్యేకతలున్నాయి.

1. ఈ పండ్లు తింటే ఆకలి కాదు
2. ఈ అంజూరపు చెట్టు అది కాసే కాలంలోనూ పండ్లిస్తుంది.
   ఇంకా అది కాయని కాలంలో కూడా (ఆ కాలంలో కూడా) పండ్లనిచ్చే లక్షణం దీనికుంది.
3. ఆకలి అనే రోగంతో పాటు అనేక రోగాలకు కూడా అది అద్భుతమైన ఔషదం!.

కాబట్టి యేసు పండ్లకాలం కానప్పుడు ఆ చెట్టు యొక్క పండ్లను వెదికాడు. అది పండ్లివ్వక పోయేసరకి దానిని శపించాడు. కొన్ని చెట్లను ఉదా॥ మామిడి చెట్టు అయితే అది కాసే కాలంలోనే అనగా వేసవికాలంలోనే పండ్లిస్తాయి. కాని యేసు శపించింది అంజూరపు చెట్టును. దీనికి కాసే కాలంలోను మరియు కాయని కాలంలోను మరియు పండ్లనిచ్చే గుణం ఉంది. అనేది మనం మర్చిపోవద్దు.

అయితే నీ కోటలన్నియు "అ కాలపు పండ్లు గల అంజూరపు చెట్టువలె" ఉన్నవి. ఒకడు వాటిని కదిలింపగానే పండ్లు తినవచ్చిన వాని నోట పడును. (నహూము 3:12)

పెద్దగాలి చేత ఊగులాడు అంజూరపు చెట్టునుండి ఆకాలపు కాయలు రాలినట్టు, ఆకాశ నక్షత్రములు భూమిమీద రాలెను. (ప్రకటన 6:13)

పైన చెప్పబడిన రెండు వాక్యాలలోనూ అకాలంలో పండ్లనిచ్చే (కాయని కాలం) అంజూరపు చెట్టు యొక్క పండ్లు ఎలా ఉంటాయో తెలుస్తుంది. పాతనిబంధనలోని నహూములోనైతే ఒకడు (అతడు యేసే) అంజూరపు పండ్లను తినవచ్చి వాటిని కదలింపగానే ఆ పండ్లు సరాసరి నోట్లో వచ్చి పడేంత విపరీతంగా ఉంటాయి అని వివరిస్తుంటే. కొత్త నిబంధన కాలంలోని ప్రకటనలో అకాలంలో కాసే అంజూరపు చెట్టు పండ్లతో పోలుస్తూ ఆకాశం నుండి రాలుతున్న నక్షత్రాలను గురించి చెప్పబడింది.

అకాలంలో కాసే అంజూరపు పండ్లు ఈ విధంగా అనగా విపరీతంగా కాస్తాయనే విషయం తెల్సిన అ ప్రభువైన యేసుక్రీస్తు ఆ కాలంలోనే పండ్లను వెదకాడు. కాని ఆ చెట్టు మాత్రం పండ్లనివ్వలేదు. తాను సువార్తను ప్రకటించిన మూడున్నర (3.1/2) సం॥లు ఆదారిలో క్రమంగా వెళ్ళి వస్తున్న వాడు గనుక కాసే కాలంలో కాయలేదు, కాయని కాలంలో కూడా కాయలేదు. అందుకే ఆయన ఆ చెట్టును శపించాడు. మరుసటి దినానికే అది ఎండిపోయింది. యేసు అంజూరపు చెట్టును శపించే కాలానికీ ముందే బాప్తిస్మమిచ్చు యోహాను గాని ద్వారా ఫలించని ప్రతి చెట్టును నరికివేస్తానని, గొడ్డలి చెట్టు వేరున ఉంచబడిందనే (మాట) విషయం తెలిపాడు (మత్తయి 3:10)

అంజూరపు చెట్లు పండ్లివ్వక ఎలాగైతే శపించబడిందో అలాగే మనము కూడా మంచి పండ్లనివ్వకపోతే మన పరిస్థితి కూడా అంతే.

ఇక్కడ ఒక చెట్టును ఉదా॥గా చూపించి మన గురించే దేవుడు రాయించాడు. మరి మనిషిగా, ఈ లోకంలో దేవుని బిడ్డలముగా, దేవుని రాజ్యములో (సంఘం) మనం ఎలాంటి పండ్లనివ్వాలి?? (ఆ ఫలాలు ఎలాంటివై ఉండాలి?)

దేవుని ఆత్మఫలమేమనగా ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వీకము, ఆశానిగ్రహము. (గలతీ 5:22).

ఇవి మన నుండి దేవుడు కోరుకునే ఫలాలు. ఇలాంటి ఫలాలను ఫలించి దేవుని ఆకలిని తీర్చాలి. మొదటి ఫలమే "ప్రేమ"

ఈ ప్రేమ మనలో ఎలా ఉండాలంటే నిన్ను వలె నీ పొరుగువారిని ప్రేమించాలి. నీ పొరుగు వారు నిన్ను ప్రేమించకపోయినా నువ్వు వారిని బేషరతుగా(Un-Canditional

Love) ప్రేమించాలి. ఎంత అనగా దేవునంత గొప్పదై ఉండాలి మనలో ప్రేమ.(1యోహాను 4:7-10) అందుచేతనే ఇక్కడ మనల్ని ఆకాలంలో పలించే అంజూపు చెట్టుతో పోల్చాడు (2 తిమోతీ 4:1-8) వాక్యాన్ని ప్రకటించి దేవుని బిడ్డలముగా, పరిశుద్ధులముగా బ్రతుకుతూ, మన తండ్రియైన దేవుని మరియు యేసుక్రీస్తు యొక్క ఆకలిని తీర్చాలి. అలా చేయకపోతే యేసు ఎలాగైతే ఆ అంజూరపు చెట్టు ఫలాన్ని ఇవ్వకపోతే శపించాడో, అదే పరిస్థితి మనకు కూడా సంభవిస్తుంది. తన కాలంలో ఫలించాల్సిన ఇశ్రాయేలీయులు ఎన్ని అవకాశములు ఇచ్చినా ఫలించలేదు. కాబట్టి నరికేసాడు. ఇశ్రాయేలీయులు ఎలా అంతమైపోయారో పాతనిబంధనలో చూస్తాము (చదివాము).

ఇప్పుడు మనం కాసే కాలంలో (యవ్వనం కాలంలో) కాయకపోయినా. అకాలంలోనైనా అనగా ఏదోఒక సమయంలోనైనా ఫలించాలని రక్షకుడైన క్రీస్తు యేసు ద్వారా మనకు ఇంకా ఎంతో అవకాశాన్నిస్తున్నాడు. మనం ఫలించేకాలంలో ఫలించకపోయినా, అకాలంలోనైనా ఫలించి క్రీస్తు ఆకలి తీర్చాలన్నదే దేవుని కోరిక.

కాసే కాలంలోనూ కాయకుండా, కాయని కాలంలోనూ కాయకుండా (పండ్లివ్వకుండా) ఉన్న ఆ చెట్టు పరిస్థితి ఏమైందో మనం చదువుతున్నాం. అలాగే ఇంత అవకాశమిచ్చినా, అటు సమయమందును, అసమయమందును ఫలించకపోతే (దేవునికి పనిచేయకుండా, దేవుని బిడ్డలాగ జీవించకపోతే) మన పరిస్థితి కూడా ఇంతే అవుతుందని గుర్తుంచుకొని మంచి ఫలాన్ని ఇవ్వాలి. అంతేగాని అద్భుతాలు, స్వస్థతలు, శారీరక మేలులను (చెడుఫలాలను) గూర్చిన సువార్త గాక, ఆత్మలను రక్షించే దేవుని రాజ్య రక్షణ సువార్తను మాత్రమే ప్రకటించాలి.అలా చేయకపోతే మనముందున్న ఇశ్రయేలీయుల పరిస్థితి ఏమైందో మనకు కూడా అలాగే జరుగుతుందని, మనకు బుద్ధి కల్గుటకే వారి గురించి మరియు అంజూరపు చెట్టును గురించి రాయించాడని తెలుసుకోవాలి.

యేసు ఆ ఆంజూరపు చెట్టును ఎందుకు శపించాడో. దాని వెనుక ఉన్న ఉద్దేశ్యం తెలిస్తే ఆయన చేసిన దాంట్లో న్యాయం ఉందని తెలుస్తుంది. కాబట్టి దేవుడు రాయించింది చెట్ల కోసం కాదని, ఉదాహరణగా చూపిస్తూ, ఉపమానరీతిలో మన గురించే చెప్తున్నాడని గ్రహించి, మంచి ఫలాలు ఇస్తే రాబోవు ఉగ్రత నుండి తప్పించుకోగలము. " దుష్టుల ఆలోచన చొప్పున నడువక పాపుల మార్గమున నిలువక అపహాసకులు కూర్చుండు చోటను కూర్చుండక, యెహోవా ధర్మశాస్త్రమునందు

ఆనందించుచు దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు. అతడు నీటికాలువల యోరను నాటబడినదై ఆకు వాడక తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలె నుండును."(కీర్తన 1:1–3).

నువ్వు వేసిన ఏ విధమైన చెట్టు అయినా అది పండ్లిచ్చే కాలంలో పండ్లనివ్వకపోతే నువ్వే నరికేసినప్పుడు, నిన్ను చెట్టుగా పెట్టినవాడు, నువ్వు సరిగ్గా ఫలించకపోతే ఖచ్చితంగా నరికేస్తాడు. ఆ అధికారం ఆయనకు ఉంది. ఆయన చెట్టును శపించడానికి వెనుక గల ఉద్దేశం ఇది. అంతేగాని ఆయనకు తెలియక కాదు, ఆయన తప్పు చేసాడని అంతకన్నా కాదు. ఆయన మహా జ్ఞాని, ఆయన మనిషిగా జీవించినప్పుడు కూడా ఎదుటి మనిషి ఆలోచనల నెరిగి వారిని హెచ్చరించినవాడు. జరిగినది, జరగబోయేది కూడా చెప్పగలిగిన ప్రవక్త కూడా. మనకు జ్ఞానం, వివేచన, బుద్ధి కలుగజేసి దేవునిలో ఫలింపజేయడానికి దివి నుండి భువికి దిగివచ్చిన వాడు.

ఆయన కూడా ఒక చెట్టులాగ ఫలిస్తాడని తన ఆకులు, పండ్లతో అనేకులకు స్వస్థత కలుగజేస్తాడని కూడా అదే దేవుని వాక్యంలో వ్రాయించాడు. (యెహేజ్కేలు 47:12, ప్రకటన 22:1–5). ప్రభువైన యేసు దానిని నెరవేర్చాడు. ఇప్పటికీ నెరవేర్చుతున్నాడు. కాబట్టి సమయమందును, అసమయమందును అనగా కాలంలోను, కాలంకాని కాలంలోనూ (2 తిమోతి 4 : 1–5). మనము కూడా ఫలించి దేవుని ఆకలి తీర్చాలి.

# " దేవుని సృష్టిలో చెట్లకున్న విశిష్టత!?"

నేటికీ మానవనేత్రాలకు అంతుచిక్కని ఈ అందమైన, అపురూపమైన ప్రకృతిలో చెట్లకు ఒక ప్రత్యేకమైన స్థానమున్నది. దేవుడి సృష్టిలో ఈ భూగోళాన్ని మానవ నివాస యోగ్యమైన దానిగా చేసిన క్రమంలో చెట్లే ప్రధమ స్థానాన్ని ఆక్రమించుకొన్నాయి. ఆ తర్వాతనే చలించే జీవరాశుల సృష్టిని చేశాడు. ఆ తర్వాత మానవ ఆ కారాన్ని నిర్మించి దాంట్లోకి దేవుడే (తనలోని ఒక భాగము) ప్రవేశించాడు.

దేవుడు తానుకట్టుకొన్న ఇల్లు అయిన మన దేహములోనికి ప్రవేశింపకముందే తన ఇంటితో పాటు, తాను మనిషిగా కొద్దికాలం జీవించడానికి అన్ని వసతులు కల్పించాడు, నీరు, వెలుగు చీకటి, ఆహారం (శాఖాహారం - మాంసాహారం) కలుగజేసాడు. ఇది ఆదికాండం 1,2 అధ్యాయాలలో మనం చదివి గ్రహించవచ్చు.

అయితే మనిషి చలించే జలచరాలు, భూచరాలకిచ్చిన ప్రాధాన్యతను చలనం లేని జీవరాశులైన చెట్లకివ్వక పోవడం అత్యంత విచారకరం, జీవం చలించే ప్రాణులైన వాటిలోనే ఉందనుకొని జీవహింస చేయరాదని, శాఖహారమేమేలని నేడు అనేకులు ప్రచారం చేయుచున్నారు. కాని దేవుడు చెప్పిన సంగతులను లేదా దేవోక్తులను మతపరమైనవని భావించి, మతం మత్తులో మతి చలించి, దినదినము పిచ్చోడై పోతున్నాడు. కవులు మాత్రం ఎందుకో సకల చరా-చర జీవరాశులని సంబోదించి చలించలేని చెట్లలోను జీవం ఉందని తమకావ్యాలలో, కథలలో వ్రాశారు. చెట్లలో జీవముందని దేవుడు సుమారు 3500 సం॥ల క్రితమే తన కుమారుడైన మోషె ద్వారా అదికాండములో వ్రాయించినా, 19వ శతాబ్దము వరకు మానవుడు తెలుసుకోలేక పోయాడు. చెట్లకు జీవమున్నదని మన భారతీయుడైన శాస్త్రవేత్త జగదీశ్ చంద్రబోస్ గారు ఋజువు చేసాకనే ప్రతి మనిషి మనోనేత్రాలు తెరుచుకొన్నాయి.

ప్రకృతి తన క్రమం తప్పి, వర్షాలు పడక, నీటి ఎద్దడి కలిగినప్పుడు, మంచు ఖండాలు కరిగి మానవ మనుగడ దెబ్బతింటుందని గ్రహించి, గ్లోబల్ వార్మింగ్‌కు, కాలుష్యానికి కారణం, చెట్లు తగ్గడమేనని తెలుసుకొన్నాడు. మనిషి తప్పు చేశాక తప్పని తెలుసుకొంటున్నాడు. దేవుడు తప్పుచేయక పోయినా తప్పు ఎలాగుంటుందోనని ఉదాహరణలతో ముందే సర్వమానవాళిని హెచ్చరించాడు. మరో ఫ్రెంచి శాస్త్రవేత్త జాక్విస్ బెన్ విస్తే ప్రకృతిలోని ప్రతి పదార్థానికి జీవముందని తన పరిశోధనలో ఋజువు చేసి ప్రత్యేకంగా దానికి జ్ఞాపక శక్తి ఉందని, అందులో నీటికి కూడా జ్ఞాపకశక్తి ఉందని ఋజువు చేశాడు.

## చెట్లు మాట్లాడుతాయా? వాటికి జీవముందా?

ఇందంతా దేవుడు బైబిల్‌లో ఎప్పుడో చెప్పాడు. ఆయన మాట ఈ సృష్టిని చేస్తే ఆ మాటలో జీవమున్నది గనుక ప్రకృతిలోని ప్రతి పదార్థానికి జీవమున్నది. (యోహాను 6:68, యెషయా 1:2,3; మీకా 1:3, యోబు 28 అధ్యాయం,కీర్తన 48వ అధ్యాయం) ప్రకృతి దేవుని మాటను, మనిషి మాటను కూడా వింటుందని కూడ దేవుని వాక్యంలో అనేక రెఫరెన్సులున్నాయి. దానిని బట్టి ఏనాడో దానిని బైబిల్‌ను స్వంతం చేసుకొన్న యూదులు, ఆ తర్వాత క్రైస్తవులలో అనేకులు శాస్త్రవేత్తలై ప్రకృతిని పరిశోధించి, ఈనాడు ప్రతి వస్తువును, వాహనాలను కనుగొన్నారు. ఆనకట్టలు కట్టారు, విద్యుత్తును కనుగొన్నారు. కంప్యూటర్‌ను, ఎలక్ట్రానిక్స్ వస్తువులను కనుగొని నేడు వింతలు చూపిస్తున్నారు.

ఇక అసలు విషయాని కొస్తే ఇంతవరకు శాస్త్రవేత్తలు ఇంకా కనుక్కోలేని ఒక గొప్ప సంగతిని (నా వద్ద నున్న శాస్త్ర సమాచారాన్ని బట్టి) మీ ముందుంచుచున్నాను. అదే చెట్లు మాట్లాడుకొంటాయనే విషయం. ఇంత వరకు దేవుడు బైబిల్ ద్వారా చెప్పినవి మాత్రమే ఎన్నోరుజువులతో సహా నెరవేరాయి. అంటే బైబిల్ సత్యం అనే దిశలోనే శాస్త్రవేత్తల ప్రయోగాలు సాగుతున్నాయి. సాగాయి కూడా. ఇప్పుడు దేవుడు క్రీ॥పూ॥ సుమారు 700 సం॥లు క్రితమే తన ప్రవక్తయైన యెషయా ద్వారాను, అంతకు ముందే క్రీ॥పూ॥ సుమారు 1100 సం॥ల క్రితము న్యాయాధిపతుల గ్రంథకర్త ద్వారా చెప్పిన మాటలు చదువుదాం. ఇకనుండైనా మనుషులు బైబిల్‌ను మత దృష్టి, అందులో విదేశీ మత మనే దృష్టితో కాక సర్వ మానవాళి బ్రతుకు పుస్తకం మరియు మానవునికి దేవుడిచ్చిన ధర్మశాస్త్రం అని నమ్మితేనే బాగుపడుతారు.

“భూలోకమంతయు నిమ్మళించి విశ్రమించుచున్నది జనములు పాడసాగుదురు. నీవు పండుకొనినప్పటి నుండి నరుకు వాడెవడును మా మీదికి రాలేదని నిన్నుగూర్చి తమాల వృక్షములు, లెబనాను, దేవదారు వృక్షములు హర్షించును” (యెషయా 14:7,8).

పై వాక్యభాగములో బబులోనురాజు ఎంతటి కౄరుడో, అతనిని గూర్చి అపహాస్య గీతమెత్తి పాడుమని చెప్పిన దేవుడు, అతడు పండుకున్నపుడు తన రాజ్యంలోని చెట్లు హమ్మయ్య మనల్ని నరకడానికి నరుడెవడు మన మీదికిరాడని చెప్పుకొని సంతోషించినట్లు చెప్పాడు. అంటే ఉదయకాలము మనిషి లేచి గొడ్డలి పట్టుకొని అడవిలోనికి ప్రవేశింపగానే చెట్లు ఒకదానితో ఒకటి మాట్లాడుకొంటాయని చెబుతున్నాడు వాటిని సృష్టించిన దేవుడు. అంటే ప్రక్కనున్న చెట్టుతో మరో చెట్టు అదిగో ఆ దుర్మార్గుడొస్తున్నాడు ఈ రోజు నన్ను నరుకుతాడా? నిన్ను నరుకుతాడా? అని మాట్లాడుకొంటు బాధపడు తున్నాయని అర్థమగుచున్నది. వాటికి భాషలేదని మనిషి అనుకొంటున్నాడు గాని చెట్లకు వాటి భాష వాటికుందని ఇప్పడు గ్రహించాలి. అలాగే మనకు వినబడుతున్న జంతువుల అరుపులు కూడా వాటి బాషేనని గ్రహించి తీరాలి.

ఇప్పుడు చెప్పండి గడ్డిని, చెట్ల ఆకులను, పురుగులను, చిన్న జంతువులను, తినే జంతువులను తమ ఆహారంగా తింటున్న మనుషులతో మాంసాహారం మానండి. జీవహింస మానండి అని, ఇది దేశభక్తి అని అంటున్నారు నేడు చాలా మంది. అయితే చెట్టు ఆకును తెంపినా, కొమ్మ నరికినా అది ఏడుస్తుంది గదా అది జీవహింసకాదా? అని ఆలోచించండి. మనం తినే కూరగాయల చెట్లు, ఆకు కూరలు చివరకు కరివేపాకు, పుదీనా, కొత్తిమీర తెంపినా జీవహింసే కదా అని ఆలోచిస్తే ఇక మనిషి జీవించేదెలా చెప్పండి. ప్రకృతిలోని ప్రతి జీవిబ్రతకాలంటే ప్రారంభములో దేవుడే గడ్డిని, విత్తనములిచ్చే ప్రతి చెట్టు మీకు అనగా మనుషులతో పాటు, సమస్త భూజంతువులకు ఆహారమగునని చెప్పాడు. అనగా మనిషితో పాటు జంతువులన్నిటికి ఆనాడు శాఖాహారమేగతి. అదే (Vegiterian Kingdam) శాఖాహార సామ్రాజ్యం.

“ దేవుడు – ఇదిగో భూమి మీద నున్న విత్తనములిచ్చు ప్రతి చెట్టును, విత్తములిచ్చు వృక్షఫలముగల ప్రతి వృక్షమును మీకిచ్చియున్నాను. అవి మీకాహారమగును. భూమిమీద నుండు ప్రతి జంతువులన్నింటికి, ఆకాశపక్షులన్నింటికి, భూమి మీద ప్రాకు సమస్త జీవులకును పచ్చని చెట్లన్నియు ఆహారమగునని పలికెను. ఆ ప్రకారమాయెను” (ఆదికాండము 1:26–31, 11–13)

ఆరవ దినమున నేలనుండి పుట్టబోయే భూజంతువులకు, తన స్వరూపంలో కనబోయే నరులందరికి 3వ దినముననే ఆహారాన్ని కలుగజేసాడంటే, మనకు వాటి అవసరమెంత ఉందో, వాటి గొప్ప తనమేమిటోనని గ్రహిస్తే అద్భుతముగా ఉందికదూ. అలాగే మనతో పాటు భూజంతువులకొచ్చే రోగాలన్నిటికి మందును (Medicine) కూడా చెట్లలోనే ఉంచాడు. బలహీనుడవైతే కావాల్సిన విటమిన్లు అన్నింటిని ఆకు కూరలు, పండ్లు, చెట్లఆకులు, బెరడులు, విత్తనాలు అన్నిటిలో ఉంచాడు. చెట్ల గొప్పదనాన్ని గ్రహించక వాటిని నిర్ధాక్షిణ్యంగా నరికి నాశనాన్ని కొనితెచ్చుకొంటున్నాడు నవనాగరికుడైన మనిషి.

నరులు పాపం చేశాక వాటిని దేవుడు ప్రతిజాతి పక్షులను, పురుగులను, జంతువులను, 8 మంది నరులను మాత్రమే కాపాడి మిగతా జీవరాశులను, మనుషులందరిని జలప్రళయంలో చంపేశాడు. నోవాహుతో బలిని ప్రారంభించాకా మాంసానికి అలవాటు పడిన మనిషి ఈరోజు మాంసాహారం తిని కొవ్వెక్కి అది కరిగించుకోవడానికి నానాయాతనలు పడుతున్నాడు. ఇది ఇప్పుడు అప్రస్తుతమైనా మన దేహం మొదట శాఖాహారం కోసమే డిజైన్ చేయబడిందని దేవుడు చెప్పిన మాట ఇప్పుడు అందరినోట వినపడటం ఆశ్చర్యంగాను, ఆనందంగాను ఉంది ఇందుకు దేవునికి స్తోత్రం. నోవాహు బలి తర్వాత ప్రతిజీవి మరోక జీవికి ఆహారంగా మారింది. దాని కనుగుణంగా మన జీర్ణాయశం కూడా మార్పు చెందింది. దేవుడు కూడా దానిని ఒప్పేసుకున్నాడు గనుక ఈ రోజు మనిషి బ్రతకడానికి శాఖాహారంతో పాటు సృష్టిలోని ప్రతి జీవిని తింటున్నాడు. దానిని కాదనటానికి మరోక మనిషికి అధికారం లేదని గ్రహించాలి. (ఆది. 9:1–7). ఇక చెట్లుమాట్లాడు కుంటాయని, వాటికి భాష ఉందని మరో ఉదాహరణ చూద్దాం.

దేవుని అజమాయిషిలో అనగా కాపుదలలో ఉన్న ఇశ్రాయేలీయులు సకలజనుల మార్యాద చొప్పున తమలోనివాడే తమకు రాజుకావాలని కోరడం అదే ప్రజాస్వామ్యంగా నేడున్నది. అయితే మనలో వాడు మనకే రాజైతే రాజ్యాధికారంతో ఎంతటి కౄరుడుగా మారుతాడో ముందు చెప్పినా వినకపోయే సరికి వారికి రాజులు లేక తమ నాయకుల అధికారదాహాన్ని రుచి చూపించాడు గదా! అదీ న్యాయాధిపతుల కాలంలో అబిమెలెకు అల్లరి మూకలను కూలికి పెట్టుకొని వారి కుటుంబీకులను చంపి రాజుగా తన్ను తాను నియమించుకున్న సందర్భములో, యోతాము షెకెము యజమానులతో ఎలుగెత్తి చెప్పిన మాటల్లో ఒక చక్కని సంగతిని మనుషులందరిరి తెలియజేసాడు (న్యాయాధి 9:1-6).

**"షెకెము యజమానులారా...మీరు నా మాట వినినయెడల దేవుడు మీ మాట వినును. చెట్లు తమమీద రాజును ఒకనిని అభిషేకించుకొనవలెనను మనస్సు కలిగి బయలుదేరి మమ్మును ఏలుమని ఒలీవచెట్టు నడుగగా ఒలీవ చెట్టు మానవులను దేనివలన నరులు సన్మానించుదురో ఆ నా తైలము నియ్యకమాని చెట్లమీద రాజునైయుండి యిటు అటు ఊగుటకు నేను వచ్చెదనా? అని వాటితో అనెను. అప్పుడు చెట్లు - నీవు వచ్చి మమ్మును ఏలుమని అంజూరపు చెట్టు నడుగగా అంజూరపు చెట్టు- చెట్లమీద రాజునైయుండి యిటు అటు ఊగుటకు నా మధుర్యమును నా మంచి ఫలములను నేనియ్యక మానుదునా? అని వాటితో అనెను. అటు తరువాత చెట్లు - నీవు వచ్చి మమ్మును ఏలుమని ద్రాక్షావల్లి నడుగగా, ద్రాక్షావల్లి దేవునిని మానవులను సంతోషపెట్టు నా ద్రాక్షారసమును నేనియ్యక మాని చెట్లమీద రాజునైయుండి యిటు అటు ఊగుటకు నేను వచ్చెదనా? అని వాటితో అనెను. అప్పుడు చెట్లన్నియు నీవు వచ్చి మమ్మును ఏలుమని ముండ్లపొదయొద్ద మనవిచేయగా, ముండ్ల పొద - మీరు నిజముగా నన్ను మీ మీద రాజుగా నియమించుకొన గోరినయెడల రండి నా నీడను ఆశ్రయించుడి; లేదా అగ్ని నాలోనుండి బయలుదేరి లేబానోను దేవదారు చెట్లను కాల్చివేయునని చెట్లతో చెప్పెను".** (న్యాయాధి. 9:7-15)

ఇక్కడ రాజుగా ఉండటానికి ఓలీవ చెట్టు ఒప్పుకోలేదు. ఎందుకంటే అది తన జన్మను సార్థకం చేసుకోవాలని కోరుకున్నది. అలాగే అంజూరపు చెట్టు, ద్రాక్షావల్లికూడా తమ కర్తవ్యాన్ని గుర్తు చేసుకొని చెట్లకు రాజుగా (లీడర్‌గా, నాయకుడిగా, అధికారం చెలాయించే వాటిగా) ఉండనని చెప్పేసాయి. ఇక చెట్లన్ని ముండ్లపొదను కోరడం అది సంతోషంతో ఒప్పేసుకోవడం, నా నీడను మీరుండకపోతే కాల్చివేస్తానని బెదిరించడం చూశాము. అంటే అబీమెలెకు ఎలాంటి పనికి రాని ముండ్ల పొదలాంటి వాడో ఇక్కడ తెలియజేసాడు. మనిషి తన జ్ఞానంతో అడవిలో మృగాలన్నింటికి సింహం రాజని ప్రచారం చేశారు. ఇక్కడ చెట్లకు కూడా రాజున్నాడని చెట్లు మాట్లాడుకోవడం ద్వారా దేవుడు మనకు తెలియజేసాడు.

ఇక్కడ నేటికి మనకున్న లీడర్లు, నాయకులు, అధికారులు, లోకంలోను, చర్చిలలోను ఎలాంటి వారుంటున్నారో దేవుడు క్రీ॥పూ॥ సుమారు 1100 సం॥ల క్రితమే న్యాయాధిపతుల గ్రంథకర్త ద్వారా తెలియజేసాడు. క్రైస్తవుడు అలాగుండ కూడదని క్రీస్తులాగా పరిచర్య చేయాలే గాని పరిచారం చేయించుకో కూడదని క్రీస్తే స్వయంగా తెలియజేసాడు (మత్తయి 20:20-28) అయితే చెట్లకున్న భాష ఏమిటి? అవి ఎలా మాట్లాడుకుంటాయని మాత్రం నన్ను అడగకండి. విశ్వాసంతో దేవుడు చెప్పింది నమ్మండి.లేదా శాస్త్రవేత్తలు పరిశోధన చేసి చెప్పేంత వరకు అవిశ్వాసులుగా ఉండి ఆ తర్వాతనే విశ్వసించండి. ఇలా మానవులకు ఏ ఖర్చు లేకుండా అన్ని విషయాలు తెలియజేసిన దేవునికి స్తోత్రములు.

క్రీస్తు ప్రేమలో మీ సోదరుడు.

**డా॥ బొంకూరి జాన్**

# ప్రకృతిని పాడుచేసిందెవరు?

**(నేటి కాలుష్య భూతానికి నాడే దేవుడిచ్చిన హెచ్చరిక)**

ఈ సృష్టిలో మానవ ఆవిర్భావము నుండి గత 18వ శతాబ్ధము వరకు అనగా శాస్త్రీయ విప్లవం లేదా ఆవిష్కరణలు రాక మునుపు మనుషులు ఓ గ్రామము నుండి మరో గ్రామానికి ప్రయాణించాలంటే కొన్ని రోజులు పట్టేది. ఒక దేశమునుండి మరో దేశానికి ప్రయాణించాలన్నా కొన్ని నెలలు, సం॥లు పట్టేది కాని నేడు ఎన్నివేల కిలోమీటర్లు అయినా మనిషి ఉదయాన్నే వెళ్ళి సాయంత్రానికి తన ఇల్లు చేరుకుంటుంన్నాడు. కారణం ప్రతి విధమైన వాహానాన్ని కనుగొన్నాడు. గాలిలో ప్రయాణిస్తున్నాడు గ్రహంతరవాసం చేస్తున్నాడు మరియు సముద్రంలో కూడా ప్రయాణిస్తున్నాడు, ఒకనాడు (ఏదైనా కొనడానికి) చేతిలో చేతిసంచులు, (నార, కాటన్) కనిపించేవి, కాని నేడు ఎవరి చేతులలో చూసిన ఆ నాటి బ్యాగ్స్ కనిపించుట లేదు కారణం తేలికగా ఉండే ప్లాస్టిక్ బ్యాగ్స్ వెలిసాయి కనుక మరియు ఏ ఫాస్ట్ ఫుడ్, టిఫిన్ సెంటర్స్‌కు, క్రరీపాయింట్ వెల్లినా తినడానికి, త్రాగటానికి వాడే ప్లేట్లు కానీ గ్లాసులు కానీ అన్ని ప్లాస్టిక్ వస్తువులు వాడుతున్నారు. ఈ సదుపాయాలన్నిటిని చూసి మనిషి ఎంతో ప్రగతిని సాదించాము అనుకొని మురిసిపోవుచున్నాడు. కాని దాని వెనుకాల జరుగుతున్న నష్టాన్ని అంచనా వేయ లేక పోయాడు.

మోటారు సైకిళ్లు, ఆటోలు, కార్లు, బస్సులు, భారీవాహనాలవలన వచ్చే (పొగ) కార్భన్‌మోనాక్సైడ్, ఫ్యాక్టరీలనుండి రసాయన పదార్థాలు రిఫ్రీజిరేటర్లు, ఎయిర్‌కండీషనర్లు, వాడి ఫ్లోరోకార్బన్‌లు, విమానాల నుండి ఎరోసాల్స్, ఇలా అన్నీవిడుదలయి మొత్తం ప్రకృతిని కలుషితం చేస్తున్నాయి. మరియు మనిషి వాడి పారవేసే( Use and throw) ప్రతి ప్లాస్టిక్ వస్తువులు, టీ కప్పులు, గ్లాసులు, వాటర్ ప్యాకెట్స్, బాటిల్స్, పేట్లు రోజురోజుకు

గుట్టలు గుట్టలుగా టన్నులు టన్నులుగా ప్రపంచంలో పేరుకుపోవుచున్నాయి. ఎందుకనగా ఇవి మట్టిలో త్వరగా జీర్ణించుకపోవు గనుక, ఒక వేళ ఈ చెత్తను కాల్చేసినా ఇంకా ప్రమాదముంది ఎందుకంటే వీటి ద్వారా వచ్చే పొగవలన గాలిలో చాలా కాలుష్యం పెరిగే అవకాశముంది.

అధునిక ప్రగతిని సాధించాం అని మురిసిపోయే మనుషుల భోగలాలస క్రియల ఫలితమే ఈ కాలుష్యం అని ఎంత మంది గ్రహించగలుగుచున్నారు. నవనాగరికత అని మనిషి ఏర్పరుచుకున్న వస్తువుల వలన ఈ భూగోళం వాతావరణ కాలుష్యానికి బలైపోయింది. అందుకే ఈనాడు ఎటుచూసినా కాలుష్యం. కాలుష్యం అనే మాటలు వినబడుచున్నాయి. ఈనాడు శాస్త్రవేత్తలుకాని, దేశనాయకులు కాని చెప్పే నినాదం ఏమనగా ఈ భూగోళాన్ని కాలుష్యం నుండి కాపాడుకుందాం! మనకున్నది ఒకే భూమి దీనిని కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఎన్నో సదస్సులు ప్రపంచ వ్యాప్తంగా జరుపుతున్నారు. శాస్త్రవేత్తలు సూచనల ప్రకారం హరిత హారం పేరుతో లక్షలు కర్చుపెట్టి చెట్లు నాటుదాం – పర్యావరణాన్ని కాపాడుదాం. అని నానా హంగామా చేస్తున్నాయి ప్రభుత్వాలు, రాజకీయ నాయకులు ఎన్నో నినాధాలు చేస్తున్నారు. అవేవనగా...

**"ప్రకృతిని కాపాడండి అది మిమ్ములను కాపాడుతుంది"**

**"వృక్షోరక్షిత: రక్షితి"**

**"పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు"**

"Plant one Tree get Oxygen free"

**(ప్రతి ఒక్కరూ ఒక చెట్టు నాటండి – ప్రాణవాయువును ఉచితంగా పొందండి)**

రహదారులకు ఇరువైపులా పైనినాదాలతో పెద్ద పెద్ద బోర్డులు అవి మళ్ళీ ప్లాస్టిక్‌తో కూడిన రంగు రంగుల ప్లెక్సీలు వెలిసాయి. ఎందుకనగా మనిషి చెట్టు యొక్క విలువను ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నాడు.దేవుని సృష్టిలో భూమి మీద చెట్లు ఎందుకు ముందుగా పుట్టాయో ఇప్పటికైనా తెలుసుకోవడం దేవుని దగ్గరకు రావడం సంతోషం.

ఇన్ని వేలసంవత్సరాల నుండి చెట్లు భూమి మీద ఉంటూ భూమి మీద నివసించు జీవరాశులకు ఎంతో మేలుచేస్తూ ప్రాణికోటికి అవసరమయ్యే ప్రాణవాయువునిస్తూ, మన ప్రాణానికి హాని కలిగించే బొగ్గు పులుసు వాయువు (కార్బన్‌డై ఆక్సైడ్)ను స్వీకరిస్తూనే వాటి ఆహారాన్ని చెట్లు స్వయంగా తయారు చేసుకొంటూ అవి తయారు చేసుకున్నవి కూడా మనుషులకు అందించే జీవులు అయిన చెట్లు ఎన్నో కోట్లసంవత్సరాలుగా

మనముందేవున్నా ఏనాడు వీటిని లెక్కచేయని మనిషి ఈనాడు చెట్లు పెంచుదాం అని చెట్లమీద ప్రేమచూపుచున్నాడు ఎందుకంటే చెట్లు లేకుంటే ఘోరమైనప్రమాదం పొంచివున్నదని తెలుసుకున్నాడు. మనిషి సాధారణంగా ఏమిచేసినా లాభం ఉంటేనే చేస్తాడు.

**ఉదా:**– ఇప్పుడు పెంపుడు జంతువులుగా పిలువబడే జంతువులు ఎద్దు, ఆవు, కుక్క, మేక మొదలుగునవి ఒకనాడు అడవిలోని వన్యజీవులు, మనిషి వీటియొక్క అవసరం తెలుసుకొని (వీటివలన తనకు లాభంవుందని తెలుసుకొని) వీటిని మచ్చిక చేసుకొని పెంపుడు జంతువులుగా పెంచుకొనుచున్నాడు. ఆవులను, ఎద్దులను, మేకలను మేపుతాడు పెంచుతాడు ఎందుకనగా వీటివలన అతనికి లాభం వుంది. వీటిని పొలానికి తీసుకొనిపోయి పొలంగట్ల మీద మాత్రమే మేపుతాడు. ఒక వేళ అది దారితప్పి ఆ చేనును మేస్తే వాటిని వెనుక ముందు ఆలోచించకుండా కర్రతో కొడతాడు మరియు ఆ చేను పండిన తరువాత గింజలను మనిషి తీసుకొని పనికిరాని గడ్డిని మాత్రమే మేతగా పడవేస్తాడు. కుక్కను పెంచుతాడు దానిమీద ప్రేమ ఉండికాదు అది అతని ఆస్తిని కాపాడుతుంది కనుక, పిల్లిని పెంచుతాడు దానిమీద ప్రేమ ఉండికాదు. ఎలుకల బాధకు మాత్రమే. పెంపుడు పిల్లి ఒకవేళ పాలు త్రాగితే దానిని కొడతాడు. అనగా మనిషి దగ్గరవుండి అవి అతనికి సహాయంచేస్తూ అతనికి పనికిరానివే తినాలికానీ అతనికి ఉపయోగపడేవి తినకూడదు. కాబట్టి మనిషిది స్వార్థపూరితమైన (క్రిమినల్ మైండెడ్) ప్రేమ అనీ కచ్చితంగా చెప్పవచ్చు.

మానవుడు సుఖంగా బ్రతకడానికి **అన్న–వస్త్రాలు** (రోటి– కపడా/Food and Clothes) చాలు అని అజ్ఞానకాలంలో–జ్ఞానకాలంలోను (క్రీ.పూ. మరియు క్రీ.శ.) దేవుడంటే, కాదు మాకు ఇల్లు కూడా కావాలి అనే నినాదం (రోటి–కపడా ఔర్ మఖాన్) తీసాడు కాబట్టి తను కావాలనుకొన్న అందమైన విశాలమైన ఇల్లు కోసం ప్రకృతిలోని చెట్లను నరకడం ప్రారంభించాడు. మనిషి స్వార్థానికి నాటి అడువులు నేడు కాలనీలుగా మారాయి, చెట్టు యొక్క విలువను తెలుసుకున్న ప్రభుత్వము చెట్లను నరుకుట నేరమని చట్టం చేసి ఉత్తర్వులు జారిచేసినా దొంగచాటుగా విలువైన కలప, ఎర్రచందనం, గంధం, టేకు వంటి వృక్షాలను నరికివేస్తున్నాడు. వాటిని దొంగచాటుగా (స్మగ్లింగ్) రవాణాచేస్తున్నాడు మనిషి స్వార్థానికి నేడు చెట్ల సంఖ్య శరవేగంతో విపరీతంగా తగ్గిపోవుచున్నది. అసలు చెట్లు మరియు వీటి ప్రాముఖ్యత ఏమిటో తెలుసుకుందాం.

ఈ భూలోకంలో తన స్వరూపంలో మనిషిని పుట్టించక ముందుగానే మరియు జంతువులు, పక్షులు, చేపలు అన్నింటికన్నాముందు అనగా 3వ దినమున చెట్లను దేవుడు సృష్టించాడు, ఎందుకో తెలుసా? గడ్డిని, విత్తనములిచ్చే ప్రతి చెట్టు మనిషితో పాటు సమస్త జీవరాశు లకు ఆహారమవ్వాలని (ఆది.కాం. 1:11,29,30). మరియు మనుషులకు జంతువులకు అన్ని ప్రాణులకు వచ్చేప్రతీ రోగానికి మందు (Medicine) ఈ చెట్లలోనే ఉంది. ప్రకృతిలో ఏ చెట్టు (గంజాయి మొక్కతో సహా) వ్యర్థమైనది కాదు అని ఎంత మంది గ్రహిస్తున్నారో ఆలోచించండి. చెట్లు ప్రకృతిలో గల కార్బన్‌డయాక్సైడ్‌ను పీల్చుకొని మనకు ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి. చెట్లు ప్రకృతిలో ఉండుట వలన ఆక్సిజన్, కార్భన్‌డైయాక్సైడ్‌ల సమతుల్యత ఉంటుంది. దీనినే కిరణజన్య సంయోగక్రియ అని అంటారు. నేడు చెట్ల సంఖ్య తగ్గిపోవుట వలన ప్రకృతిలో కార్భన్‌డైయాక్సైడ్ శాతం పెరిగి మానవుని ప్రాణాలకు, ప్రకృతితో పాటు అనేక జీవరాశుల మనుగడకే ముప్పు వాటిల్లుచున్నది.

ఈ విపత్తును ముందుగానే ఎరిగిన సృష్టికర్త అయిన దేవుడు తన ప్రవక్తల ద్వారా ఈ ప్రపంచానికి క్రీ॥పూ॥ సుమారు 950 సం॥ల క్రితం చెట్లను గూర్చి మరియు వీటి ప్రాముఖ్యతను గూర్చి మన బ్రతుకు పుస్తకమైన బైబిల్ అనబడే "పరిశుద్ధ గ్రంథము"లో వ్రాయించాడు "**చెట్లునరుకువాడు దానివలన అపాయం తెచ్చుకొనును**" (ప్రసంగి 10:9) "**నీవు చేసినదే నీ నెత్తిమీదకు వచ్చును**" (ఓబద్య 1:15).

దేవుడు ప్రకృతిలో ఈ క్రింది సమతుల్యతలు ఉంచాడని మనిషి నేడు దానిని పరిశోధించి చెబుతున్నాడు

ఈ ప్రకృతిలో : ఆక్సిజన్ 21% ఉంటుంది

కార్బన్ డై–ఆక్సైడ్ 0.03% ఉంటుంది

నత్రజని 78% ఉంటుంది మిగతా శాతంగా

కొన్ని జడవాయువులుగా ఉన్నాయి.

మానవుని తప్పిదాల వలన కార్బన్ డై–ఆక్సైడ్ 0.06% కు చేరుకుంది ఈ కార్బన్ డై– ఆక్సైడ్ పెరుగుట వలన ఓజోన్ పోరకే రంధ్రంపడి అతినీలలోహిత కిరణాలు భూమిమీదపడి జీవరాసులకు దుష్ఫలితాలను ఇస్తున్నాయి. ప్రాణాంతకరోగాలను కలుగజేస్తున్నాయి మరియు భూమిపై వేడి పెరిగి సముద్రం మట్టం పెరిగి సముద్రపు ఒడ్డు, కోతకు గురిఅవుచున్నది దీనినే గ్లోబల్ వార్మింగ్ అంటున్నాం దీనివల్ల కొన్ని జంతు జాతులు నశిస్తున్నాయి. మన ఇండియాతో సహా ఈ ప్రపంచంలోని కొన్ని

పట్టణాలు త్వరలో సముద్ర గర్భంలో కలువబోతున్నాయి. అందుకే నేడు మనిషి చెట్లను పెంచుదాం అంటున్నాడు. కానీ చెట్టుమీద ప్రేముండికాదు. చెట్ల వలన మనిషికి ఎంతో మేలు ఉంది కాబట్టి దేవుడు ఈ సృష్టి ఆరంభంలో ప్రకృతిలో మొదట చెట్లను పుట్టించాడు. విత్తనములిచ్చు ప్రతి చెట్టును, ఫలములనిచ్చు ప్రతి వృక్షమును మీకిచ్చియున్నాను. అవి నీకునూ సమస్త జీవులకునూ ఆహారమగునని దేవుడు కొన్ని వేల సంవత్సరముల క్రితమే బైబిల్ (ఆదికాండము 1:11,12,29,30) లో వ్రాయించాడు. అందరికి తండ్రియైన దేవుడు తన బాధ్యతగా మన కోసమే సమస్తచరా–చర సృష్టిని మనకన్నా ముందే కలిగించాడు.

అయితే ఈనాడు వర్షాలు సరిగ్గా పడటంలేదు ఋతుపవనాలు సమయానికి రాకపోవడానికి కారణం ఈ మనిషే అని ఎంత మందికి తెలుసు, మానవ తప్పిదాల వలన ప్రకృతిలో ఋతువులు తమ క్రమాన్ని తప్పి వస్తున్నాయి. శాస్త్ర పరిజ్ఞానంతో వర్షాలకోసం మేఘమధనం చేయాలనుకొన్నా మేఘాలులేని పరిస్థితి దాపురించింది. అందుకే నీటికి యెద్దడివచ్చింది. ఈ నరుల హృదయాన్ని ముందే తెలుసుకున్న దేవుడు ఆనాటి ఇశ్రాయేలీయులతో ఏమంటున్నాడో చూద్దాం.

మీ దోషములు వాటి క్రమమును తప్పించెను. (యిర్మీయ 5:25) ప్రతి ఒక్కరు చెట్లను నరుకుతూ పోతే. ఆడవులు ఎండిపోతే మనిషి ప్రాణానికే గొప్ప ముప్పు వాటిల్లనున్నది. చెట్లు లేకుంటే మనము రోజూ వాడే మెడిసిన్ కూడా కరువైపోతుంది. శరీరానికి ఆకలి, దాహం అనేవి కూడా రోగాలే అందుకే దేవుడు ముందుగానే చెట్లను, మనలను కాపాడమని (ఏలమని) హెచ్చరించాడు.

చెట్లు నరుకువాడు వాటివల్ల ఆపాయము తెచ్చుకుంటాడని, ఎంతో ముందుగానే హెచ్చరించినా ఈ దేశపు మనిషి దేవుని మాటను మతమని అదీ మా దేశానికి చెందిన దేవుడు చెప్పింది కాదని నమ్మలేదు, ఇదేదో విదేశీ మతమని కొట్టిపారేశాడు. దేవుడు సుమారు 3000 సం॥ల క్రితమే బైబిల్‌లో వ్రాయించిన మాటలు ఇప్పుడు ప్రపంచంలో క్రియ చేయుచున్నవి. అందుకు నిదర్శనం పైన పేర్కొనిన (స్లోగన్స్) సంఘటనలేనని చెప్పవచ్చును.

ప్రకృతి మనుషులు చేస్తున్న ప్రతివిధమైన క్రియల వలన కలుషితమైపోయింది ఎందుకంటే వాటికన్నా ముందుగా మనిషి కలుషితమై పోయాడు. కలుషితమైన మనుషులను రక్షించుటకే పరమాత్ముడైన దేవుడు తన ప్రియకుమారుడైన యేసుక్రీస్తును భూమి మీదకు మనలాంటి మనిషిగానే పంపినాడు. "**పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు లోకమునకు**

**వచ్చెను.**" (1 తిమోతి 2:15). శరీరక రోగాలు కాదు. ఎందుకంటే వాటికి చెట్లే మందుగనుక. నేడు మందులను ఇచ్చే చెట్లను పాడుచేసి రోగాలను కొని తెచ్చుకొని, దేవున్ని ఉచితంగా బాగుచేయమని ప్రార్థించడం, పూజించడం, అన్యాయం, అక్రమం కదా?

ప్రకృతి కాలుష్యం పోవాలంటే మనిషిలోని మనసు లేదా హృదయంలోని జాతి, కుల, మంత, వర్ణ–వర్గ, ప్రాంతీయ, భాషా విబేదాలు మొదలైన ఆత్మ రోగాలనబడే కాలుష్యంపోవాలి. మనిషి హృదయ కాలుష్యం పోవాలంటే అతని హృదయం లోపల దేవుని వాక్యమనే (క్రీస్తు) చెట్లు నాటబడాలని (యాకోబు 1:21) దేవుడు సుమారు 2 వేల సం॥ల క్రితమే సకల శాస్త్రాలకు పుట్టినిల్లు అయిన బైబిల్ ద్వారా బోధించాడు ప్రతి మనిషి కూడా ఒక చెట్టులా మారాలని క్రీ॥పూ॥ 1000 సం॥ల క్రితం తన కుమారుడైన దావీదు మహారాజుతో బోధ చేయించాడు. (కీర్తన 1:3). బైబిల్ అంటే విదేశ మత పుస్తకం కాదు. అందరికి తండ్రియైన ఒకేఒక్క దేవుడు మనుషులందరి బ్రతుకు కోసం వ్రాయించిన దివ్యగ్రంథం. మనిషి పరిపూర్ణమైన జ్ఞానంలో మరియు పాపంలో కూడా ఎదిగినాక, యేసుక్రీస్తు వచ్చి తనను తాను చెట్టుతో పోల్చుకున్నాడు. క్రీస్తు ప్రభువు ద్రాక్షావల్లి అయితే మనం తీగలము, మన తండ్రియైన దేవుడు వ్యవసాయకుడు (యోహాను 15:1–8) ఆయనే మరో చోట ఫలించని ప్రతి చెట్టును నరికేస్తానన్నాడు. అనగా చెట్లకు దేవుడెంత ప్రాధాన్యత నిచ్చాడో దేవుని వాక్యమైన క్రీస్తు బోధనలను (బైబిల్‌ను) మనుషులు గ్రహించక చేజేతులా తమ నాశనాన్ని కొనితెచ్చుకొంటున్నారు. శాస్త్రవేత్తలు కొన్ని కోట్లు ఖర్చుచేసి దివారాత్రులు పరిశోధనలు చేసి చెబితేనే నమ్ముతున్నారు. కాని బైబిల్ వాక్యాలు ఉచితంగా ఇంటింటి కొచ్చి చెబుతుంటే అదోమతమని, ఇంకా విదేశీ మతమని, మరియు మతమార్పిడి చేస్తున్నారంటున్నారేగాని, ఆమాటలు మానవ మనుగడ కోసమేనని, మనకు దశ, దిశ అనగా మార్గము చూపుటకేననే సంగతి మర్చిపోతున్నారు.

దేవుడు సృష్టిలో సృష్టించిన జీవరాసులన్ని ప్రకృతిని కాపాడుతు దాని సమతుల్యత కోసం బ్రతుకుతున్నాయి. ప్రకృతిని కాపాడాల్సిన మనిషి మాత్రం దాన్ని పాడుచేస్తూ, జీవరాసులు అంతరించిపోవడానికే కాకుండా మానవ జీవిత మనుగడకే నాశనాన్ని రప్పిస్తున్నాడు. ఈనాడు మనిషి అభ్యుదయము, అభివృద్ధి పేరుతో కనుగొన్న ప్రతి దానికి సైడ్ ఎఫెక్ట్‌లు చాలా ఉన్నాయని చాలా కాలంతర్వాత (చేతులుకాలకనే)నే తెలుసుకుంటున్నాడు. ఇప్పటికే పరిస్థితి చేయిదాటిపోయేస్థితి కొచ్చింది. ఇప్పటికైనా చెట్లు నరకడంమాని, నాటడం నేర్చుకొందాం. అడవులను కాపాడి ఆనందిద్దాము.

మనిషిపాడైనాడు కాబట్టి ప్రకృతి పాడైంది ఇంకా ఈ ప్రకృతి పాడుకాకుండా ఉండాలన్నా దానిని పరిరక్షణ చేపట్టాలన్నా, దేవుని బోధకు లోబడాలి. దాని ప్రకారం ప్రవర్తించాలి. కావున పనికిమాలిన స్లోగన్స్, చట్టాలు, ఊకదంపుడు ఉపన్యాసాలతో కాకుండా చెడిపోయిన మనిషి యొక్క మనస్సును మార్చాలి. అందుకే సర్వమానవాళిని మనస్సు మార్చుకోండి అని దేవుడు క్రీస్తు ద్వారా ఎప్పుడో ఆజ్ఞాపించాడు. నేటికి కొందరు చెట్లునాటుతుంటే మరికొందరు వాటిని నిర్లక్షంగా నరుకుతున్నారు. అందరూ తమ మనస్సు మార్చుకొని తీరాలి. చెట్లు నరకడం ఆపి, చెట్లు నాటడం ప్రారంభించాలి. తమ హృదయకాలుష్యం తీసేసుకోవాలి. అదే దేవుడు యేసుక్రీస్తు ద్వారా ప్రపంచ కాలుష్యానికి  ప్రకృతి పరిరక్షణకు చూపించిన ఏకైక పరిష్కారం. మనిషినే చెట్టుతో పోల్చి చెట్టులా నిస్వార్థంగా ఫలితానిమ్మన్నాడు దేవుడు. (కీర్తన 1:1–3) మనిషి మార్పుకోసం ఈ ప్రకృతికూడా ఆశతో ఎదురుచూస్తుంది. (రోమా 8:19).

## కనుక ప్రియ దేవుని పిల్లలారా!

మనం అభివృద్ధి పేరిట, సుఖాలకోసం ప్రకృతిని పరిశోదించి పాడుచేశాము. దేవుడు సృష్టించిన ప్రకృతిని బాగు చేయాలంటే మన వల్ల ఎంత మాత్రముకాదు. కాని ఉన్న దానిని కాపాడుకొని, ఇంకా పాడుకాకుండా ఉండాలంటే చెట్లు నరకడం ఆపివేసి అనగా ఇప్పటికే బాక్సైట్ గనులో, ఇంకే గనులకోసమో అడవులను నరకడం ఈ ప్రభుత్వాలు ముందుగా ఆపివేయాలి. ఇది ఆపనంతకాలం ఎంత హరిత హారం కార్యక్రమం చేసినా ఉపయోగం లేదు. ప్రజలచేత ప్రజల కొరకు ఎన్నుకోబడిన ప్రజా స్వామ్య ప్రభుత్వాలు నేడు కమర్షియల్ అయిపోతున్నాయి గనుక ప్రతి మనిషి ఒక్కొక్కరు ఒక్కో చెట్టును నాటండి. మరియు విర్రవీగుచున్న దుష్టత్వాన్ని మాని (అధికార, ధనదాహాలను మాని) దేవుని వాక్యమనే చెట్టును మన లోపల నాటబడేటట్లు చేసుకొని మనలో ఉన్న కాలుష్యాన్ని తద్వారా ప్రకృతి కాలుష్యాన్ని అరికట్టుదాం.

దేవుని కృపా సమాధానాలు సదాకాలం మనకు తోడై ఉండును గాక. ఆమేన్.

పరలోక రాజ్యంలో సభ్యుడైన
మీ సోదరుడు
**డా॥ బొంకూరి జాన్**




[చెడుకనిపిస్తే చట్టానికి నేరం - దానిని తలిస్తేనే దేవునికి దూరం]

సర్వోన్నతుడు, సర్వశక్తిమంతుడును, సర్వేశ్వరుడు, పరమేశ్వరుడు, పరమతండ్రియైన దేవుని ఆజ్ఞ, ఆశీర్వాదం ప్రకారం నాటి ప్రారంభ మానవులు కేవలం వృక్ష సంపదను మాత్రమే భుజించి సుమారు 1000 సం॥లు ఆయురారోగ్యంతో జీవించారని దేవుని వాక్కులలో వ్రాయబడింది. (ఆది.కా. 5వ అధ్య.) నేటి అధునిక మానవుడు అభివృద్ధిలో భాగంగా తన ఇష్టమొచ్చినది అనగా మాంసంతో కూడిన కృత్రిమ, మిశ్రమ ఆహారం మరియు నానా గడ్డి తిని అనేక రోగాల బారినపడి 100 సం॥లు జీవించడమే కష్టంగా మారింది. అయినా శరీరానికి వచ్చిన ప్రతి రోగానికి మందులు, శస్త్ర చికిత్సలు కనుగొని స్వస్థపడటానికి అనగా ఎక్కువకాలం ఈ భూమి మీదనే బ్రతకడానికి విశ్వప్రయత్నం చేస్తున్నాడు మనిషి, అయితే ఈ వైద్య శాస్త్రంలోని అభివృద్ధి కేవలం శరీర రోగాల బారి నుండి మాత్రమే కాపాడుతుంది. కాని విశ్వకోటి మానవులంతా తమకు తెలియని అతి భయంకరమైన ఘోరమైన వ్యాధిని కలిగియున్నారు.

నేటి అధునాతన మానవ మేధస్సుకు, శాస్త్ర, సాంకేతికతతో కూడిన సైన్సు ప్రపంచానికి, సూపర్ స్పెషాలిటి ఆసుపత్రులలోని వైద్యులకు, సూపర్ కంప్యూటర్లకు స్కానర్లుకు అంతుచిక్కనిది, క్యాన్సర్, ఎయిడ్స్‌లకన్నా అతి భయంకరమైన రోగాన్ని

మీ ముందుంచున్నాను. అయితే ఈ రోగానికి మనిషిని సృష్టించిన దేవుడు పెట్టిన పేరు "ఆత్మరోగం" ఈ రోగం గూర్చి పూర్తిగా అర్థంకావాలంటే మన గురించి, మనం ధరించుకొన్న శరీరంను గూర్చి జాగ్రత్తగా పరిశీలించి పరిశోధిస్తే నిజం తెలుస్తుంది గనుక ముందుగా మానవ శరీరాన్ని గూర్చి ఆలోచిద్దాము.

ఈ భూప్రపంచంలో జీవించిన, జీవిస్తున్న జీవించబోయే ప్రతీ మనిషికి ఒక్కో పేరుంటుంది. ఇది ఈ లోకంలో బ్రతకడానికి మరియు పరలోకం వెళ్ళడానికి తప్పనిసరి కూడా. అయితే ఆ పేరు అందరికి కనబడే తమ ఆకారానికే అనగా శరీరానికే అనుకొని ఎంతోమంది భ్రమపడుతున్నారు. ఈ దేశ చట్టం, న్యాయం, సాంప్రదాయాలు, సంస్కృతి కూడా కనబడుతున్న శరీరాకృతికే ఆ పేరు అని అనుకొని ఆ ఫోటో క్రింద పేరు వ్రాసి సర్టిఫై చేస్తున్నారు మన అధికారులు కూడా. ఇది ఎంత వరకు సత్యమో తెలియాలి అంటే మనిషిని పుట్టించిన దేవుని న్యాయం - చట్టం చెప్పాలి గదా. అందుకే ఒకసారి దేవుని మాటలనే సత్యంతో మరియు మన అనుభవ జ్ఞానంతో ఆలోచించి, అందరికి ఆమోదయోగ్యమైన నిర్ణయాన్ని తీసుకొని, ఇటు మనం - అటు దేవుడు కూడా సంతోషించేటట్లు చూసుకుందాం (రోమా 7:18-24). ఈ విషయం అనేక మత గ్రంథాలలో కూడా ఉన్నది.

ఉదాహరణకు మనకు తెలిసిన ఒక వ్యక్తి చనిపోయాడనుకొందాము. అతని పేరు... సరే ఎవరి పేరెందుకు ఆ పేరుకు వారు బాధపడవచ్చు గనుక నా పేరునే అనగా జాన్ అనే పేరునే తీసుకొందాం. బైబిల్ ప్రకారంగా పుట్టిన ప్రతి మనిషి 120 సం॥లు తర్వాత చనిపోవాలి గనుక ఒకరోజు జాన్ కూడా చనిపోతాడు గదా! అప్పుడు జాన్ పార్థివ దేహాన్ని ఇంటి బయట హాలు, వరండా లేదా బయట టెంటు క్రింద ఓ టేబుల్ లేదా మంచం వేసి లేదా ఈమధ్య కూల్ బాక్సులలో పడుకో బెడుతారు గదా. మన మరణవార్త తెలిసి అక్కడకొచ్చి మన వారిని ఓదార్చే వారంతా మన మాటల్లో నిజంగానే ఏమంటారో తెలుసుగదా! ఆదేనండి జాన్ గారు చాలా మంచి వారుగా ఉండేవారు. ఇప్పుడు మనకిక లేరు, రారు, మనలను వదిలి తిరిగి రాని లోకాలకు తరలి పోయారు అని ఏడుస్తూ అంటారు.

అక్కడే ఉండి ఏడుస్తున్న జాన్ భార్యను చూసి అక్కా అన్నయ్య ఎప్పుడు పోయాడు అని అడిగితే నిన్న మధ్యాహ్నమే పోయాడు బ్రదర్ అని ఇంకా ఎక్కువ వేదనతో, అనగా గట్టిగా ఏడుస్తూ చెబుతుంది. మరి జాన్ నిన్ననే పోతే ఈ మంచం మీద

పడుకోబెట్టిందెవరినని అని అడిగితే సమాధానం రాదు. ఒక్కసారి ఆలోచిస్తే ఆ మంచమో, మంచు గడ్డ మీదో, ఫ్రీజర్ బాక్సుల్లోనో ఉన్నది జాన్ అనే ఆయన శరీరం కూడా కాదు. దానిని జాన్ గారి శవం అని మాత్రమే అంటాము. మరి జాన్ ఎవరు? ఇంతవరకు ఎక్కడున్నాడు ఇప్పుడు ఎక్కడి కెళ్ళాడు? అంటే ఒకప్పుడు ఆ శరీరంలో ఉండి దానితో అన్ని పనులు చేయించిన కంటికి కనబడని ఓ వ్యక్తి లేక శక్తి మాత్రమే. ఈశక్తినే తనలోని భాగమైన ఆత్మ అని దేవుడన్నాడు (యోబు 27:2, కీర్తన 16:5).అందుకే ఆత్మ రక్షణ కోసమే మారుమనస్సు పొందమన్నాడు.

కాబట్టి దేవుని ఆలోచనలోని కెళ్ళి జాగ్రత్తగా ఆలోచించి గ్రహిస్తే ఇప్పుడు మనకున్న పేర్లన్నియు మనమై ఉన్న ఆత్మకే గాని మనం ధరించుకొన్న మరియు మనది, నాది, నాది అంటున్న ఈ శరీరానికి కాదు సుమా. ఈ శరీరంలో మనం ఉన్నప్పుడే మన శరీరానికి విలువ, మనం మన వాళ్ళందరికీ కావాలి. శరీరంతో బ్రతికున్న వ్యక్తిని కాల్చబోయినా, సమాధి చేయబోయినా చివరికి తిట్టడానికి , కొట్టడానికి పోయినా నన్నెందుకిలా చేస్తున్నావని ప్రశ్నిస్తాడు. అదే మనం **"చనిపోయాకో"** ఆశవాన్ని కాల్చినా, పూడ్చినా ఏం చేసినా ఎదురు ప్రశ్నించదు. దీనికి కారణం శవంగా మారిన ఆ శరీరాన్ని ఇంతవరకు జీవింపజేసిన శక్తి లేక వ్యక్తి అయిన ఆత్మ ఇప్పుడు అందులో లేదు గనుక (యోహాను 6:63). ఇది మనుషులందరికి ప్రభువు, దేవుని ప్రియ కుమారుడైన యేసుక్రీస్తు చేసిన దేవుని బోధ, ఇది విదేశీ మతబోధ అస్సలు కాదు, మానవత్వాన్ని మంట గలుపుతూ దానవత్వం వైపు వెళుతున్న వారిని దేవత్వంలోనికి మార్చే శాస్త్రాతీతమైన పరలోక రాజ్యపు బోధ, పరమాత్మునిబోధ.

శరీరానికొచ్చిన ఎన్నో రోగాల వలన చనిపోయిన వారు అనేకులున్నారు. నిష్ప్రయోజనమైన శరారానికి ఏ రోగమొచ్చినా పరుగు పరుగున డాక్టర్ల వద్దకు వెళ్ళి ఎంత డబ్బు ఖర్చుపెట్టయినా, ప్రపంచంలోని ఏదో మూలకెళ్ళి ఆ స్పెషలిష్టును కలిసి అవసరమైతే అవతలి వాడి శరీరంలోని ఓ భాగాన్ని కోసి తీసి తనకు అమర్చి అయినా ఆ రోగం నుండి విముక్తి పొందాలని డాక్టర్లని బ్రతిమాలుకుంటాము. అయితే ఈ లోకంలో బ్రతికున్నంత కాలము, ఈ మట్టి శరీరంలో ఉన్న మనము అనబడే ఆత్మ కూడా ఎలా ఉందో, ఏ రోగంతో కొట్టుమిట్టాడుతూ ఉందోనని ఏ మనిషి పట్టించుకోవడం లేదు. శరీరంవలె ఆత్మకూడా అనేక రోగాలతో బాధపడుతుందని తెలుసుకొనుటకు ఎలాంటి వైద్య నిపుణులును గాని, అధునాతన యంత్ర పరికరాలుగాని నేటి వరకు

ప్రపంచంలో లేవు. ఇకముందు రావు కూడా. ఎందుకంటే దేవుని వాక్కులను ఎదిరించే జ్ఞానం ఈ మనిషికి ఇప్పటి వరకు లేదు, ఇంకా ఎప్పటికి రాదు. ఎందుకంటే దేవుని జ్ఞానం ఇప్పటికీ చాలామందికి అర్థంకాలేదు ఎందుకంటే మతం మత్తున్న, పిచ్చివాళ్ళకు విచక్షణా జ్ఞానం ఉండదు కదా!

వాస్తవానికి ఆత్మకు కూడా రోగాలున్నాయంటే ఎవరు నమ్మకపోవచ్చు. కాని ఆత్మలకు తండ్రియైన పరమాత్ముడు చెబుతున్నాడంటే చచ్చినట్లు నమ్మితీరాలి గదా! అందుకే ఆత్మ రోగాలనేవి ఎలా ఉంటాయో ఒక సారి జాగ్రత్తగా ఆలోచించి, పరిశీలించి, తెలుసుకొందాము. ఈ మధ్యకాలములో చాలామంది భూతవైద్యులతో పాటు, మానసిక వైద్యనిపుణులు కూడా పుట్టుకొని వచ్చారు. దేవుని వాక్య ప్రకారం ఈ మనస్సు అనేది శరీరానికి ఆత్మకు మధ్యవర్తిగా ఉంటుంది (రోమా 8:1-11) మాటలతోను, మెడిటేషన్‌తోను, శరీరానికి మందులిచ్చి కూడా ఈ మానసిక రోగాలను బాగుచేయవచ్చును. కాని ఆత్మ రోగాన్ని ఏ మనిషి బాగుచేయలేకపోతున్నాడు. ఎందుకంటే మనకు ఆత్మ ఉందని ఆ ఆత్మకు రోగమున్నదనే విషయమే నేటి ఆధునికవైద్య ప్రపంచం కూడా గ్రహించలేకపోతున్నది. పిచ్చి (మెంటల్) మరియు డిప్రెషన్ అనేవి మానసికరోగమే కాని ఆత్మ రోగాలు కాదు. మన మనస్సును మనం మార్చుకోకపోతే ఆత్మకు వచ్చేదే ఆత్మరోగం. అందుకే యేసు మన మనస్సు మాత్రమే మార్చుకొమ్మని చెప్పాడు.

ఆత్మరోగం ముదిరి తనతోపాటు ప్రపంచంలో ఎంతో అనర్థానికి కారణమై, మనందరికి తెలిసిన ఓ పెద్ద ఆత్మరోగిని గూర్చి ఆలోచిద్దాం. ఆ వ్యక్తికి,ఆయన దేశానికి కూడా అపారమైన సిరి సంపదలున్నాయి. అతడు ఆ దేశానికి అధ్యక్షుడు, అనగా రాజులాంటి నియంత కూడా. అతడు స్నానం చేసే బాత్‌రూమ్ ఖరీదే ఆరోజుల్లో సుమారు 200 కోట్లు రూపాయలుంటుంది. అతను పరిపాలిస్తున్న రోజులలో ఒకనాడు ఆ వ్యక్తికి ఈ ప్రపంచంలో ఏ వైద్యుడు కూడా బాగుచేయలేని, ఎవరూ కనిపెట్టలేని అంతటిరోగం వచ్చింది. అది ఓ మాయరోగం అనే సంగతి అతను కూడా గ్రహించలేక, ఆ వరం (రోగం) దేవుడే స్వయంగా తనతో మాట్లాడి ఇచ్చాడని ప్రసార మధ్యమాల ద్వారా బహిరంగంగా ప్రపంచమంతటికి చాటి చెప్పాడు.

ఆయనకొచ్చిన భయంకరమైన రోగం ఏంటంటే తన ప్రక్కనున్న ఓ చిన్న దేశాన్ని ఎలాగైనా దోచుకోవాలనేది. అదే యుద్ధ కాంక్ష. దానికి అతడు పెట్టిన పేరు జీహాద్ అనగా పవిత్రయుద్ధం, దేవుడే చేయమన్నాడని చెప్పిన ఈ మరణకాండలో అనేక వేల మంది పురుషులు చనిపోయారు, క్షతగాత్రులయ్యారు, ఎందరో స్త్రీలు

విధవరాండ్రు, వారి పిల్లలు అనాధలయ్యారు. అతడు మరెవరో కాదు ఒకనాటి ఇరాక్ దేశాధ్యక్షుడైన సద్దాం హుస్సేన్. ఈ వింతరోగం ఆయనకే కాదు ఇప్పటికి అమెరికా, ఇంగ్లాండ్, రష్యా, పాకిస్తాన్, చైనా మొదలైన ఎన్నో దేశాధినేతలకు కూడా ఈ రోగం ముదిరిపోయి ఉన్నది. మరియు 750 కోట్ల మానవులలో అనేకులకు అనగా 95% మందికి ఈ ఆత్మరోగం ఉన్నది. అయితే కొందరు బయటపడి దొరికారు. చాలామంది బయట పడటం లేదు అంటే మానవచట్టాలకు,జ్ఞానానికి, ఆలోచనలకు కూడా దొరకడం లేదు. గనుకనే దొరలుగా (భక్తులుగా) ఊరేగుతున్నారు. దీని వలన అమాయకులు ఎందరో బలైపోతున్నారు. అయితే ఇదంతా దేవుడు చూస్తున్నాడని ఇప్పటికీ మరచిపోతున్నారు.

ఈ శరీరానికి ఎంతో పెద్దరోగం, నొప్పి వచ్చినా, విషజ్వరం వచ్చినా ఏదో ఒక మందు (మెడిసిన్) ఇచ్చి నయం (బాగు) చేయగలము కాని ఇలాంటి భయంకరమైన ఆత్మరోగానికి అనగా బుద్ధికి, ఆలోచనకు అనగా (యిర్మీయా 17 : 9-11) హృదయ రోగానికి (గుండెజబ్బు కాదు) ఎవరు మందివ్వగలరు? ఈయన కొచ్చిన ఈ ఆత్మరోగానికి ఆనాడు బజారులో ప్రతి వస్తువు మీద ఏదో ఒక సర్ చార్జీ విధింపబడినందువల్ల సామాన్య మానవుడు నేడు కూడా ఎంతో నలిగిపోతున్నాడు. నేడు ప్రతి దేశంలోఆ దేశ బడ్జెట్‌తోపాటు ప్రక్కనే ఉండే దేశరక్షణ బడ్జెట్ విపరీతంగా పెరగడానికి కారణం ఆయనతోపాటు మన దేశాధినేతలలో ముదిరిపోయి ఉన్న ఈ మాయ రోగమే కదా!

కొంతమందిని మనము జాగ్రత్తగా గమనిస్తే వారు బయటకు బాగానే, ఆరోగ్యంగా కనిపిస్తూనే ఉన్నా లోపల కామ, క్రోధ, మధ, మాత్సర్యం లాంటి ఎన్నో ఆత్మరోగాలతో సతమతమవుతూ, దానివల్ల నానాటికి కృశించిపోతూ, అవి దొరక్కపోతే బ్రతుకుటకు ఇష్టం లేక కొందరు ఉరిపోసుకొంటున్నారు, మరికొందరు విషాన్ని తీసుకొంటారు. అనగా ఆత్మ నూన్యతా భావంతో ఛస్తున్నారు. మరి కొందరు అనుమానం, ద్వేషం, ఆసూయ పగ, ధనాపేక్షలాంటి కనబడే రోగాలతో అనేకమందిని చంపుతారు లేదా చనిపోయే పరిస్థితులు కల్పిస్తారు. వీటినే దేవుడు తన మాటలలో హృదయంలోని పాప రోగం అన్నాడు ( మార్కు 9 : 14-23, గలతీ 5:19) వీటికి ఎన్నటికి ఏ మెడికల్ షాపులోను మందులు దొరకవు, ఏ ఆసుపత్రిలోనూ వైద్యం దొరకదు అనేది అక్షరసత్యం లేదా పచ్చినిజం. వీటితో మన శరీరంతోనే మనం ప్రతిక్షణం యుద్ధం పోరాటాలు చేస్తున్నాము. (యాకోబు 4:1-10) ఈ సంగతిని ఏ దేశచట్టాలు పట్టుకోకపోయినా దేవుని చట్టం (బైబిల్) తప్పకుండా పట్టుకొని తీరుతుంది.

మరో రకమైన ఆత్మరోగం వలన ఎంతో ఉన్నత శిఖరాల నుండి అధఃపాతాళానికి దిగజారిన మరోవ్యక్తిని కూడా పరిశీలిద్దాము. చిన్నప్పటి నుండే చిన్న చిన్న ముఠా తగాదాల్లో పాల్గొంటూ, చివరికి ప్రపంచ బాక్సింగ్ చాంపియన్ అయ్యాడు. అతనికి ఎంతో ధనం ఉన్నా ఆడపిల్లను చూసి విడిచిపెట్టలేక కామం అనే పాప రోగంతో అత్యాచారం చేయబోయి పట్టుబడి, నేరం రుజువు కాగానే 6 సం॥లు జైలు శిక్ష విధింపబడి, జైలు గోడల మధ్య కుమిలిపోయి ఎంతో వేదన అనుభవించాడు. దీనికి కారణం అతని శరీరంలో పుట్టిన వ్యభిచారం అనే కోరికను తన ఆత్మచేత అదుపు చేయలేక పోవడమే (గలతీ5:6-21) ఈ ఆత్మ లేకా పాప రోగి మరెవ్వరో కాదు గతకాలములో ప్రపంచ బాక్సింగ్ మహా సామ్రాజాన్ని గడగడలాడించిన మకుటంలేని మహారాజు మైక్‌టైసన్.

ఇంకా ప్రపంచాన్ని జయించాలని ప్రతిరోజు ప్రపంచ పటం మీద నిద్రపోయిన హిట్లర్, ప్రపంచాన్ని త్వరగా జయించాలని చిన్న వయస్సులోనే మాయమైపోయిన అలెగ్జాండర్ ది గ్రేట్ లాంటి వారెందరో ఇలాంటి ఆత్మరోగాలతో అంతమయిపోయారు. దేశభక్తి లేదా దేశాన్ని స్వతంత్రించుకోవాలనే ఆశతో దేవుని ఆలయాలైన మానవదేహాలను అంతమొందిస్తున్న అనగా మనుష్యులను చంపేవారెవ్వరైనా కాలగర్భంలో కనుమరుగవుతారు, నరకంలో నశిస్తారు. ఈ భయంకర రోగాల నుండి నేటి సమాజానికి అర్జంటుగా విడుదల (వైద్యం) కావాలి. ఈనాడు ప్రపంచంలో ఎటుచూసినా ఉగ్రదాడులు, హత్యలు, ఆత్మహత్యలు, పరువు హత్యలు బలిదానాలు, వరకట్న చావులు, మానభంగాలు, దొంగతనాలు, దోపిడీలు, రాజ్యహింసలు, కుల, మత హింసలు జరుగుతున్నాయంటే కారణం మనిషిలో మితిమీరుతున్న శరీరాశ, నేత్రాశ, జీవపుడంబము అనగా అహంకారము (1యోహాను 1:15-17) అనే ఆత్మ రోగాలు మాత్రమే. తనకున్న దానితో తృప్తిపడి, సంతోషంతో జీవించి, అనేకులను ఆనందపరచక, ఎదుటి వాడిని సాధ్యమైనంత వరకు అణగద్రొక్కి, అందినకాడికి దోచుకోవాలనే తాపత్రయంతో మనిషి తన అంతరాత్మను కాదని క్రూరమృగంలా మారిపోతున్నాడు

బయటకు ఎంతో భక్తిపరునివలె వేషాన్ని ధరించిన ఎంతోమంది పాస్టర్లు, పూజార్లు, ముల్లాలు, దొంగ బాబాలు, స్వాములు తమలోనున్న ఈ ఆత్మరోగాలు బయటపడకుండా తమ భుక్తి మరియు రక్తి కొరకు దేన్ని చేయడానికైనా వెనుకాడటం లేదు. కొంత కాలం మాత్రమే ఈ మనిషి, తనలాంటి మరో మనిషి మతి నుండి పుట్టిన ఎన్నో దేశాల చట్టాలు, న్యాయాలనుండి తప్పించుకుంటాడేమో గాని, దేవుని చట్టం -

న్యాయం ముందు ఏ మాత్రం తప్పించుకోలేడు. దేశంలోని శిక్షను మరియు దేవుని శిక్ష నుండి కూడా తప్పించబడాలంటే అర్జంటుగా ఈ ఆత్మరోగాల నుండి తప్పకుండా విడుదల పొందాలి వీరికి ఉచితంగా వైద్యంచేసే ఏకైక పరమవైద్యుడే దేవుని ప్రియ కుమారుడైన యేసుక్రీస్తు. సుమారు 2000 సం॥ల క్రితం ప్రభువైన క్రీస్తు ఇలాంటి ఒక ఆత్మ రోగానికి చేసిన వైద్యం గూర్చి ఒకసారి ఆలోచించి ఇందులోని సత్యాన్ని గ్రహించిన తర్వాతనైనా ఇలాంటి ఆత్మరోగాలకు దూరంగా ఉందాం.

ఈ సృష్టికి పూర్వం దేవాది దేవుని యొద్ద దేవుడై, దేవుని కుమారుడుగా ఉన్న ఆ వాక్యమే యేసుక్రీస్తుగా శరీరధారియై వచ్చి ఈ లోకంలో మామూలు మనిషిగా జీవించిన కాలంలో ఒకనాడు కొందరు ఆయన దగ్గరకు ఒక స్త్రీని తీసుకువచ్చి ఈమె వ్యభిచారం చేస్తుండగా మేము చూసి (రెడ్ హ్యాండెడ్ గా) పట్టుకొచ్చాము. నీవేదో మహా జ్ఞానవంతుడవు, దేవుని కుమారుడవు, ఆత్మరోగాలకు చాలా మంచి ఉచిత వైద్యుడవని చెప్పుకొంటున్నావని విని నీ యొద్దకు తెచ్చాము. మా ఊరు, మా మతం, మా దేశము మరియు మన దేవుని చట్టమైతే (ధర్మశాస్త్రం) ఈమెను రాళ్ళతో కొట్టి చంపేయమంటున్నది. మరి ఈమె చేసిన పాపం లేక ఈమెకొచ్చిన ఈ ఆత్మరోగానికి నీవేం వైద్యం చేస్తావు అని ప్రశ్నించారు (యోహాను 8:1-11). ఇక్కడొక ప్రాముఖ్యమైన విషయం అందరూ గమనించాలి, అదేంటంటే ఆమెను తీసుకొన్చిన వారు ఎవరు తప్పు చేస్తారా? అని ఎదురుచూసి, చూసి ఆ తప్పును మనసారా ఆస్వాదించి, లోలోపల ఆనందించే భయంకరమైన ఆత్మరోగంతో ఉన్నవారు.

అప్పుడు యేసుక్రీస్తు ప్రభువు వారి ఆత్మరోగాన్ని పసిగట్టి మీయందు ఎవరిలో పాపము (ఆత్మరోగము) లేదో వారు మొదట ఆమెపై రాయి విసరండి అని అన్నారు. కొంతమంది తప్పు చెయ్యడానికి అవసరం, అవకాశం లేక మరియు రాక తప్పు చెయ్యరు. ఇంకొందరు దొంగ చూపుతో మనస్సులో ఊహించుకొని మానసిక వ్యభిచారం చేస్తారు. మరికొందరు తప్పు చేసికూడా బహిరంగంగా ఎవరికి దొరకనందున అనగా సాక్ష్యం లేనందున దొరల్లాగే బ్రతుకుతారు. ఇలా రకరకాల ఆత్మరోగాలతో ఎవరికి అనగా ఏ దేశ చట్టాలకు, న్యాయాలకు దొరకకుండా బ్రతుకుతున్నవారు ఈ ప్రపంచములో అనేకులున్నారు. కులం, మతం, జాతి, వర్గం, భాషాభిమానం, ప్రాంతీయ తత్వాలతో అనేకులను తమ భోగలాలస కోసం కొందరిని రెచ్చగొట్టి వారి శవాలమీద నడిచి తమ పబ్బంగడుపుకునే వారికి లెక్కలేదు. ఇలాంటి వారిని వారి ఇష్ట దేవతలు దీవించినా, ఈ లోకరాజ్యాధికారం అదుకున్నా దేవుడు మాత్రం ఎట్టి పరిస్థితిలో వదలడు.

ఆయతే క్రీస్తు నొద్దకు ఆమెను తెచ్చిన వారందరూ ఏదో ఒక ఆత్మరోగంతో ఉన్నవారే గనుక అందరూ మెల్లగా అక్కడినుండి జారుకున్నారు. పాపంలేనివాడు, ఆనాటి దేవుని చట్టం - దేశం చట్టప్రకారము రాయిని ఆమెపై విసిరే అధికారం గలవాడు అయిన క్రీస్తు కూడా, ఆమెకు శిక్ష విధించక క్షమాపణ అనే ప్రేమాయుధాన్ని ప్రయోగించి, అమ్మా అని ఆమెను సంబోధించాడు. ఇదే జ్ఞానానికి మించిన క్రీస్తు ప్రేమ. అదే ఆ పరమ వైద్యుని ప్రథమ లక్షణం, లక్ష్యం, తపన అందుకే క్రీస్తు మనుషులందరికి ప్రభువుగా దేవునిచేత నియమింపబడ్డాడు. యేసుక్రీస్తు ఒక మాటన్నాడు. "నీ కంటిలోన్ను దూలమును చూసుకోకుండా ఎదుటివాని కంటిలో నున్న నలుసును చూడనేల? (మత్తయి 7 : 1-5). దీనిని పాటిస్తే ప్రతిదేశము ఎప్పుడో దేవాలయంగా మారేది.

మనిషి కంటిముందు నేరం జరిగితే, ఆ తప్పు లేదా నేరాన్ని చూసినవారు సాక్ష్యము చెబితే అప్పుడు ఆ దేశ చట్టప్రకారం అతన్ని శిక్షించగలడు ఈ మానవ చట్టం లేదా న్యాయం. కాని క్రీస్తు బోధ ద్వారా దేవుడు ఒకర్ని నేరస్తునిగా ఎప్పుడు, ఎక్కడ ఎలా పట్టుకుంటాడో తెలుసా! ఒక స్త్రీని మోహాపు చూపుతో చూచు ప్రతివాడు అప్పుడే అప్పుడే ఆ స్త్రీతో తన హృదయంలో వ్యభిచరించుచున్నాడు" అని ఖచ్చితంగా చెప్పాడు (మత్తయి 5:27-32) ఇలా ప్రపంచంలో ఎవరికి ఏ చట్టానికి దొరకకుండా తమ హృదయమందు రహస్యంగా (మానసికంగా వ్యభిచారులైన) నేరస్తులైన ప్రతి ఒక్క అపరాధిని ఈ లోకంలోని ఏ చట్టం పట్టుకోగలదో యధార్థంగా ఆలోచించి చెప్పండి (యిర్మీయ 17:9-11). భక్తులుగా నటిస్తున్న వేషధారులారా!!!

చెడు లేదా నేరం లేదా తప్పు చేసినపుడు, అదీ సాక్ష్యాధారలతో (ఇద్దరు లేక ముగ్గురు) రుజువైనప్పుడు మాత్రమే ఆ దేశ పట్ట ప్రకారం నీవు నేరస్తుడవవుతావు. కాని ఆ చెడును అనగా వ్యభిచారము గూర్చి లేదా దొంగతనము, హత్య మోసమును గూర్చి తలంచినపుడు అనగా మనస్సులో ఊహించి లేదా హృదయంతో ఆలోచించినపుడే ప్రతి మనిషి దేవుని దృష్టిలో నేరస్తుడు సుమా! ఎందుకంటే దేవుడు మనందరిని హృదయ రహస్యములను ఎరిగినవాడు. మన దేహాన్ని దేవాలయంగా ఎంచుకున్నవాడు. ప్రతివారి తలలో తలంపులు పుట్టకముందే పసిగట్టి పట్టుకొనే శక్తి గలవాడు సుమా! క్రీస్తు చెప్పిన మాట వారి హృదయాంతరాలను తాకింది గనుకనే ఆమెను తీసుకొచ్చినవారందరూ తమ, తమ ఆత్మ పరిశీలన చేసుకుని తమ ఆత్మరోగాలను గుర్తు తెచ్చుకొని మారుమనస్సు పొంది మారుమాట్లాడకుండా మెల్లగా అక్కడి నుండి జారుకున్నారు.

క్రీస్తు ఆమెను చూచి, ఆమె వ్యభిచారము చేసినదని తెలిసికూడా "అమ్మా" అని సంబోధించి, ఎవరూ నీకు శిక్ష విధించలేదా? అని అడుగగా ఆమె లేదు ప్రభువా అని అన్నది. అందుకు సర్వమానవాళికి రక్షకుడైన యేసు నేను కూడా నీకు శిక్ష విధించను అని అన్నాడు (యోహాను 3 : 16-18), ఎందుకంటే నిన్ను తీసుకొచ్చిన వారు కూడా నీకంటె ఎక్కువ పాప (ఆత్మ) రోగాలతో, కనబడని నేరాలు చేసి కుళ్ళి పోయినవారే, నీవు బయటకు కనిపించి దొరికిపోయావు, వారు చేసిన తప్పులు చట్టానికి అనగా బయటకు కనిపించలేదు. కాబట్టి నీవు వెళ్ళి మరెన్నడునూ ఇక పాపము చేయకుమని ఆమెతో చెప్పెను.

ఈ విధమైన ఆత్మీయ వైద్యం చేసి యేసుక్రీస్తు ఆమె జీవితంలో మారోసారి వ్యభిచారము అనే పాపము లేదా నేరము చెయ్యకుండా ఆమె మనస్సును మార్చగలిగాడు. నేటి ప్రపంచ దేశాలలో ఉన్న చట్టాలు చేసిన నేరానికి శిక్ష విధించగలుగుతున్నాయేగాని, అదే నేరం లేక పాపం మరొకసారి జరుగకుండా ఆపలేకపోతున్నాయి. చట్టాలు మంచివే అయినా వాటిని అమలు చేసే వారికున్న ఆత్మ రోగాలను బట్టి కూడా చేయని నేరాలకు అన్యాయంగా శిక్షవిధించబడినవాడు, ఆ శిక్ష తర్వాత బయటకొచ్చి కరుడుగట్టిన నేరస్తుడుగా మారిపోతున్నాడు. నేరం చేయకుండా మరియు చేసిన నేరం మరోకసారి చెయ్యకుండా ఉండాలి అంటే మొదట ఆ మనిషి నేరం చేయడానికి అవకాశమిస్తున్నటువంటి పరిస్థితులను అతని మనస్సును, ఆలోచనా విధానాన్ని జీవన విధానాన్ని మార్చగలగాలి. అందుకే మారుమనస్సు పొందమని క్రీస్తు చెప్పాడు. ఇప్పటికి ప్రపంచ ప్రజలందరికి చెబుతున్నాడు.

ఇదే యేసు క్రీస్తు నాటి నుండి నేటికి, మరెన్నటికైనా మనుషులందరి పాపరోగానికి చేసిన, చేస్తున్న చేయబోయే గొప్ప ఉచిత వైద్యం. ఈ వైద్యాన్ని ఈ ప్రపంచంలోని ఏ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోగాని, ఏ దేశ చట్టాలు- న్యాయస్థానాలు గాని ఎన్నటికి చేయలేవు. ఇది దేవుని మాటలనే మందులతోనే ప్రార్థనా మందిరాలలో అనగా చర్చిలలోనే సాధ్యం అవుతుంది. ఇందులో వ్యభిచారమనే నేరాన్ని ఒక్కదానినే శాంపిల్‌గా చూపించాను. ఇంకా మోసం, దోపిడి మనస్తత్వం, తిట్టిన వారిని బయటకు తిట్టకపోయినా లోపల తిట్టుకున్నా ఇలాంటి ఎన్నో కనబడని భయంకరమైన నేరాలను అన్నిటిని ఏ దేశ చట్టం కూడా పట్టుకోలేక పోతుంది గనుకనే దేవుని చట్టం ఖచ్చితముగా పట్టుకొని తప్పకుండా మనిషి చనిపోయిన తర్వాతనే నిత్యశిక్ష విధిస్తానంటుంది.

ప్రతి మనిషి దేహం దేవాలయంగా ఉండాలని కోరుకున్న దేవుడు; ఆశరీరంలో నుండి పుట్టిన ప్రతి విధమైన అనగా కనబడి, కనపడని ఆత్మరోగాలను స్వస్థపరచి, ప్రతి కుటుంబాన్ని, సంఘాన్ని, సమాజాన్ని దేశాన్ని కూడా దేవాలయంగా చూడాలనే ఆశతోనే యేసు రక్తంతో తన నూతన నిబంధన అనే చట్టాన్ని రుపొందించాడు. కాని నేటి అనేకమంది క్రైస్తవ బోధకులు పాతనిబంధననే బోధిస్తున్నారు గనుకనే పాపరోగాలనుండి బయట పడటం లేదు, అనేకులను బయటపడ నివ్వడం లేదు. ప్రతి దేశంలో మనిషి మతి నుండి పుట్టిన చట్టం - న్యాయం, రాజ్యాంగాలు కాలాన్ని బట్టి మార్పులకు, చేర్పులకు లోనై అధికారం, డబ్బు ఉన్నవాడికి చుట్టమైపోతున్నాయి. గనుకనే మార్పులేని దేవుని చట్టం మనిషి మనస్సాక్షిని గద్దిస్తూ, మానవత్వాన్ని కాపాడటానికి, మనిషిలోని దేవత్వాన్ని తట్టిలేపి దేవునితో అనుసంధానం చేస్తుంది గనుకనే ఏ దేశ చట్టాలు చేయలేని దానిని దేవుని చట్టం చేసి తీరుతుంది (యాకోబు 4:6-17). ఇందుకే దేవుని యొద్దకు రండి, ఆ దేవుని వాక్యంతోనే అపవాదిని ఎదిరించండి. దేవుని పిల్లలుగా జీవివించండి. అనేది దేవుని బోధ (బాధ)!

దేశ చట్టాలకు తప్పనిసరిగా లోబడుతున్న మనం దానికన్నా గొప్పదైన దేవుని చట్టానికి అంతకన్నా ఎక్కువ లోబడకూడదా? అందుకే సర్వలోకానికి (ఎవరు అడ్డగించినా, నమ్మినా, నమ్మకపోయినా, ఆచరించినా, ఆచరించకపోయినా) ఉచితంగా దివారాత్రులు దేవుని న్యాయం, నీతి (క్రీస్తు రాజ్య సువార్త) ప్రకటింపబడుతుంది. దేశ చట్టానికి లోబడకపోతే ఇప్పుడే, ఇక్కడే వెంటనే శిక్ష పడుతుంది గనుక తప్పు చేసినా దొరకకుండా తప్పించుకోవడానికి నానా తంటాలు పడుతున్నాడు మనిషి, అయితే ఎవరికి కనబడకుండా ఆలోచనలోనే, అనగా మానసికంగానే చేసే నేరాల నుండి ఎన్నటికీ, ఎట్టి పరిస్థితిలో కూడా తప్పించుకోలేము. మనసులోనే, హృదయంలోనే జరిగించే ఆత్మరోగాల నుండి విడుదల కోసమే, అనగా ఈ పాపక్షమాపణ (శరీర రోగాలు కాదు) కోసమే తన కుమారుడైన క్రీస్తు ద్వారా నా దగ్గరకు రమ్మంటున్నాడు దేవుడు (మత్తయి 11:28-30) ఇక ఆలోచించి, నిర్ణయించుకోవాల్సింది మనుషులే అని గ్రహించిన వారు ధన్యులు సుమా! ఈ కాలంలో దేవుని చేతిలో ఏమి లేదు (2 థెస్స 1:6-10). అంతా మన చేతిలో మరియు మన చేతలలోనే ఉన్నది. ఇది మతమార్పిడి కాదు, మన మతి మార్పిడి.

నేడు మానవుల నీతి -న్యాయం - చట్టం కనబడిన నేరాలకు శిక్ష విధించి ఆ తార్వాతనే ఆ నేరం మరోసారి జరక్కుండా ఆపాలని చూస్తుంది. అయినా ఎంత

కఠినమైన శిక్షలు (మరణశిక్షతో సహా) విధించినా నేరాలు ఘోరాలు అనగా హత్యలు, ఆత్మహత్యలు, మనభంగాలు, దోపిడి, ద్రోహం, మోసం లాంటి కిరాతకమైన చర్యలు మనిషి మతి నుండి పోవడం లేదు. అందుకే దేవుని నీతి – న్యాయం – చట్టం మనిషి మనస్సులో అనగా ఊహల్లో పుట్టే వాటినే అనగా చెడు ఆలోచననే మొదట కట్టడి చేసి, ఆ నేరం అసలు జరగకుండా చూస్తుంది. మనిషి మైండ్ సెట్ లేదా మైండ్ కన్వర్షన్ జరుగనంతకాలం సమాజంలో ఈ దోపిడి, మనిషిలో అహం (ఇగో) తగ్గదు. మంచి వైద్యులు రోగం మూలాల్లోకి వెళ్ళి వేరుకు మందు ఎలా వేస్తారో, మనిషిని కన్న దేవుడు కూడా మానవ మనస్సు లోతుల్లోకెళ్ళి మందేసే (వైద్యంచేసే) విధానమే ఉత్తమైనదని సెలవిచ్చాడు. తన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా దానిని రుజువు చేసాడు. సువార్త ప్రకటన ద్వారా గతకాలం, ఈ కాలం రాబోయే కాలంలోని వారిని మేల్కొలుపుతున్నాడు. ఈ సత్యాన్ని మీరు గ్రహించకపోయినా, స్వీకరించకపోయినా మన దేవ దేవునికొచ్చే నష్టమేమీ లేదు కాని, అడ్డుపడితే మాత్రం మానవ జాతికి తీరని నష్టం కలుగుతుంది.

గనుక ప్రియమైన నా దేశ, విదేశాలలోని సోదర, సోదరీ మణులారా మనం చేసిన ఎన్నో నేరాలకు ఈ దేశ చట్టం నుండే తప్పించుకో లేనప్పుడు మనం చేస్తున్న పాపాలకు ఆత్మరోగులమైన మనం ఆ సర్వోన్నతుడు,సర్వేశ్వరుడైన దేవుని న్యాయ విధిని తప్పించుకో గలమా? ఈ మట్టి కట్టె (శరీరాన్ని)ను మట్టిలో కలిపో, కట్టెల మీద కాల్చో అంతమొందించగలరేమోగాని అంతములేని ఆత్మలుగా మానవ జ్ఞానానికి అందని మహాశక్తి స్వరూపమైన దేవుని ఆత్మలో భాగమైన జీవాత్మ అనగా నీవు – నేను దేవుడున్న ఆ పరలోకం లేదా స్వర్గలోకం చేరాలంటే, మొదట ఈ ఆత్మ రోగాల నుండి తప్పనిసరిగా ఇక్కడే విముక్తి పోందాలి (1 తిమోతి 5:19–25). అంటే దేవుని చట్టానికి లోబడి దానిని తూచా తప్పకుండా ఆచరించి తీరాలి. మన శరీరానికి కాన్సర్, ఎయిడ్స్ కన్నా భయంకరమైన రోగాలోచ్చి బాగుగాక ముందే చనిపోయినా ఎం పర్వాలేదుగాని ఏ ఒక్క ఆత్మ (పాప) రోగంతో చనిపోతే మాత్రం నరకంలో అగ్ని ఆరదు మన పురుగు చావదు సుమా...ఈలోకంలో కూడా సుఖంగా మనతోపాటు అనేకులు క్షేమంగా బ్రతకాలన్నా కూడా దేశ చట్టాలతో పాటు దేవుని చట్టాలకు తప్పనిసరిగా లోబడాలి.

ఇలా శరీర రోగాలకు (నేరాలకు) మరియు ఆత్మ రోగాలకు ఉచితంగా వైద్యం చేసే (పాప విముక్తులను చేసే) ఏకైకనాధుడు, దేవుని ప్రియ కుమారుడు, మనుషులందరికి ప్రభువై ఉన్న యేసుక్రీస్తే, కాబట్టి చెడు మరియు పాపం, లేకా నేరం కనిపించినపుడే అనగా సాక్షాధారాలతో దొరికినపుడే మన చట్టాలు మనల్ని శిక్షిస్తాయి కాని దానిని

అనగా ఆ పాపాలను, నేరాలను గూర్చి మనస్సులో ఆలోచించినపుడే దేవుని చట్టప్రకారంగా అప్పుడే దేవునికి దూరమై నిత్యాగ్ని దండనతో యుగయుగాలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని గుర్తుంచుకొని, ఆలోచించి గ్రహించి, తెలివైన నిర్ణయం తీసుకోవాలని మరియు దేవలోకం అనగా దేవుడున్న పరలోకం చేరండని ప్రేమతో మిమ్మల్ని బ్రతిమాలుతూ ఈ సత్యాంశాన్ని మీ ముందుకు తెచ్చాను. బలవంతమేమి లేదు, ఆలోచించి ప్రాణంపోకముందే నిర్ణయించుకోండి!

ఈ కరపత్రాన్ని మరియు నేను వ్రాసిన ఇతర కరపత్రాలు, పుస్తకాలలోని అంశాలన్నిటిని చదివిన వారు మారుమనస్సు పొంది అనగా ఆత్మ రోగాల నుండి స్వస్థత పొంది, ఈ లోకంలో శరీరంతో బ్రతికున్నపుడు కలుసుకోలేక పోయినా, చనిపోయిన తర్వాత దేవలోకంలో కలుసుకొంటామనే నమ్మకంతో ఆ దేవదేవున్ని ఆయన ప్రియ కుమారుడైన క్రీస్తు ద్వారా ఆత్మ సహాయంతో ప్రార్థిస్తున్నాను. ఎలాంటి ఆత్మరోగానికైనా ఉచిత వైద్యం కోసం ముందుగా బైబిల్ ద్వారా యేసు ప్రభువును, ఆ తర్వాత క్రింది చిరునామాలలోగాని, ఫోన్ ద్వారా కూడా ఎల్లవేళలా సంప్రదించగలరు. మా వైబ్‌సైటును మరియు యూ ట్యూబ్‌లో గాని విని, చదివి చూసి, ఆలోచించి గ్రహించగలరు. మహా దేవుడైన పరమతండ్రి ప్రేమ మరియు మన ప్రభువు రక్షకుడైన క్రీస్తు కృపా, సమాధానములు, పరిశుద్ధాత్మ సహాయం, సహవాసము సదాకాలము మనందరికి తోడై ఉండును గాక... ఆమేన్.

ఆత్మరోగాలకు ఉచిత వైద్యశిభిరాలను నిర్వహిస్తున్న

పరమవైద్యుని శిష్యుడు

**– డా॥ బొంకూరి జాన్**


**డా॥ బొంకూరి జాన్,**

**ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బైబిల్ టెక్నాలజి, హైదరాబాద్**

దేవాలయాలు దేవుణ్ణి ప్రార్థించే స్థలం, **HAL** రాఘవేంద్రకాలని,

**Indian Oil** పెట్రోల్‌బంక్ వెనుక, సుచిత్ర **X** రోడ్ పోస్టు,

కుత్బుల్లాపూర్, హైదరాబాద్ – 500 067.

ఫోన్ : 040 – 20000700, సెల్ : +91 9440142887.

**www.bibletechnology.net.,**

E-mail : johnbonkuri59@gmail.com; bibletechnology@gmail.com

**ఉచిత కరపత్రాలు, బైబిల్ ట్రైనింగ్, పుస్తకములు, ఆడియో & వీడియో సి.డి.ల కొరకు**

**బ్రదర్ జె. రవి** (అడ్మినిస్ట్రేటర్ మరియు కరస్పాండెంట్)

నెం. 7–1–38/1/33, బాబు జగ్గజీవనరామ్ నగర్,

ఆమీర్‌పేట, హైదరాబాద్ – 500016,

ఫోన్ : 9440792192, 9676744233, 9177213160

## "ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బైబిల్ టెక్నాలజి" స్థాపించడం వెనుకాల..

**(The History Behind the Foundation of Institue of Bible Technology, Hyd)**

నాటి నుండి నేటి వరకు ప్రపంచంలోని ఏ క్రైస్తవ సంఘం, సంస్థలు, బైబిల్ కళాశాలలు, యూనివర్శిటీలు మేము బైబిల్ టెక్నాలజి" (Institue of BibleTechnology) అని పెట్టడం ఎంతో మంది సువార్తికులను, పాస్టర్లను, రెవరెండు – బిషప్‌లను, బైబిల్ వేదాంత కళాశాల ప్రన్సిపాల్స్, డైరెక్టర్స్‌ను సైతం ఆశ్చర్యానికి గురి చేసింది. అందరు "బైబిల్ థియాలజీ" (Theology) అంటుంటే, మేము బైబిల్ టెక్నాలజి అని ఎందుకు పేరు పెట్టామంటే...

ఈ సకల చరాచర ప్రకృతిలోని ప్రతి పదార్థపు ఉనికిని గుర్తించడం ఓ శాస్త్రం (Science) అయితే ఆ సైన్సును మానవాళి మేలుకోసం ఉపయోగించే విధానాన్ని టెక్నాలజి (సాంకేతిక జ్ఞానం – Application of the Science is Technology ) అయినట్లయితే, ఈ టెక్నాలజికి కావాల్సిన పరికరాల సృష్టిని ఇంజినీరింగ్ (Engineering) అంటున్నాము గదా. ఉదా:– నీటి ఆవిరి (Steam) కి ఓ పరికరాన్ని కదిలించే శక్తి ఉన్నదని కనుక్కోవడం సైన్సు, దీని ద్వారా రైలుఇంజన్ టర్బైన్‌ను, జనరేటర్‌ను తిప్పి విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం టెక్నాలజి. దీనికి కావాల్సిన పరికరాలను (బాయిలర్, టర్బైన్, జనరేటర్) తయారు చేయడమే ఇంజనీరింగ్ విద్య.

మానవమతినుండి పుట్టిన సకల శాస్త్రాలకు మూలమైన ప్రకృతిని సృష్టించిన సర్వేశ్వరుని ఉనికిని, సంకల్పాన్ని తెలియజేసే మహాజ్ఞానమే మనయొద్ద ఉన్న దేవదేవుని వాక్యం. శాస్త్రోక్తమైన ఈ జ్ఞానాన్ని సర్వమానవాళి మనుగడ, రక్షణ, పరలోక ప్రాప్తికోసం ఉపయోగించే ఉత్తమమైన విధానమే ఈ బైబిల్ టెక్నాలజీ (Application of God's Science Through Preaching the Kingdom of Gospel to touch the Human Heart and change the mindset of Mankind is Bible Technology ) బోధలోని ముఖ్య ఉద్దేశ్యం, అదే దేవుని అనాది సంకల్పం.

సుమారు 1500 సంవత్సరాలు దేవుని ప్రవక్తలు, న్యాయాధిపతులు, రాజులు, శాస్త్రులు – పరిసయ్యులు, యూదా మతాధికారులు చేయలేని పనిని ఆ తండ్రియైన దేవుని ప్రియకుమారుడైన క్రీస్తు కేవలం 33 1/2 సంవత్సరాలలో ఎలా చేయగలిగాడో అని జాగ్రత్తగా ఆలోచించి (మార్కు 4:21–24) ఆయన శిష్యులు, అపోస్తలులు సుమారు 100 సంవత్సరా లోపులోనే పరిపూర్ణులుగా నిలుపగలిగారోనని పరిశీలించి, (అపో.కా. 17:11,12, 2 కొరింథీ 13:5) పరిశోధించి, వారి ఆలోచనా విధానాన్ని అనగా వారు ఉపయోగించిన టెక్నిక్‌ను నేటి ప్రజలందరి మీద కూడా ప్రయోగిస్తున్నాం. దాదాపు రెండు (2000) వేల సంవత్సరాలుగా మన పోప్‌లు, బిషప్‌లు, రెవరెండులు, బోధకులు, బైబిల్ పండితులు ఎంతో మంది దివారాత్రులు ఎన్నో విధాలుగా సువార్తను ప్రకటిస్తున్నా.... ప్రకటించే వారు, వినేవారు కూడా ఏ మాత్రం మార్పు చెందకుండా

క్రీస్తు యేసు నామాన్ని అన్య జనుల మధ్యన అవమానించుచున్నారు గదా. ఈ లోపాన్ని సరిదిద్ది ప్రతివారి మోకాలు క్రీస్తు నామంలో దేవుని ముందు వంగునట్లు చేయడం మా బైబిల్ టెక్నాలజి ప్రధాన ఉద్దేశం. అంతేగాని లోక సంబంధమైన సైన్సు, టెక్నాలజీలు బోధించడం కాదు.

ఉదా:- ఒక బస్సు డ్రైవర్‌కు దానిని నడపడంలో ఎంతో నైపుణ్యం, అనుభవం ఉండవచ్చు. కాని ఆ బస్సు ఫెయిల్ అయితే అతడు దానిని అక్కడే ఆపి ఆ బస్సు డిపోకు ఫోన్ చేస్తాడు. అయితే బస్సు డిపోలో మెకానిక్ లేదా టెక్నిషియన్ ఉంటాడు. అతడు ఆ బస్సును రిపేరు చేసి, డ్రైవ్ చేసి తీసుకెళ్ళుతాడు. అలాగే నేటి బోధకులు తాము ఎవరి దగ్గరనో నేర్చుకొన్న దానినిబట్టి కేవలం సువార్తను (ఉద్యోగంలాగే) బోధిస్తున్నారు గాని ఎవరైనా వారి విశ్వాసాన్ని ప్రశ్నిస్తే అనగా బ్రేక్ వేస్తే పలాయనం చిత్తగించేసి దేవుడే చూసుకొంటాడు అంటున్నారు. దేవుడే చూసుకుంటే వీరెందుకు బైబిల్ పట్టుకోవడం, అందుకే జాగ్రత్తగా ఆలోచించి, చదివి(1 పేతురు 1:10-22) బైబిల్‌లోని దేవుని రాజ్య సువార్తను కాలనుగుణంగా ఆయా ప్రాంతాల మనుషుల మనస్సు నెరిగి, ఎదురించువారికి బెదరకుండా అందరి ప్రశ్నలకు సాత్వీకంతో సమాధానం చెప్పే (1పేతురు 3:13-18) బైబిల్ నిపుణులను (టెక్నీషియన్స్) మరియు దైవ జ్ఞానంతో పరిపూర్ణులనుగా (2తిమోతి 3:17-18) తయారు చేస్తూ సిద్ధాంతాలు, అనుభవ సాక్ష్యాలపేరుతో ముక్కలైపోతున్న క్రీస్తు సంఘాలను వాక్యంలో ఒక్కటిగా (యోహాను 17:17-23) చేయడమే మా ఆశయం అదే దేవుని చిత్తం ( ఎఫెసి 1:3-12) అలాగే ఓ కంప్యూటర్ ఆపరేటర్‌కు దాని మెకానిక్ (Technician) కున్న తేడా తెలుసుకుంటే మా ఉద్దేశాన్ని సులువుగా గ్రహించగలరు.

అన్యజనులకు అనగా నేటి ప్రపంచ మానవాళి అందరికి సువార్తికుడైన పౌలు (రోమా 2:16, 16:25-27) దైవ వాక్యాన్ని బోధించిన విధానాన్ని (ఎఫెసి 3:1-11) ఆలోచించి గ్రహించి, ఆయనలాగే తమ ఆస్తి - అంతస్తులను పెంటగా ఎంచుకొని, స్వహస్తాలతో కష్టపడి పనిచేసి, ఉచితముగా సువార్తను సమయమందును, అసమయమందును సకల విధములైన అనుభవ జ్ఞానంతో రాబోయే తరాలలో ఎందరినో రక్షణలోనికి నడిపించి, విశ్వామందు స్థిరముగా నిలిపి, అపవాది తంత్రాలను తెలుసుకొని, వానిని ఎదిరించి, మంచిపోరాటం పోరాడి, విశ్వాసాన్ని కాపాడుకొనే సువార్తికులకు తర్ఫీదు నివ్వడమే మా "ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బైబిల్ టెక్నాలజి, హైదరాబాద్" వారి ఆశ - ఆశయం , 1992లో దీనిని స్థాపింపజేసి నేటి వరకు ఎల్లప్పుడు విజయోత్సవంతో మమ్మును ఉరేగిస్తున్న దేవునికి స్తోత్రం. మాతోపాటు ఈ సజీవయాగంలో పాల్గొనండి, ప్రార్థించండి, సహకరించండి.

**రారాజు క్రీస్తు యేసు రాజ్య విస్తరణలో మీ సోదరుడు**

**డా॥ బొంకూరి జాన్** మరియు **నా జతపనివారు**

**Institue of Bible Technology & Temples of God Church**

## ADMISSION NOTICE

## కరస్పాండెన్స్ మరియు కాంటక్ట్ కోర్సు

**(అడ్మిషన్లు సంవత్సరమంతా జరుగును)**

" **పరిపూర్ణులైన వారి మధ్య దేవుని జ్ఞానమును బోధించుచున్నాము.**" -1 కొరింథీ 2 :2-16

నేటి ఆధునిక ప్రపంచంలో విద్య ఎన్నో విద్యాలయాల్లో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అమెరికా నుంచి ఆస్ట్రేలియా వరకు బోధించబడుతూనే ఉంది. ఇందులో పట్టభద్రులైన వారు డాక్టర్లు, మాస్టర్లు, లాయర్లు, సైంటిస్టులు, ఐఏఎస్, ఐపిఎస్‌లు అవుతున్నారు. ఇందులో నుండే ఒక నక్సలైట్, టెర్రరిస్టు, స్కాములు చేసే మంత్రులు, ముఖ్యమంత్రులు, దగాకోరు రాజకీయవేత్తలు పుట్టుకొస్తున్నారు. దేశం మొత్తం మీద ఎక్కడచూసినా అవినీతి, అక్రమం, అన్యాయం, అధికార దాహం పెరిగిపోతూ ఆర్తనాధాలు... ఇండియా ఎగనెస్ట్ కరప్షన్ నినాదాలు పెరిగిపోతున్నాయి. ప్రాంతాల కోసం పోరాటం, ఆస్తుల కోసం ఆరాటం, కుల మతాల కోసం రక్తపాతం ఇది నేటి మన నవ నాగరిక సమాజం.దేవుడు కలలు కన్న సామ్రాజ్యం రావాలి, ఈ బాటకు పునాదులు పడాలంటే మంచి విద్యతో పాటు మనిషి మెదడులో మహాజ్ఞాన సత్యవేదసాగరమైన బైబిల్ జ్ఞానం ఆత్మ సహాయంతోనే ముద్రింపబడాలి.

**మానవులందరు సర్వేశ్వరుడైన దేవుని యొద్దకు తిరిగి చేరడానికి ఆయన ప్రియ కుమారుడైన క్రీస్తు యేసు చూపిన సర్వోన్నతమైన మార్గముపై నేటి మన అఖండ భారతావని ప్రశ్నలకు - అనుమానాలకు, శాస్త్ర సాంకేతికపరంగా, చరిత్ర - న్యాయ ఆధ్యాత్మికంగా సకల విధములైన అనుభవ జ్ఞానంతో, ప్రేమ - సాత్వీకంతో సమాధానం చెప్పి అవసరమైనచోట తర్కించి - వాదించి - ఒప్పించి దేశరాజ్యాంగ చట్టాలకనుగుణంగానే ధైర్యముగా మాట్లాడే వారిగా, అనేకుల ఆత్మ రక్షణ కొరకు దేవుడే ఈ జీవుడి ద్వారా వ్రాయించిన జీవగ్రంథమైన బైబిల్‌లో తర్ఫీదునిచ్చి, మనిషిలోని రాక్షసత్వాన్ని రూపుమాపి, తనలోని దైవత్వాన్ని పైకి తీసి దేశంలోని, మూఢనమ్మకాలను సాంఘిక దురాచారాలను, సంఘ వ్యతిరేక కార్యకలాపాలను మాన్పించి ఈ ప్రపంచాన్ని అందులోని ప్రతి మనిషి దేహాన్ని ఒక దేవాలయంగా మార్చి ప్రతి మనిషిని కులపిచ్చి, మతపిచ్చి, ప్రాంతీయ పిచ్చి ధనపిచ్చి రాజ్యాధికారమనే పిచ్చి ఇలా ఎన్నింటినుండో విడుదల చేయాలన్నదే మా ఆశ-ఆశయము.**

**ప్రపంచంలోని ఎన్నో బైబిల్ కళాశాలల్లో బోధించని సృష్టి రహస్యములను, అనేక దేశ చరిత్రలలోనూ, రాజ్యాంగ న్యాయ చట్టాలలోను అణువణువుగా కనిపించేవి, అధునిక శాస్త్రాలను సైతం అధిగమించినవి, మానవ మనుగడకు అత్యవసరమైన వాటిని బైబిల్ నుండి పరిశోధించి ఉచితముగా బోధించుచున్నాము, ప్రస్తుతము బోధనా బాష తెలుగు.**

మావద్ద కోర్సులు :

1. D.B.Th. (Diploma in Bible Theology/Technology) -1 **సం॥**

2. B.B.Th. (Bachelor in Bible Theology/Technology) -2 **సం॥**

3. M.B.Th. (Master in Bible Theology/Technology) -2 **సం॥**

4. Ph.D (Degree of Doctroate Bible Philosophy) - పై 3 కోర్సులు మా ఇన్‌స్టిట్యూట్ నందు చేసిన వారికి & మేము ఇంతవరకు చెప్పని అంశాన్ని థీసిస్ గా వ్రాసి సమర్పించాలి

**కనీస విద్యార్హత :**

**1)** ఎ) **10**వ తరగతి (ఎస్.ఎస్.సి.) పాస్ అయి ఉండాలి.

బి) భారత రాజ్యాంగం, ఇంగ్లీషు, సైన్సు, చరిత్రలపై అవగాహనుండాలి.

సి) మా కాలేజిలోనే అన్ని కోర్సులు వరుసగా చేసిన వారికే Ph.D కోసం ప్రాధాన్యత ఇవ్వబడును

**2.** ప్రతి గురువారం సాయంత్రం **7:30** నుండి **9** గం॥ల వరకు నెలకు నాలుగు పాఠాలు బోధించబడును. ప్రతినెల ఆఖరి ఆదివారం గాని రెండవ శనివారం నాడు గాని మరియు సెలవురోజున గాని బైబిల్ క్లాసులు మరియు పరీక్ష నిర్వహించబడును. సర్టిఫికేట్ అవసరం లేనివారు కూడా వచ్చి పాఠాలు వినివెళ్ళవచ్చు.

**3.** ప్రతి ఆదివారం ఉదయం **11:30** నుండి **13 : 30** వరకు.

**4.** సిలబస్‌లో ఇచ్చిన బోధనాంశముల క్రమసంఖ్యను అవసరాన్నిబట్టి లేదా సమయానుకూలాను బట్టి మార్పులు చేసి బోధించబడును. ఏ విషయం ఒక వారం ముందుగా తెలియజేయబడును. బైబిల్‌పై మీకున్న అనుమానాలన్నిటిని పూర్తి వివరణ ఇవ్వబడును.

**5.** అవసరాన్నిబట్టి వారానికి రెండు క్లాసులు జరిపి ఇంకా ఎక్కువ సంగతులు బోధింపబడును. ప్రతిరోజు క్లాసు తర్వాత ఆ రోజు పాఠ్యభాగంపై సమగ్రమైన పరిశోధన (చర్చ) ప్రశ్నలకు సమాధానములు ఉంటాయి.

**6.** ప్రతి విధ్యార్థి స్వంత నోట్ పుస్తకం, పెన్ను, పెన్సిల్, బైబిల్ తెచ్చుకొనవలెను. ఆసక్తి కలిగినవారందరు వయోభేదం – స్త్రీ – పురుష బేధం లేకుండా అప్లికేషన్ కొరకు క్రింది ఆఫీసు అడ్రస్‌కు వ్రాయండి. దరఖాస్తుతోపాటు **4** పాస్‌పోర్టుసైజు ఫోటోలు తప్పక జతచేయండి.

**7.** పండుగ మరియు సెలవు దినములలో ఆత్మరోగులకు ఉచితవైద్య శిభిరముగా ప్రత్యేకమైన సెమినార్లు సంవత్సరానికి **6** లేక **5** జరుగును.

సర్టిఫికేట్ కావల్సినవారు తప్పనిసరిగా ఈ సెమినార్లకు హాజరు కావలెను. ప్రతి సం॥ జనవరిలో జరిగే ఎగ్జామ్స్‌కు కూడా తప్పని సరిగా హాజరు కావలెను.

**డా॥ జాన్ బొంకూరి,** డైరెక్టర్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ బైబిల్ టెక్నాలజి & దేవాలయాల సంఘం

నెం. **06-264/13/1/5** హెచ్.ఎ.ఎల్ రాఘవేంద్రకాలనీ, ఐ.ఒ.సి. పెట్రోలు బంకు వెనుక, సుచిత్రా క్రాస్ రోడ్స్, పోస్ట్, ఖుత్బుల్లాపూర్, హైదరాబాద్ - **500067**, ఇండియా.మొబైల్ : **91-9440142887**

వెబ్ : www.bibletechnology.net , మెయిల్ : bibletechnology@gmail.com

బ్రదర్ **జె.రవి** అడ్మినిస్ట్రేటర్ & కరస్పాండెంట్, ఫోన్ : + **91-9440792192, 9676744233**

**డా॥ బి.జాన్ గారి కలం నుండి వెలువడి అనేకులను వాక్యపు వెలుగులో నడిపిస్తూ దేవుని రాజ్యంలో నిలిపి దేవుని యొద్దకు చేర్చుచున్న ఆత్మజ్ఞాన గ్రంథములు.**

1. ఏది నిజమైన దైవారాధన?
2. మనిషి జన్మ ఎందుకు?
3. పరిశుద్ధుని ముసుగులో భ్రష్టుడు!
4. దేవుడెవరు? (త్రిత్వమా? ఏకత్వమా?)
5. జన్మపాపమా? కర్మపాపమా?
6. వివాహము బంధమా? బంధకమా?!
7. క్రీస్తు-క్రైస్తవుల వెయ్యేండ్ల పరిపాలన! (ఎప్పుడు? ఎక్కడ? ఎవరితో?)
8. సాతాను ముద్ర!? దేవుని ముద్ర!?
9. యెహోవా ఏర్పాటు చేసిన దినము?!
10. సమాజంలోని స్త్రీ పాత్ర?! (సంఘంలో స్త్రీల అలంకరణ)
11. సిలువ వేయబడిన క్రీస్తు!?
12. క్రిస్మస్ - వాచ్‌నైట్-న్యూఇయర్
13. యెహోవా కట్టిన ఇల్లు - ఆలయ ప్రతిష్ఠ?
14. క్రైస్తవ్యం కులమా? మతమా?
15. బలవంతపు మతమార్పిడులు సాధ్యమేనా?!
16. మానవ మేథస్సుకు అందని ప్రేమ
17. యేసుక్రీస్తు ఎవరు?
18. బైబిల్ నాలెడ్జ్ టెక్ట్స్ బుక్

గమనిక : పైన వ్రాసిన పుస్తకములతోపాటు, డా॥ బొంకూరి జాన్ గారు మాట్లాడిన సుమారు **400** కు పైగా ప్రసంగాలు **80** ఆడియో **95** సి.డి/డి.వి.డిలలో లభ్యమవుతున్నాయి. మరియు **95** సెమినార్లలో మాట్లాడిన వీడియో డి.వి.డి. లు సిద్ధంగా ఉన్నాయి. కావల్సిన వారు సంప్రదించండి. బ్రదర్ జె.రవి. **9440792192, 9676944233**


## జాన్ గారి కలమునుండి వెలువడిన
## ఆధ్యాత్మిక కరపత్రాలు :

1. యేసు క్రీస్తు ఎవరు?!
2. దేవుడెవరు?!
3. దేవుని చిత్తం!?
4. దేవుని ఆశీర్వాదములు
5. వివాహము ఎందుకు ఘనమైనది?
6. క్రైస్తవ్యం కులమా? మతమా?
7. నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉందువు
8. ఆత్మ రోగానికి ఉచిత వైద్యం (దేవుని చట్టం – దేశ చట్టం)
9. ఏది పాపం ? ఏది పుణ్యం?
10. భయము – భక్తి
11. క్రిస్మస్ – మానవ జ్ఞానానికి అందని క్రీస్తు జన్మదిన ఆరాధన?!
12. నూతన సంవత్సరంలో నూతనత్వం ఎంత?
13. క్రైస్తవ జీవితమే పోరాటం!!!
14. ఓ మనిషి నీ జన్మ దినం రహస్యమా?
15. ప్రార్థించిన నూనె మహోత్మ్యం?!
16. ఓ మానవా ఎవరు నీ శత్రువు?
17. క్రైస్తవుడు ఛాలెంజ్ చేయవచ్చా?
18 తండ్రీ... వీరిని క్షమించు!
19. తండ్రీ నీ చేతికి నా ఆత్మను అప్పగిస్తున్నాను?!
20. ప్రకృతిని పాడుచేసింది ఎవరు?!

పైన వ్రాయబడిన ఈ కరపత్రాలు ఉచితంగా పొందడానికి కాని, మీ సంఘాలలో మీ పేరు మీదనే ప్రింట్ చేసి పంచటానికి గాని, మీ భాషలలో తర్జుమా చేయుటకు గాని క్రింది ఫోన్ నెంబర్లలలో సంప్రదించగలరు :

డా॥ బి. జాన్ – 9440142887, 040 – 20000700

బ్రదర్ జె. రవి – 9440192192, 9676744233



INSTITUTE OF BIBLE TECHNOLOGY,HYD.
CHRIST THE SON OF GOD MINISTRIES
HYD - 1992-INDIA
TEMPLES OF GOD

మానవులందరూ పుట్టుకతోనే పాపులా? పాపం చేసి పాపులౌతున్నారా?

దేవుడు ఏదేను వనంలో చెట్టు వేసి మనకు మేలు చేశాడా? కీడు చేశాడా?

పాపము చేయనివారు కూడా భూమి మీద ఉన్నారా?

పాప సహితునిలో నుండి పాప రహితుడు రాగలడా?

యేసు క్రీస్తు శరీరం ప్రత్యేకమైనదా? మనలాంటిదా?

యేసు ప్రభువు అంజూరపు చెట్టును ఎందుకు శపించాడు?

చెట్లకు ప్రాణం ఉందా? అవి మాట్లాడుకుంటాయా? వాటికి బాష ఉందా?

ప్రకృతిని పాడు చేసింది ఎవరు?

ఇలాంటి ప్రశ్నలకు వాక్యానుసారమైన సమాధానమే

ఈ **జన్మపాపమా? కర్మపాపమా?**

చదవండి! ఆలోచించండి!!

ఆనేకులను ఆలోచింపచేయండి!!!

మీ సోదరుడు

డా॥ బొంకూరి జాన్



**కులం కుళ్ళు - మతం మత్తు - ధనం దగా**
**మనిషి మాయ - అధికారం అశాశ్వతం**
**దేవుడే దిక్కు - సత్యమేవ: జయతే!**